


# చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు





## పవన్‌కళ్యాణ్‌కు మోదీ పరామర్శ

- వివరాలు 6 లో.



## నమో..నారా బంధం
# తరగని అనుబంధం

- సీఎం చంద్రబాబు నివాసానికి మోదీ
- ఘన స్వాగతం పలికిన కుటుంబం
- సంప్రదాయ వంటలతో తేనీటి విందు
- లోకేష్, దేవాన్ష్‌లతో సరదా సంభాషణలు
- ఈ ఆతిథ్యం ఎంతో ప్రత్యేకం: చంద్రబాబు

2

ప్రధానమంత్రి నరేంద్రమోదీ హైద రాబాద్‌లో ఆదివారం పర్యటన సందర్భంగా జూబ్లీహిల్స్‌లోని  సీఎం చంద్రబాబు నివాసానికి మోదీ వెళ్లారు. సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ ఆత్మీయ స్వాగతం పలికారు. తెలుగు సంప్రదాయ వంటకాలతో తేనీటి విందు ఇచ్చారు. ప్రధాని మోదీ గంటకు పైగా అక్కడే గడి పారు. సీఎం చంద్రబాబుతో పలు అంశాలపై సమాలోచనలు జరిపారు. వెంకటగిరి చేనేత కళాకారులచే శ్రీవారిని కీర్తించే శ్లోకంతో కూడిన ప్రత్యేకంగా జామ్దానీ నేతతో తయారు చేసిన శ్రీవారి చిత్రపటాన్ని మోదీకి అందజేశారు.

## మంగళగిరి చేనేత శాలువాతో స్వాగతం

హైదరాబాద్‌లో సీఎం చంద్రబాబు నివాసానికి వచ్చిన ప్రధాని నరేంద్ర మోదీకి మంత్రి నారా లోకేష్ మంగళగిరి చేనేత శాలువా తో ఘన స్వాగతం పలికారు. ప్రతి వేదికపై మంగళగిరి చేనేతను గర్వంగా పరిచయం చేస్తూ లోకేష్ చేనేత కళాకారులకు అండగా నిలుస్తున్నారు. మంగళగిరి సంప్రదాయానికి గౌరవం తెస్తున్నారు.





## నేడు ఢిల్లీకి సీఎం చంద్రబాబు

- ఉదయం కేంద్ర మంత్రులతో భేటీ
- ప్రాజెక్టులు, నిధులపై చర్చించే అవకాశం
- అనంతరం సీఐఐ సమ్మిట్‌కు హాజరు
- నీతిఆయోగ్ సభ్యులతోనూ సమావేశం

- వివరాలు 4 లో..

# తలసేమియా నుంచి కాపాడుకుందాం



- రక్తమార్పిడి ఒక్కటే మార్గం..చైతన్యం తెద్దాం
- నిరంతరం ఎన్టీఆర్ ట్రస్ట్ ముందుంటుంది
- యువత స్పందించి ముందుకు రావాలి
- 10కే, 5కే, 3కే రన్‌లో నారా భువనేశ్వరి
- పాల్గొన్న కమిషనర్ సజ్జనార్, మిథాలీరాజ్

5

హైదరాబాద్ నెక్లెస్ రోడ్డులో తలసేమియా వ్యాధిపై అవగాహనకు 10కే, 5కే, 3కే రన్‌ను ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి జెండా ఊపి ప్రారంభించారు. తలసేమియాతో బాధపడుతున్న వారిని కాపాడేందుకు రక్తమార్పిడి ఒక్కటే మార్గమని స్పష్టం చేశారు. తలసేమియా రన్‌లో నగర కమిషనర్ సజ్జనార్, మాజీ క్రికెటర్ మిథాలీరాజ్ పలువురు ప్రముఖులు, పెద్దఎత్తున యువత పాల్గొని విజయవంతం చేశారు.

## సింగపూర్‌కు లోకేష్

- నేడు పలు సమావేశాలకు హాజరు
- సాయంత్రం ఢిల్లీకి తిరుగు పయనం
- రేపు అస్సాం సీఎం ప్రమాణానికి

ప్రధాని నరేంద్ర మోదీతో హైదరాబాద్‌లో తేనీటి విందు అనంతరం మంత్రి లోకేష్ ఆదివారం రాత్రి సింగపూర్ పర్యటనకు బయలుదేరారు.



సోమవారం ఉదయం ఎంటీఐ కార్యాలయంలో జరిగే సమావేశం, మధ్యాహ్నం సన్‌టెక్ సిటీలో జరిగే సమావేశాల్లో పాల్గొంటారు.

- వివరాలు 4 లో..

## కుప్పానికి అరుదైన గౌరవం



6

సీఎం చంద్రబాబు ప్రాతినిధ్యం వహిస్తున్న కుప్పం నియోజకవర్గానికి అరుదైన గౌరవం దక్కింది. ఈ నియోజకవర్గం నానాజీ దేశ్‌ముఖ్ సర్వోత్తమ్ పంచాయత్ సతత్ వికాస్ పురస్కార్ 2025కు ఎంపికైంది. ఈ నేపథ్యంలో చంద్రబాబు ఎక్స్ ఖాతా వేదికగా  స్పందించారు. అభివృద్ధికి అంకిత భావం తోడైతే ఫలితాలు ఎలా ఉంటాయో కుప్పం నిరూపించింది ఇదే స్ఫూర్తితో పనిచేసి కుప్పం నియోజకవర్గాన్ని దేశానికే రోల్ మోడల్‌గా నిలుపుదామని పేర్కొన్నారు.

## ఒక జిల్లా.. ఒక నైపుణ్య విజన్

- మూడేళ్లలో 7.50 లక్షల మందికి శిక్షణ, ఉపాధి
- రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి శిక్షణ ప్రత్యేక ప్రణాళిక
- ప్రత్యేక కమిషనరేట్.. అధికారుల నియామకం

7

ANDHRA PRADESH STATE
Skill Development Corporation

యువతకు నైపుణ్య శిక్షణతో పాటు ఉద్యోగాలు కల్పించేందుకు కూటమి ప్రభుత్వం ప్రణాళిక రూపొందించింది. రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి శిక్షణ శాఖ 'ఒక జిల్లా- ఒక నైపుణ్య విజన్' పేరుతో దీన్ని అమలు చేసేందుకు సిద్ధమవుతోంది. ఆయా జిల్లాల్లో ఉన్న అవకాశాలను బట్టి ప్రధాన, అనుబంధ రంగాల్లో కలిపి మూడేళ్లలో 7,50,607 మందికి నైపుణ్య శిక్షణ ఇచ్చి ఉద్యోగాలు కల్పించాలని నైపుణ్యాభివృద్ధి శిక్షణ శాఖ నిర్ణయించింది. ఇప్పటికే ప్రత్యేకంగా కమిషనరేట్‌ను ఏర్పాటు చేసింది. జిల్లా స్థాయిలో అధికారులను నియమించింది.

# నమో.. నారా తరగని అనుబంధం

- సీఎం చంద్రబాబు నివాసానికి ప్రధాని మోదీ
- ఘన స్వాగతం.. ఆత్మీయ ఆతిథ్యం
- శ్రీవారి చిత్రాన్ని బహూకరించిన కుటుంబం
- సంప్రదాయ వంటలతో తేనీటి విందు
- లోకేష్‌ను ఆప్యాయంగా పలకరించిన మోదీ
- నమో మార్గదర్శకత్వంలో లోకేష్ అడుగులు
- గతంలోనూ యువనేత పనితీరుపై ప్రశంసలు
- ఢిల్లీలో నాడు ఇంటికి పిలిచి మరీ గౌరవం






హైదరాబాద్(చైతన్యరథం): హైదరాబాద్ పర్యటనకు వచ్చిన ప్రధాని నరేంద్ర మోదీ గంటకు పైగా సమయాన్ని చంద్రబాబు కుటుంబానికి కేటాయించారు. బిజీ షెడ్యూల్లో కూడా ప్రధాని మోదీ సీఎం చంద్రబాబు కుటుంబానికి ఇంతటి ప్రాధాన్యత ఇవ్వడంపై పెద్దఎత్తున చర్చ జరుగుతోంది. నమో - నారా బంధా నికి ఇదొక చక్కని ఉదాహరణ అనే భావన రాజకీయ వర్గాల్లో ఏర్పడుతోంది. టీడీపీ- బీజేపీలతో రాజకీయంగా మిత్ర బంధం ఉన్నప్పటికీ.. ప్రధాని నరేంద్ర మోదీతో నారా ఫ్యామీలీకి కుటుం బపరంగా కూడా అనుబంధం ఏర్పడింది. అందుకే ప్రధాని మోదీ తన హైదరాబాద్ పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు ఫ్యామ్లీతో గంటకు పైగా గడిపారు. నరేంద్ర మోదీ-చంద్రబాబు మధ్య రాజకీయంగా సాన్నిహిత్యం ఉన్నా... నారా లోకేష్ కారణం గా ఆ బంధం కుటుంబం బంధంగా మారిందనే చెప్పాలి. గతంలో నారా లోకేష్ ను కుటుంబంతో సహా ఢిల్లీలోని తన ఇంటికి ప్రధాని మోదీ ఆహ్వానించి గౌరవించారు. అప్పటినుంచి వీరి మధ్య బంధం మరింత బలోపేతం అయింది.. కుటుంబ బంధంగా మారింది.

## ప్రధాని నుంచి అరుదైన ఆహ్వానం

ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి పునఃప్రారం భోత్సవ సభా వేదికపై 'నీకెన్ని సార్లు చెప్పాలి.. నన్ను కలవడానికి రావా?' అని ప్రధాని నరేంద్ర మోదీ వేదికపైనే లోకేష్‌ను ఆహ్వానించారు. ఈ అరుదైన ఆహ్వానానికి ఉబ్బితబ్బిబ్బు అయిన మంత్రి నారా లోకేష్..'త్వరలోనే కుటుంబసమేతంగా ఢిల్లీకి వస్తాను' అని ప్రధానితో చెప్పారు. ప్రధాని ఆహ్వానం మేరకు ఢిల్లీలో మోదీ నివాసానికి భార్య బ్రాహ్మణి,కుమారుడు దేవాన్ష్‌తో కలిసివెళ్లిన మంత్రి నారాలోకేష్‌కు దాదాపు 2గంటల పాటు ప్రధాని తన విలువైన సమయాన్ని కేటాయించారు. కుటుంబ యోగక్షేమాలు, చదువు సహా అన్నీవివరాలు తెలుసుకుని దేవాన్ష్‌ను తనఒడిలో కూర్చోపెట్టుకుని మరీ మాట్లాడారు. తాను చేసిన పాదయాత్ర విశేషాలతో కూడిన 'యువగళం' కాఫీ టేబుల్ బుక్ ప్రధాని చేతులమీదుగా ఆవిష్కరింప చేసి తొలి కాపీని మోదీకి నారా లోకేష్ కుటుంబం అందజేసింది.

## మెచ్చిన యువ మంత్రి

దేశంలో 28 రాష్ట్రాలు ఉన్నాయి. ఏ రాష్ట్ర ముఖ్యమంత్రికి, మంత్రికీ దక్కని అరుదైన అవకాశం మంత్రి నారా లోకేష్‌కు దక్కుతోంది. ప్రధాని నరేంద్ర మోదీతో తరచూ భేటీ అయ్యే అవకాశం, వివిధ సందర్భాల్లో వేదిక పంచుకునే ఛాన్స్ దక్కిన ఏకైక మంత్రి నారా లోకేషే. ఎన్డీఏ అలయెన్స్ పార్టీగా కాకుండా తన కుటుంబసభ్యుడిలా ఆదరించే ప్రధాని మోదీ ఆత్మీయతకు లోకేష్ ఆయనఅభిమానిగా మారా రు.ఒక దేశ ప్రధాని..ఒక రాష్ట్ర మంత్రి మధ్య మూడు దశాబ్దాలకు వయసు తేడా ఉన్నా.. ప్రధాని ఎప్పుడు ఎదురుపడినా, కలిసినా లోకేష్‌తో ఆప్యాయంగా మాట్లాడ తారు. గతంలో ఒక సభలో బరువు తగ్గావ్.. త్వరలోనే మీ నాన్నలా తయారవుతావ్ అంటూ ప్రధాని వ్యాఖ్యానించడం వారి మధ్య ఉన్న సాన్నిహిత్యానికి, అనుబంధానికి నిదర్శనం.

## వినయం-విధేయత-నాయకత్వ లక్షణాలు

పెద్దలను గౌరవించే సంప్రదాయం-అతిథులకు మర్యాదలు చేయడం, కార్యక్రమాలను విజయవంతం చేయడంలో లోకేష్ కనబరిచే పరిణితి ప్రధాని నరేంద్ర మోదీని ఆకట్టుకుంది. 2024 ఎన్నికల్లో కూటమిగా ఆంధ్రప్రదేశ్‌లో కలిసి పోటీ చేసినప్పుడు ప్రధాని ఏపీలో పాల్గొన్న సభలు విజయవంతం కావడం, వీటి వెనుక లోకేష్ ప్రణాళిక ఉందని తెలుసుకున్న ప్రధాని అప్పుడే అభినందించారు. కూటమి ప్రభుత్వం కొలువయ్యాక విశాఖ పట్నంలో జరిగిన అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమాల ఏర్పాట్లను నెలరోజుల పాటు లోకేష్ దగ్గరుండి పర్యవేక్షించి విజయవంతం చేయడాన్ని ప్రధాని కొనియాడారు. అలాగే ఇదే విషయాన్ని కేంద్ర క్యాబినెట్ సమావేశంలోనూ చెప్పారు. ఇక కర్నూలు జిల్లా ఓర్వకల్లు వద్ద జరిగిన సూపర్ జీఎస్టీ బహిరంగ సభలో ప్రధాని నిర్ణయాలతో ప్రజలకు ఎలా మేలు కలిగిందో వివరిస్తూ లోకేష్ ఆకట్టుకున్నారు.

## ఒక రాష్ట్ర మంత్రి... ప్రధానితో భేటీల రికార్డు

డబుల్ ఇంజన్ సర్కారు బుల్లెట్ స్పీడ్.. ఇదే మంత్రి నారా లోకేష్ పదేపదే చెప్పే మాట. ప్రధాని మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వ సహకారంతో విశాఖ ఉక్కు పరిశ్రమను కాపాడడం, పోలవరం పనుల వేగవంతం, అమరావతికి చట్టబద్దత, రైల్వేజోన్ సాధన, గూగుల్, ఆర్సెల్లార్ మిట్టల్ ఇవన్నీ కేంద్రం ఆశీస్సులతో సాకారమైనవే. "నమో అంటే విజయం. ఆయన ప్రారంభించే ప్రతి కార్యక్రమం విజయవంతం అవుతుందని... భారత్‌ను సూపర్ పవర్‌గా తీర్చిదిద్దుతున్న ప్రధాని మోదీ వెంట అడు గులు వేయడం ధైర్యాన్ని ఇస్తుంది." అంటారు నారా లోకేష్. ఏపీకి అతిపెద్ద పెట్టుబడులు క్లియర్ చేయ డంలోనూ, ప్రాజెక్టుల శంకుస్థాపన లోనూ ప్రధాని మోదీ సహకారం-ఆశీస్సులు మెండుగా ఉన్న లోకేష్.. ఏ రాష్ట్ర మంత్రి కలవనన్ని సార్లు మోదీని కలిశారు. ప్రధానితో భేటీ అయ్యారు. రాష్ట్ర ప్రగతి గురించి పదేపదే మోదీని కలిసి, ఆయన మనసు గెలిచి ఏపీకి ప్రాజెక్టులు సాధించడంలో కీలక పాత్ర పోషిస్తున్నారు లోకేష్. ఇదీ నమో-నారా బంధం ప్రగతి మంత్రం. డబుల్ ఇంజన్ సర్కారు బుల్లెట్ స్పీడ్ తంత్రం.

## అరుదైన అతిథికి అరుదైన బహుమానం

తమ ఇంటికొచ్చిన విశిష్ట అతిథి-తాను అభిమానించే నాయకుడు ప్రధాని మోదీకి తెలుగు సంప్రదాయ వంటకాలతో తేనీటి విందు ఇచ్చారు.ఈ సందర్భంగా వెంకటగిరి చేనేత కళాకారులచే శ్రీవారిని కీర్తించే శ్లోకంతో కూడిన ప్రత్యేకంగా జామ్దానీ నేతతో తయారు చేసిన శ్రీవారి చిత్రపటాన్ని ప్రధాని నరేంద్ర మోదీకి సీఎం చంద్రబాబు కుటుంబం అందించింది.ఆంధ్రప్రదేశ్ ఆధ్యా త్మిక, సంప్రదాయ, చేనేత కళావైభవానికి గుర్తుగా ప్రధానికి ఆ చిత్రపటాన్ని అందజేశారు.







# సీఎం చంద్రబాబు నివాసానికి ప్రధాని మోదీ

◆ మంత్రి నారా లోకేష్ ఆత్మీయ స్వాగతం ◆ ఆత్మీయ ఆతిథ్యం ఇచ్చిన నారా కుటుంబం ◆ దేవాన్ష్‌తో సరదా సరదా సంభాషణలు




హైదరాబాద్(చైతన్యరథం): ప్రధానమంత్రి నరేంద్రమోదీ హైద రాబాద్‌లో ఆదివారం పర్యటన సందర్భంగా జూబ్లీహిల్స్‌లోని సీఎం చంద్రబాబు నివాసానికి మోదీ వెళ్లారు. తేనీటి విందులో పాల్గొని గంట పాటు అక్కడే గడిపారు. ఈ సందర్భంగా ప్రధానికి సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ ఆత్మీయ స్వాగతం పలి కారు. సీఎం చంద్రబాబుతో పలు అంశాలపై సమాలోచనలు జరిపారు. ప్రధాని రాకను పురస్కరించుకుని ఇంటి వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టారు.

ప్రధాని మోదీకి స్వాగతం పలకడం నుంచి ఆతి థ్యం వరకు అన్ని విషయాలను లోకేష్ స్వయంగా దగ్గరుండి పర్యవేక్షించారు. ప్రధానికి అందించే విందులో తెలుగు సంప్రదాయం ప్రతిబింబించేలా ప్రత్యేక వంటకాలు ఏర్పాటు చేశారు. లోకేష్ కుమారుడు దేవాన్ష్‌తో ప్రధాని మోదీ కాసేపు సరదాగా సంభాషించి ఆశీస్సులు అందించారు. కాగా బాబు నివాసంలోని పూజా మందిరంలో ప్రధాని మోదీ ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ప్రధాని మోదీకి జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో కుటుం బసభ్యులతో కలిసి ఆత్మీయ స్వాగతం పలకడం గొప్ప గౌరవంగా భావిస్తున్నామని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. ఈ మేరకు సీఎం సోషల్ మీడియా ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. తమ కుటుంబం ఎప్పటికీ మర్చిపోలేని, ఒక మధుర జ్ఞాపకంగా నిలిచిపోయే సాయంత్రం ఇదని తెలిపారు.

ప్రధాని మోదీకి ఆతిథ్యం ఇవ్వడం తమకు లభించిన గొప్ప గౌరవం, సంతోషమని చెప్పు కొచ్చారు. ఆప్యాయత, అనురాగంతో ప్రధాని తమతో గడిపిన ఈ సందర్భం తమ అందరికీ ఎంతో ప్రత్యేకమని వ్యాఖ్యానించారు. తమ ఆహ్వానాన్ని మన్నించి విచ్చేసినందుకు ప్రధానికి ధన్య వాదాలు తెలిపారు. అలాగే ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి ప్రయాణంలో మోదీ అందిస్తున్న నిరంతర ప్రోత్సాహానికి, మద్దతుకు కృతజ్ఞతలు చెప్పారు.

## ఇది మధుర క్షణం: సీఎం చంద్రబాబు



హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని తమ నివాసానికి ప్రధానమంత్రి నరేంద్రమోదీ రావడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ స్పందించారు. సోషల్ మీడియా వేదిక 'ఎక్స్'లో పోస్టు చేస్తూ ప్రధాని పర్యటనను ప్రత్యేకమైన సందర్భంగా అభివర్ణిం చారు.

## మూడుతరాలతో గుర్తుండిపోయే మధురజ్ఞాపకం: లోకేష్

హైదరాబాద్‌లోని తమ ఇంటికి ప్రధాని మోదీని స్వాగతించడం గొప్ప విశేషమని మంత్రి నారా లోకేష్ వ్యాఖ్యానించారు. మోదీ తమ కుటుంబానికి అందించిన ఆప్యాయత, ఆశీర్వాదాలకు కృతజ్ఞతలు తెలిపారు. తమ కుటుంబంలోని మూడు తరాలు ప్రధానితో కలిసి



ఉండటం ముఖ్యంగా గుర్తుండి పోయే మధుర జ్ఞాపకమని చెప్పుకొచ్చారు. మోదీ.. తన కుమారుడు నారా దేవన్ష్‌ను ఆశీర్వదించడం నిజంగా గొప్ప అదృష్టమని తెలిపారు. ఎప్పటిలాగే, తాను దేశంపై ఆయన అచంచలమైన నిబద్ధతతో ప్రేరణ పొందానని అన్నారు. ప్రజల సేవలో మరింత కష్టపడి తాను పనిచేయడానికి మోదీ నుంచి స్ఫూర్తి పొందానని తెలిపారు. ఇలాంటి క్షణాలు జీవితాంతం ఎంతో గుర్తుండి పోతాయని మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు.

## సంతోషకరమైన సమావేశం: మోదీ ట్వీట్

ప్రధాని నరేంద్ర మోదీ ఈ భేటీ అనంతరం తన అధికారిక ఎక్స్ ఖాతాలో స్పందిస్తూ చంద్రబాబు కుటుంబంతో దిగిన ఫొటో లను పంచుకున్నారు. హైదరాబాద్‌లో ముఖ్యమంత్రి చంద్ర బాబు నివాసానికి వెళ్లాను. వారి కుటుంబ సభ్యులను కలవడం ఎంతో సంతోషాన్నిచ్చింది. వారితో కలిసి పలు వైవిధ్యమైన అం శాలపై అభిప్రాయాలను పంచుకోవడం ఎప్పుడూ ఒక మధురమైన అను భూతినిస్తుందని గుర్తుచేసుకున్నారు.



# నమో.. నారా భేటీలో నవ్వుల సందడి

- మోదీ సాయానికి సీఎం చంద్రబాబు కృతజ్ఞతలు
- ఇకపై బరువు తగ్గొద్దంటూ లోకేష్‌కు మోదీ సలహా
- మీరే స్ఫూర్తి.. పూర్తి ఫిట్‌నెస్ సాధిస్తానన్న యువనేత
- తేనీటి విందులో సరదా సంభాషణలు, ఆసక్తికర చర్చలు



హైదరాబాద్(చైతన్యరథం): ఒకరు దేశానికి ప్రధాన మంత్రి.. మరొకరు సీనియర్ ముఖ్యమంత్రి.. ఇద్దరూ రాజకీయాల్లో మేరు నగధీరులు... గంభీరం గా ఉంటారు. నిత్యం అభివృద్ధి-సంక్షేమం, దేశం-రాష్ట్రం గురించే వీరి ఆలోచన, తపన. క్షణం తీరిక లేని పర్యటనల్లో ఉంటారు. తొలిసారిగా వీరిద్దరూ మధ్య సరదా సంభాషణలతో సమావేశం జరిగింది. హైదరాబాద్ పర్యటనలో భాగంగా సీఎం చంద్రబాబు ఇంటికి వచ్చిన ప్రధాని నరేంద్ర మోదీ గంటకుపైగా సమయాన్ని చంద్రబాబు నివాసంలో గడిపారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ మధ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆసాంతం నవ్వులు విరిశాయి. సీఎం చంద్రబాబు నివాసంలోకి అడుగు పెడుతుండగానే ఓ ఫొటో చూసిన ప్రధాని ఏడాది క్రితం అనుభాలను గుర్తు చేసుకున్నారు. ప్రధాని నరేంద్ర మోదీ చేతులమీదుగా సరిగ్గా ఏడాది క్రితం యువగళం కాఫీ టేబుల్ బుక్ ఆవిష్కరణ ఢిల్లీలో చేయించారు లోకేష్.అప్పటి ఫొటోను ఫ్రేమ్ చేయించి.. అందులో యువగళం కాఫీ టేబుల్ బుక్ కూడా భద్రపరిచారు. ఇది సీఎం చంద్రబాబు ఇంట్లోకి వెళ్లే ముందు కనిపిస్తుంది. ప్రధాని మోదీ ఆ ఫొటోను చూసి నాటి సంగతులను గుర్తు చేసుకున్నారు. ఈ పుస్తకాన్ని ప్రధాని మోదీ ఆవిష్కరించి ఏడాది పూర్తైందని... యాధృచ్ఛి కంగా ప్రధాని తమ ఇంటికి వచ్చారంటూ ప్రధాని మోదీకి నాటి సంఘనటలను లోకేష్ గుర్తు చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ సీఎం చంద్రబాబు ఇంటిలోని రామమందిరం వద్ద పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సీతారాముల విగ్రహాలు దశాబ్దాల క్రితం నాటివని... ఆ పంచలోహా విగ్రహాలను ఎన్టీఆర్ తమకు ఇచ్చారని మోదీకి చంద్రబాబు వివరించారు.

**అన్నింటిలోనూ ప్రధానే ఆదర్శం...**

చంద్రబాబు నివాసంలో ప్రధానితో సమావేశం సందర్భంగా రాష్ట్రాభివృద్ధికి కేంద్రం, ప్రధాని నరేంద్ర మోదీ చేస్తున్న సాయా నికి సీఎం చంద్రబాబు కృతజ్ఞతలు తెలిపారు. ఇక ఈ సమా వేశంలో లోకేష్ ఫిట్‌నెస్‌పై ఆసక్తికర సంభాషణ జరిగింది. లోకేష్ ఇలా స్లిమ్‌గా, ఫిట్‌గా మారడానికి ప్రధాని మోదీనే కార ణమని ముఖ్యమంత్రి తెలిపారు. తొలిసారి ప్రధానితో భేటీ అనంతరం లోకేష్ ఫిట్నెస్, డైట్‌పై శ్రద్ధ పెట్టారని సీఎం చంద్రబాబు ప్రధానికి చెప్పారు. లోకేష్ ఇంకా బరువు తగ్గొద్దంటూ మోదీ సలహా ఇచ్చారు. ఫిట్నెస్ విషయంలో మీరే స్ఫూర్తి అని... మరింత ఫిట్‌గా మారతానని లోకేష్ ప్రధానితో చెప్పా రు.దేశంకోసం క్షణం తీరికలేకుండా పనిచేస్తున్నారని, 75ఏళ్ల వయస్సులో ప్రధాని పాటించే ఆరోగ్య సూత్రా లు, శారీరక ధృఢత్వం వంటివి తనకు స్ఫూర్తి అని మంత్రి లోకేష్ ప్రధానితో చెప్పారు. ప్రధాని నరేంద్ర మోదీ పని విధానం చూస్తుంటే... 25ఏళ్ల వయస్సున్న ముగ్గురు యువకులు ప్రధానిలో ఉన్నట్టు చురుగ్గా పని చేస్తారని ఈ సందర్భంగా లోకేష్ అన్నారు.

**నాకు ఇద్దరు మెంటార్లు**

ప్రధాని నరేంద్ర మోదీ, సీఎం చంద్రబాబు ఇద్దరూ తనకు మెంటార్లేనని ఈ సమావేశంలో మంత్రి నారా లోకేష్ చెప్పారు. రాజకీయాల్లోనూ, అభివృద్ధిలోనూ, ప్రజా సంక్షేమంలోనూ దేశంలో మోదీ, రాష్ట్రంలో చంద్రబాబు తనకు మార్గదర్శకులుగా మెంటార్లు, గురువులుగా వారిని అనుసరిస్తానని అన్నారు. అంకి తభావం, సేవా ధృక్పథంతో భావితరాల కోసం నిస్వార్థంగా పని చేసే మోదీ, చంద్రబాబుల స్పీడ్ అందుకోవాలనే తన కల సాకారం కావాలని కోరుకుంటున్నానన్నారు. ప్రధాని నరేంద్ర మోదీని ఎప్పుడు కలిసినా తన నియోజకవర్గం మంగళగిరి చేనేత శాలువాతో సత్కరించడం నారా లోకేష్ ఆనవాయితీగా పెట్టుకున్నారు. మంగళగిరి చేనేత శాలువాతో ప్రధానిని సత్కరించి మంగళగిరి చేనేత విశిష్టతను ప్రధానికి వివరించారు.


## అమ్మకు వందనం

అమరావతి(చైతన్యరథం): మదర్స్ డే సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాతృమూర్తులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. కనిపించే ప్రతి స్త్రీ.. కని పెంచిన అమ్మతో సమానం. మనల్ని ఈ లోకానికి పరిచయం చేసిన అమ్మకు చెప్పలేని పని ఎప్పుడూ, ఎవ్వరూ చేయొద్దు. ఇదే ప్రతి అమ్మ కోరుకునే కానుక. చిన్నప్పటి నుంచే మహిళలను గౌరవించడం, స్త్రీ పురుషులు సమానం అనే భావన నాలో పెంపొందించింది అమ్మ. నా తల్లి స్ఫూర్తితోనే విద్యా శాఖలో నైతిక విలువల పాఠాలు ప్రవేశపెట్టాం. మహిళా సాధికారత లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం మహిళలకు స్త్రీ శక్తి పేరుతో ఉచిత బస్సు ప్రయాణం, దీపం 2 పథకం కింద ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు అందిస్తుంది. బిడ్డలకు గురువు, దైవం, మార్గదర్శి రూపంలో అన్నీ తామే అయ్యారు. లవ్ యూ అమ్మా అంటూ మాతృమూర్తులందరికీ శుభాకాంక్షలు తెలిపారు.



## నేడు ఢిల్లీకి ముఖ్యమంత్రి చంద్రబాబు

- ఉదయం కేంద్ర మంత్రులతో భేటీ
- ప్రాజెక్టులు, నిధులపై చర్చించే అవకాశం
- అనంతరం సీఐఐ బిజినెస్ సమ్మిట్‌కు హాజరు
- నీతిఆయోగ్ సభ్యులతోనూ సమావేశం



అమరావతి(చైతన్యరథం): ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఢిల్లీలో పర్యటించనున్నారు. సోమవారం ఉదయం హైదరాబాద్ నుంచి ఢిల్లీ వెళ్లనున్నారు. ఉదయం 11.30గంటలకు హోం మంత్రి అమిత్ షాతో భేటీ కానున్నారు. అనంత రం కేంద్ర జలశక్తిశాఖ మంత్రి సీఆర్ పాటిల్‌తోనూ సమావేశమవుతారు. రాష్ట్రానికి సంబంధించిన వివిధ ప్రాజెక్టులు, నిధులకు సంబంధించిన అంశాలపై కేంద్ర మంత్రులతో చర్చించనున్నారు.

మధ్యాహ్నం 3 గంటలకు ప్రపంచబ్యాంకు ప్రతినిధులు సీఎం చంద్రబాబుతో సమావేశం కానున్నారు. సాయంత్రం 4 గంటలకు హోటల్ తాజ్ ప్యాలెస్‌లో భారత పరిశ్రమల సమాఖ్య బిజినెస్ సమ్మిట్‌కు హాజరవుతారు. అనంతరం ప్రధాని ఆర్థిక సలహా మండలి చైర్మన్ ఎస్.మహేంద్రదేవ్ సహా నీతిఆయోగ్ సభ్యులతో ముఖ్యమంత్రి సమావేశం అవుతారు. రాత్రికి ఢిల్లీలోనే సీఎం బస చేయనున్నారు.

## కైలాసగిరి త్రిశూలం

- ఆధ్యాత్మిక పునరుజ్జీవనానికి ప్రతీక
- సోమనాథ ఆలయ ప్రాధాన్యం గుర్తుకొస్తుంది
- ఎక్స్‌వేదికగా మంత్రి నారా లోకేష్ స్పందన

అమరావతి(చైతన్యరథం): విశాఖపట్నంలోని ప్రముఖ పర్యాటక, ఆధ్యాత్మిక కేంద్రం కైలాసగిరిలో ఏర్పాటు చేసిన 65 అడుగుల భారీ త్రిశూలం ఏపీ వ్యాప్తంగా ఆకర్షిస్తోంది. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ సోషల్ మీడియా ఎక్స్ వేదికగా స్పందించారు. విశాఖ కైలాసగిరిని గుజరాత్‌లోని పవిత్ర సోమనాథ ఆలయంతో పోల్చారు.తన పోస్టులో సోమనాథ ఆలయ చారిత్రక ప్రాధాన్యాన్ని గుర్తుచేశారు. గుజరాత్ లోని పవిత్ర సోమనాథ ఆలయం చారిత్రక పునరుద్ధరణ జరిగి రేపటితో 75సంవత్సరాలు పూర్త వుతున్నాయని వివరించారు.అదే సమయంలో ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నం కైలాసగిరిలో 65 అడుగుల భారీ త్రిశూలాన్ని ఆవిష్కరించడం ఆధ్యాత్మిక, సాంస్కృతిక పునరుజ్జీవనానికి ప్రతీక అని పేర్కొన్నారు. భారత దేశ ఆధ్యాత్మిక వారసత్వం దేశ సంస్కృతిలో ఎంత లోతుగా పాతుకుపోయిందో ఈ నిర్మాణాలు తెలియజేస్తున్నాయని అన్నారు. సోమనాథ్ నుంచి వైజాగ్ వరకు భారత దేశపు ఆధ్యాత్మిక వారసత్వం సంస్కృతి, విశ్వాసం, మంచితనంలో పాతుకుపోయి మరింత బలంగా ఎదగడానికి మనకు స్ఫూర్తి నిస్తోందని తెలిపారు. విశాఖపట్నం సముద్ర తీరానికి ఆను కుని ఉన్న కైలా సగిరి ఇప్పటికే ప్రముఖ పర్యాటక కేంద్రంగా గుర్తింపు పొందింది. అక్కడ ఏర్పాటుచేసిన భారీ త్రిశూలం మరింత ఆధ్యాత్మిక ఆకర్షణగా మారింది. సోమనాథ్ ముందు విస్తరించిన సముద్రం ధృఢత్వానికి, విశ్వాసానికి ప్రతీకగా నిలిచినట్లే, కైలాసగిరి కూడా సముద్రానికి అభిముఖంగా నిలుస్తూ అదే శాశ్వతమైన ఆధ్యాత్మిక స్ఫూర్తిని ప్రతిబింబిస్తోందని తన పోస్టులో పేర్కొన్నారు.



## సింగపూర్‌కు బయలుదేరిన లోకేష్

- నేడు పలు సమావేశాలకు హాజరు
- సాయంత్రం ఢిల్లీకి తిరుగు పయనం
- రేపు అస్సాం సీఎం ప్రమాణానికి

అమరావతి(చైతన్యరథం): ప్రధాని నరేంద్ర మోదీతో హైదరాబాద్‌లో తేనీటి విందు అనంతరం మంత్రి లోకేష్ ఆదివారం రాత్రి సింగపూర్ పర్యటనకు బయలుదేరారు. సోమవారం ఉదయం 10.00-11.30 వరకు సింగపూర్ ఎంటీఐ కార్యాలయంలో జాయింట్ ఇంప్లిమెంటేషన్ స్టీరింగ్ కమిటీ సమావేశంలో పాల్గొంటారు. మధ్యాహ్నం 1.30-2.30వరకు సన్ టెక్ సిటీలో కొమొడిటీస్ ఇంటెలిజెన్స్ సెంటర్ సీఈవో,సీఎఫ్‌వోల సమావేశం లో పాల్గొంటారు. 2.30-3.00సన్‌టెక్ సిటీలో డీపీ ఆర్కిటెక్ట్స్ సమావేశంలో పాల్గొంటారు. సాయంత్రం ఢిల్లీ చేరుకుంటారు. గౌహతిలో మంగళవారం జరగనున్న అస్సాం సీఎం హిమంత బిశ్వశర్మ ప్రమాణస్వీకార కార్యక్రమానికి మంత్రి లోకేష్ హాజరుకానున్నారు. ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజర వ్వాలని స్వయంగా హిమంత బిశ్వశర్మ నారా లోకేష్‌ను ఆహ్వానించారు.

చైతన్యరథం



# తలసేమియా చిన్నారులను కాపాడుకుందాం

- రక్తమార్పిడి ఒక్కటే మార్గం..చైతన్యం తెద్దాం
- నిరంతరం ఎన్టీఆర్ ట్రస్ట్ ముందుంటుంది
- 10కే, 5కే, 3కే రన్‌లో నారా భువనేశ్వరి
- పెద్దఎత్తున తరలివచ్చిన యువత
- పాల్గొన్న కమిషనర్ సజ్జనార్, మిథాలీరాజ్

హైదరాబాద్(చైతన్యరథం): తలసేమియాతో చాలామంది చిన్నారులు చనిపోతున్నారని ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యతో బాధపడుతున్న వారిని కాపాడేందుకు రక్తమార్పిడి ఒక్కటే మార్గం అని ఆమె స్పష్టం చేశారు. ఈ సమస్యతో బాధపడుతున్న వారిని కాపాడేందుకు రక్తమార్పిడి ఒక్కటే మార్గం అని స్పష్టం చేశారు. రక్తదానం వల్ల ఎలాంటి అనారోగ్య సమస్యలూ రావన్నారు. దేశంలో ఏటా 12 వేల మంది తలసేమియాతో జన్మిస్తున్నారని చెప్పారు. ఆదివారం నెక్లెస్ రోడ్డులోని జలవిహార్ వద్ద 10కే, 5కే, 3కే తలసేమియా రన్‌ను జెండా ఊపి ప్రారంభించారు. తలసేమియా రన్‌లో నగర కమిషనర్ సజ్జనార్, మాజీ క్రికెటర్ మిథాలీరాజ్,



భారత్ బయోటెక్ జేఎండీ సుచిత్ర ఎల్ల, ఎన్టీఆర్ మెమో రియల్ ట్రస్ట్ సీఈవో కే.రాజేంద్రకుమార్ (ఐపీఎస్, రిటైర్డ్), ట్రస్ట్ సీఓఓ అడుసు పల్లె గోపి, దాతలు, యువతీ, యువకులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భువనేశ్వరి మాట్లాడుతూ తలసేమియా బాధితులకు రక్తదానం బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందని పేర్కొన్నారు. యువత తప్పనిసరిగా స్క్రీనింగ్ చేయించు కోవాలని సూచించారు. విజయవాడ, అనంతపురంలో తలసేమి యా కేంద్రాలు, బ్లడ్ బ్యాంక్‌లు ఉన్నాయని వివరించారు. గత కొన్ని దశాబ్దాలుగా తలసేమియా బాధితులకు ఉచితంగా రక్తాన్ని అందించడంతో పాటూ వారికి అవసరమైన వైద్య సేవల ను ఎన్టీఆర్ ట్రస్ట్ నిరంతరం అందిస్తోందని నారా భువనేశ్వరి చెప్పారు. సామాజిక సేవా కార్యక్రమాల్లో ఎన్టీఆర్ ట్రస్ ఎప్పుడూ ముందు ఉంటుందని తెలిపారు.

## సీఎం చంద్రబాబు అభినందనలు

ఎన్టీఆర్ ట్రస్ట్ తలసేమియా రన్ – హైదరాబాద్ 2026 స్ఫూర్తిదాయకం. రన్‌లో పాల్గొనే ప్రతిఒక్కరూ తలసేమియాపై అవగాహన, ప్రాణాలను రక్షించడం కోసం ఒక వాయిస్‌గా మారారు. అదే సమయంలో పరిస్థితి ద్వారా ప్రభావితమైన వారికి మద్దతు పలికిన వారందరికీ అభినందనలు. అటువంటి ప్రభావవంతమైన కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లడంలో భువనేశ్వరి నిజాయితీ, నిబద్ధత, నాయకత్వం ప్రశంసనీయమని అభినందించారు.









చైతన్యరథం

# పవన్‌కళ్యాణ్‌కు ప్రధాని మోదీ పరామర్శ



హైదరాబాద్(చైతన్యరథం): ప్రధాన మంత్రి నరేంద్రమోదీ ఆదివారం హైద రాబాద్ పర్యటన సందర్భంగా ఇటీవల శస్త్ర చికిత్స చేయించుకున్న ఉపముఖ్య మంత్రి పవన్‌కళ్యాణ్‌ను జూబ్లీహిల్స్‌లోని నివాసంలో పరామర్శించారు. సుమారు 20నిమిషాల సేపు అక్కడ ఉన్నారు.స్వయంగా వచ్చి పరామర్శించి నందుకు ప్రధానమంత్రి మోదీకి పవన్ కళ్యాణ్ ధన్యవాదాలు తెలిపారు. తన నివాసంలో కుటుంబసభ్యులతో కలిసి ఆత్మీయ స్వాగతం పలకడం గొప్ప గౌర వంగా భావిస్తున్నానని వ్యాఖ్యానించారు. ఈమేరకు డిప్యూటీ సీఎం సోషల్ మీడియా ఎక్స్‌వేదికగా పోస్టు పెట్టారు. తన సతీమణి అన్నా కొణిదాల, పిల్లలు అకీరానందన్, ఆద్య, పోలినా అంజని, మార్క్ శంకర్‌లతో కలిసి ప్రధానికి ఆత్మీయస్వాగతం పలికినట్లు పేర్కొన్నారు.తన ఆరోగ్య పరిస్థితిగురించి వ్యక్తిగతంగా తెలుసుకోవడానికి ప్రధాని మోదీ తన నివాసానికి రావడం ఆయనలోని ఆప్యాయత,మానవతా దృక్పథానికి నిదర్శనమని తెలిపారు.తన శస్త్ర చికిత్స అనంతరం ప్రధాని మోదీ వ్యక్తిగతంగా ఫోన్‌చేసి ఆరోగ్య పరిస్థితి గురించి అడిగితెలుసుకున్నారని వెల్లడించారు. ఆయన తమ కుటుంబంతో గడిపిన సమయం ఎంతో విలువైనదని, ఈ పర్యటన చిరస్మరణీయమని తెలిపారు.

# 'అమ్మే' తొలి గురువు, ధైర్యం

**మాతృ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు**



అమరావతి (చైతన్యరథం) ప్రతి మనిషి జీవితం అమ్మ ప్రేమ, లాలన, త్యాగంతోనే ప్రారంభమవుతుందని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస రావు పేర్కొన్నారు. కరుణకు మారు పేరుగా, కుటుంబానికి ధైర్యంగా నిలిచేది కేవలం తల్లి మాత్రమేనని ఆయన అభిప్రాయపడ్డారు. మాతృ దినోత్సవం సందర్భంగా ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తల్లులందరికీ హృదయపూర్వక శుభా కాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ సమాజంలో తల్లి పాత్రను, ఆమె త్యాగ గుణాన్ని కొనియాడారు.తల్లుల అంకిత భావమే కుటుంబాలను తీర్చిదిద్దుతుంద ని, తద్వారా సమాజానికి దిశానిర్దేశం జరుగుతుందన్నారు. మానవత్వం, విలువలు,సేవ అనే గుణాలకు తల్లులే తొలి గురువులని కొనియాడారు. మహిళల గౌరవం, భద్రత, ఆర్థిక స్వాలంబన కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. మహిళా సాధికారతే లక్ష్యంగా ప్రభుత్వం 'స్త్రీ శక్తి'వంటి అనేక కార్య క్రమాలతో వారికి అండగా నిలుస్తోం దని శ్రీనివాసరావు గుర్తు చేశారు.

# రాజసానికి మారుపేరు ఒంగోలు గిత్తలు

- ఎడ్ల పోటీలతో జాతి పశు సంపదకు ప్రోత్సాహం
- మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి

మద్దిపాడు(చైతన్యరథం): రాజసానికి, పౌరుషానికి మారుపేరుగా నిలిచి భారతదేశ ఖ్యాతిని ఖండాంతరాలకు చాటిచెప్పిన ఒంగోలుజాతిగిత్తలు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి గర్వకారణమని సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి అన్నారు. ఆదివారం మద్దిపాడు మండలం దొడ్డ వరం తెల్లపాడులో జరిగిన జాతీయ స్థాయి ఒంగోలు జాతి బల ప్రదర్శన ఎడ్ల పోటీలకు మంత్రి స్వామి ముఖ్య అతిథిగాహాజరయ్యారు. మన ప్రాంతంలో పుట్టిన ఒంగోలు జాతి గిత్తలు మన దేశంలోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా మేలు జాతిగా గుర్తింపు పొంది మన ప్రాంతానికి పేరు ప్రఖ్యాతలు తీసు కొచ్చిందన్నారు. ఒంగోలు జాతి జాతీయస్థాయి ఎడ్ల పోటీలు ఇక్కడ నిర్వ హించడం అభినందనీయమన్నారు. బల ప్రదర్శనలను నిర్వహించడం ద్వారా ఒంగోలు జాతి పశువులను పశుపోషకులు ఉత్సాహంగా పశు సంపదను పెంచుతారన్నారు. పశువులు ప్రతి రైతు జీవితంలో ఒక భాగం అన్నారు. ఇది కేవలం బల ప్రదర్శన కాదని ఒంగోలు జాతి పశు సంపదకు, రైతులకు ప్రోత్సాహకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రితో పాటు సంతనూతలపాడు, కనిగిరి ఎమ్మెల్యేలు బి.ఎన్.విజయ్‌కుమార్, ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, పలువురు కూటమి నాయకులు పాల్గొన్నారు.



# చమళ్లమూడి ఆలయ పునర్నిర్మాణానికి రూ.75 లక్షలు మంజూరు


**ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు ఆలయ కమిటీ కృతజ్ఞతలు**



వట్టిచెరుకూరు(చైతన్యరథం): గుంటూరు జిల్లా వట్టిచెరుకూరు మండలం చమళ్లమూడిలోని శ్రీ సీతారామ స్వామి లయ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం సీజీఎఫ్ (కామన్ గుడ్ ఫండ్) నుంచి రూ.75లక్షలు కేటాయించింది. ఆలయ పునర్నిర్మాణానికి నిధులు మంజూరు చేయాల్సిందిగా ప్రత్తిపాడు నియోజకవర్గ తెలుగు మహిళ అధ్యక్షురాలు యడ్లపల్లి వాణి, అర్జున, ద్రోణాచార్య అవార్డు గ్రహీత, శాప్ ప్రస్తుత డైరెక్టర్ అరికపూడి రమణారావు, ఆరికపూడి సీతారామయ్య, ప్రవాసాంధ్ర ప్రముఖుడు యడ్లపల్లి ధరణేష్ ఇటీవల ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును కలిసి విన్నవించారు. దీనికి స్పందించిన ఆయన వెనువెంటనే నిధుల మంజూరుకు ఉత్తర్వులు జారీ చేశారు. సీతారామ ఆలయ పునర్నిర్మాణంతో పరిసర గ్రామాల్లో ఆధ్యాత్మికత వెల్లివిరుస్తుందన్నారు. ప్రభుత్వం నుంచి రూ.75లక్షలు విడుదల చేసినందున గ్రామ ప్రజల సహకారంతో ఆలయ నిర్మాణ పనులు మరింత వేగంగా పూర్తి చేస్తామని ఆలయ కమిటీ పేర్కొంది. అడిగిన వెంటనే నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులుకు వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# కుప్పానికి అరుదైన గౌరవం

- నానాజీ దేశ్‌ముఖ్ సర్వోత్తమ్
- పంచాయత్ సతత్ వికాస్ పురస్కార్
- స్పందించిన సీఎం చంద్రబాబు



అమరావతి(చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు ప్రాతినిధ్యం వహిస్తున్న కుప్పం నియోజకవర్గానికి అరుదైన గౌరవం దక్కింది.ఈ నియోజకవర్గం నానాజీ దేశ్‌ముఖ్ సర్వోత్తమ్ పంచాయత్ సతత్ వికాస్ పురస్కార్ 2025కు ఎంపికైంది. ఈ నేపథ్యంలో సీఎం చంద్రబాబు నాయుడు తన ఎక్స్ ఖాతా వేదికగా ఆదివారం స్పందించారు. 'కుప్పంలో చేపడుతున్న ప్రభుత్వ కార్యక్రమాలకు జాతీయస్థాయిలో గుర్తింపుదక్కడం హర్షణీయం.నానాజీ దేశ్‌ముఖ్ సర్వోత్తమ్ పంచాయత్ సతత్ వికాస్ పురస్కార్ -2025 కింద దేశంలో కుప్పం మూడవ స్థానాన్ని సాధించింది.తద్వారా రూ.1.50 కోట్ల నగదు బహుమ తిని గెలుచుకోవ డం ఎంతో సంతోషకరం. అభివృద్ధికి అంకిత భావం తోడైతే ఫలితాలు ఎలా ఉంటాయో కుప్పం నిరూపించింది. ఈ విజయానికికారణమైన ప్రతిఒక్కరికీ శుభాకాంక్షలు.అలాగే ప్రభుత్వ ప్రయత్నాలకు పూర్తిగా సహకరిస్తున్న కుప్పం ప్రజలకు ధన్యవాదాలు. ఇదేస్ఫూర్తితో పనిచేసి కుప్పం నియోజకవర్గాన్ని దేశానికే రోల్ మోడల్‌గా నిలుపుదా మని పేర్కొన్నారు.

### సీఎం పవన్‌కళ్యాణ్‌కి అభినందనలు

గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా కూటమి ప్రభుత్వంచేస్తున్న కృషికి జాతీయస్థాయిలో గుర్తింపు, గౌరవం దక్కుతోంది. దీన్ దయాళ్ ఉపాధ్యాయ్ పంచాయత్ సతత్ వికాస్ పురస్కార్-2025, నానాజీ దేశ్ ముఖ్ సర్వోత్తమ్ పంచాయత్ సతత్ పురస్కార్-2025 అవార్డుల్లో జాతీయస్థాయిలో రెండోస్థానాన్ని రాష్ట్రం దక్కించుకోవడం గర్వకారణం. పంచాయతీరాజ్ శాఖను అత్యంత సమర్థవంతంగా తీర్చి దిద్ది ప్రగతి పథంలో నడిపిస్తున్న డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్‌కి నా అభినందనలు. వివిధ విభాగాల్లో అవార్డులను గెలుచు కున్న శృంగవరం,బొక్కసంపాలెం, చెముళ్ల పల్లి, గుండమాల గ్రామ పంచాయతీలకు శుభాకాంక్షలు తెలిపారు. ఇందులో భాగస్వాములైన ప్రతి ఒక్కరికీ శుభాభినందనలు తెలిపారు.

### ఏపీకి జాతీయ గుర్తింపు.. పవన్ ప్రశంసలు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి జాతీయస్థాయిలో మరో కీలక గుర్తింపు లభించింది. కేంద్రప్రభుత్వం ప్రకటించిన దీన్ దయాళ్ ఉపాధ్యాయ్ పంచాయత్ సతత్ వికాస్ పురస్కార్-2025,నానాజీ దేశ్‌ముఖ్ సర్వోత్తమ్ పంచాయత్ సతత్ పురస్కార్-2025 అవార్డుల్లో దేశ వ్యాప్తంగా ఏపీ రెండో స్థానం సాధించింది. ఈ విజయంపై ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు సోషల్ మీడియా ఎక్స్ వేదికగా స్పందించారు.స్థానిక సంస్థలను బలోపేతం చేయాలనే దృఢ సంకల్పంతో సీఎం చంద్రబాబు నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం పనిచేస్తోందని పేర్కొన్నారు. పంచా యతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో చేప డుతున్న అభివృద్ధి కార్యక్రమాలను కేంద్రప్రభుత్వం గుర్తించడం గర్వకారణమని తెలిపారు.

### పంచాయతీ అభివృద్ధికి కేంద్రం గుర్తింపు

గ్రామ పంచాయతీలు సాధించిన విజయాన్ని ప్రత్యేకంగా పవన్‌కల్యాణ్ ప్రస్తావించారు. గ్రామ స్థాయిలో పనిచేస్తున్న ప్రజాప్రతి నిధులు, అధికారులు, గ్రామప్రజల సమష్టి కృషి వల్లే ఈ గుర్తింపు వచ్చింద ని అన్నారు. వివిధ విభాగాల్లో జాతీయస్థాయి అవార్డులు సాధించిన గ్రామ పంచాయతీల్లో శృంగవరం, బొక్కసంపాలెం, చెముళ్లపల్లి, గుండమాల పేర్లు నిలి చాయి. ఈ గ్రామాల సర్పంచ్‌లు, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ ప్రజలకు పవన్‌కల్యాణ్ ప్రత్యేక అభినందనలు తెలిపారు.గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి పనులు సమర్థవంతంగా అమలు చేయడం, ప్రజల భాగస్వామ్యంతో పంచాయతీ వ్యవస్థను బలోపేతం చేయడం వల్లే ఈ విజయాలు సాధ్యమయ్యాయని పేర్కొన్నారు.






# వైసీపీ పాలనలో రైతులను ముప్పుతిప్పలు పెట్టారు



- వారిపై సానుభూతి విషనాగును పెంచడమే
- జలవనరుల మంత్రి నిమ్మల రామానాయుడు

పశ్చిమగోదావరి(చైతన్యరథం): పాలకొల్లు నియోజకవర్గంలో రూ 5.61 కోట్లతో పలు అభివృద్ధి పనులకు రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ హామీలు అమలు చేసి మాట నిలబెట్టుకున్నామని తెలిపారు. వ్యవసాయం, రైతు సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత నిస్తుందని మంత్రి వెల్లడించారు. ‘2025-26 రబీ సీజన్లో రాష్ట్రంలో 1679 ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా ఇప్పటివరకు 17.47 లక్షల మెట్రిక్ టన్నులు ధాన్యం సేకరించాం. ధాన్యం అమ్మిన 24గంటల్లో 1.67 లక్షల మంది రైతుల ఖాతాలో రూ.3870 కోట్లు జమచేశాం. గత వైసీపీ ప్రభుత్వంలో రైతులను అన్ని విధాలా ముప్పుతిప్పలు పెట్టారు. రానున్న సీజన్ కోసం కాలువల్లో తూడు, గుర్రపు డెక్క, పూడిక, తవ్వకం పనుల కోసం రూ.397కోట్లు కేటా యించి పనులు చేస్తున్నామని తెలి పారు. కూల్చడం, విధ్వంసం చేయడం, నరకడమే వైసీపీ విష సంస్కృతి. వైసీపీకి సానుభూతి చూపిం చినా, ఓటు వేసినా విషనాగుని పెంచి పోషించడమే. నాడు నవరత్నాలతో జగన్ ఇచ్చిన మాట తప్పి జనాల్ని మోసం చేస్తే, నేడు కూటమి ప్రభుత్వంలో సూపర్ సిక్స్ హామీలు అమలు చేసి మాట నిలబెట్టుకున్నామని తెలిపారు. గత ప్రభుత్వం రైతులకు చెల్లించాల్సిన 1640 కోట్ల ధాన్యం బకాయిలను కూటమి ప్రభుత్వం చెల్లించింది. వైసీపీ ప్రభుత్వంలో లాకులు, షట్టర్ల మరమ్మత్తుల మాట అటుంచితే కనీసం గ్రీజ్ పెట్టే పరిస్థితి లేదని మండిపడ్డారు.

# సమష్టిగా మహానాడును విజయవంతం చేస్తాం



- 13న మహానాడు కమిటీల సమావేశం
- నెల్లూరు అంతటా భారీ ఏర్పాట్లు చేస్తున్నాం
- టీడీపీ జిల్లా అధ్యక్షుడు బీదా రవిచంద్ర

నెల్లూరు(చైతన్యరథం): సమష్టి కృషితో మహానాడును విజయవంతం చేస్తామని టీడీపీ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ బీదా రవిచంద్ర తెలిపారు. ఈ నెల 13న ఇఫ్కో కిసాన్ సెజ్‌లో మహానాడు కమిటీల సమావేశం జరుగుతుందని తెలిపారు. మహానాడు ప్రాంగణంలో పనులను సీఎం ప్రోగ్రామ్స్ కో ఆర్డినేటర్ మంతెన సత్యనారాయణ రాజు, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, ప్రశాంతిరెడ్డి, ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వరరెడ్డిలతో కలిసి ఆదివారం పరిశీలించారు. నాయుడుపేట నుంచి సింగరాయ కొండ వరకు జాతీయ రహదారి పొడవునా పండుగ శోభ తెచ్చేలా ఆయా ఎమ్మెల్యేలు ప్రత్యేక బాధ్యత తీసుకుని పనిచేస్తున్నారు.

జిల్లా అంతటా పండుగ వాతా వరణం నెలకొనేలా అన్ని చోట్లా భారీ ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. 44 సంవత్సరాల టీడీపీ చరిత్రలో మహా నాడు నిర్వహించే అవకాశం నెల్లూరు కు కల్పించిన చంద్రబాబు, లోకేష్‌కు ధన్యవాదాలు తెలిపారు. అన్ని విభాగా లు, రాష్ట్ర కమిటీలు, జిల్లా కమిటీలతో ఈ నెల 13న సమావేశం జరగనుంది. అనంతరం ఆయా కమిటీలు బాధ్యత గా పని ప్రారంభిస్తామని తెలిపారు.

# ఒక జిల్లా.. ఒక నైపుణ్య విజన్

- మూడేళ్లలో 7.50 లక్షల మందికి శిక్షణ, ఉపాధి
- రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి శిక్షణ ప్రత్యేక ప్రణాళిక
- ప్రత్యేక కమిషనరేట్.. అధికారుల నియామకం

అమరావతి(చైతన్యరథం): యువతకు నైపుణ్య శిక్షణతో పాటు ఉద్యోగాలు కల్పించేందుకు కూటమి ప్రభుత్వం ప్రణాళిక రూపొందించింది. రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి శిక్షణ శాఖ ‘ఒక జిల్లా- ఒక నైపుణ్య విజన్’ పేరుతో దీన్ని అమలు చేసేందుకు సిద్ధమవుతోంది. జిల్లాల్లో స్థానికంగా ఉపాధి కల్పించే రంగాలు, రాబోయే మూడేళ్లలో వీటిలో ఎన్ని రకాల ఉద్యోగాలు లభిస్తాయి, యువతకు ఎలాంటి నైపుణ్య శిక్షణ అందించాలి అనే అంశాలపై ప్రత్యేక నివేదిక సిద్ధం చేసి తదనుగుణంగా ఉద్యోగావకాశాలు కల్పిం చేందుకు ప్రణాళిక రూపొందించింది. ఆయా జిల్లాల్లో ఉన్న అవకాశాలను బట్టి ప్రధాన, అనుబంధ రంగాల్లో కలిపి మూడేళ్లలో 7,50,607 మందికి నైపుణ్య శిక్షణ ఇచ్చి ఉద్యోగాలు కల్పించాలని నైపుణ్యాభివృద్ధి శిక్షణ శాఖ నిర్ణయించింది. మొదటి ఏడాది 1,49,741, రెండో సంవత్సరం 2,46,689, మూడో ఏడాది 3,54,177 మందికి ఉద్యోగాలు కల్పించాలని లక్ష్యంగా పెట్టుకుంది. కొన్ని జిల్లాల్లో కొన్ని రంగాల్లో ఉపాధి అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. అనకాపల్లి, విశాఖపట్నం జిల్లాల్లో ఫార్మా కంపెనీలు ఎక్కువగా ఉన్నందున అక్కడ లైఫ్ సైన్స్, ఫార్మా, ఆరోగ్య సంరక్షణ తదితర రంగాల్లో శిక్షణ ఇస్తారు. ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల్లో ఆక్వా, వ్యవసాయం, దాని అనుబంధ రంగాలు, పర్యాటక, ఆతిథ్య, ఆహార శుద్ధి, లాజిస్టిక్స్, పునరు త్పాదక ఇంధన రంగాల్లో ఉపాధికి అవకాశముంది. రాయల సీమలో తయారీ, నిర్మాణం, పునరుత్పాదక, ఎలక్ట్రికల్ రంగాల్లో ఉద్యోగావకాశాలు కల్పిస్తారు. ఇందుకు జిల్లాల వారీగా నైపుణ్య ప్రణాళికలు రూపొందించింది. ఇప్పటికే నైపుణ్యాభివృద్ధి, శిక్షణ శాఖకు ప్రత్యేకంగా కమిషనరేట్‌ను ఏర్పాటు చేసింది. జిల్లా స్థాయి లో ఉపాధి కల్పన, నైపుణ్య అధికారులను నియమించింది. వీరికి అనుబంధంగా గ్రామ, వార్డు సచివాలయాల్లోనూ నైపుణ్య సిబ్బంది ఉన్నారు. దీంతో శిక్షణ క్షేత్రస్థాయిలో పక్కాగా అమలు చేసేందుకు అవకాశం ఏర్పడింది. రాష్ట్రంలో వ్యవసాయం ప్రధాన ఉపాధి వనరు కావడంతో చాలా జిల్లాల్లో ఈ రంగానికి ప్రాధాన్యమిచ్చారు. అనుబంధ, ఉద్యాన రంగాల్లో లభించే ఉపాధి అవకాశాలను గుర్తించారు.

# గోశాల గ్రామంలో మదర్స్ డే వేడుకలు

- పాల్గొన్న హోంమంత్రి వంగలపూడి అనిత
- వృద్ధాశ్రమంలో మహిళలతో మమేకం









పెనమలూరు(చైతన్యరథ:): కృష్ణా జిల్లా పెనమలూరు మండ లం గోశాల గ్రామంలోని బంధం వృద్ధ మహిళల ఆశ్రమంలో ఆదివారం మదర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హోంమంత్రి వంగలపూడి అనిత కుటుంబ సమే తంగా హాజరై ఆశ్రమంలోని వృద్ధ మహిళలతో ఆప్యా యంగా మమేకమయ్యారు. మదర్స్ డే సందర్భంగా మంత్రి అనిత ఆధ్వర్యంలో వినూత్నంగా నిర్వహించిన ఈ వేడుకల్లో ఆశ్రమ మహిళలతో కలిసి కేక్ కట్ చేసి వారికి మాతృదినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం మహిళలకు పండ్లు, చీరలు పంపిణీ చేసి ఆనందాన్ని పంచు కున్నారు. ఈ సందర్భంగా ఆశ్రమంలోని ప్రతి వృద్ధ మహిళ వ్యక్తిగతంగా పలక రించిన మంత్రి,వారి ఆరోగ్య పరిస్థితులు, యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. మంత్రి రాకతో ఆశ్రమంలో పండగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా మంత్రి వంగలపూడి అనిత మాట్లా డుతూ నిస్వార్థమైన ప్రేమకు నిలువుటద్దం అమ్మ. బిడ్డల ఎదుగుదల కోసం తన జీవితాన్నే ధారబోసే ప్రతి తల్లికీ మాతృ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. సమాజ నిర్మాణంలో తల్లుల పాత్ర వెలకట్టలేనిదని పేర్కొన్న ఆమె, మాతృదినోత్సవాన్ని జరుపుకోవడం ప్రతిఒక్కరికీ గర్వకారణమన్నారు. ఆ దేవుడు కూడా మొదటి స్థానాన్ని తల్లికే ఇస్తాడన్నారు. తల్లి పడే కష్టాలు వర్ణనాతీతం అని, పిల్లలను మంచి స్థాయికి తీసుకెళ్లాలని తల్లి ఎప్పుడూ తపన పడుతుంటుందని అన్నారు. తల్లి విలువ తెలియాలని నా పిల్లలను కూడా ఈ కార్యక్రమానికి తీసుకువచ్చాను అని పేర్కొన్నారు.

# పేద ముస్లీం విద్యార్థులకు శుభవార్త

- కార్పొరేట్ కళాశాలలో ఉచితంగా ఇంటర్ విద్య
- ఐఐటీ, జేఈఈ, నీట్, ఎంసెట్‌లో శిక్షణ
- దరఖాస్తులకు రేపే తుది గడువు
- రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్

అమరావతి(చైతన్యరథం): ఇంటర్ చదవబోయే పేద ముస్లీం విద్యార్థులకు కూటమి ప్రభుత్వం శుభవార్త చెప్పింది. వారికి కార్పొరేట్ కళాశాలల్లో ఉచితంగా ఇంటర్మీడియట్ విద్య అందించనుంది. ఉచిత హాస్టల్, భోజనం, పాఠ్యపుస్తకాలు, బోధనతోపాటు IIT-JEE, NEET, EMCETలకు ప్రత్యేక కోచింగ్ ఇవ్వనుంది.

తెల్లకార్డు కలిగి స్టేట్ బోర్డులో 450 మార్కులు, సీబీఎస్ఈలో 75శాతం కంటే ఎక్కువ వచ్చిన విద్యార్థులకు అవకాశం ఉంటుంది. ప్రవేశ పరీక్ష ద్వారా పేద ముస్లీం విద్యార్థులను ఎంపిక చేయనున్నారు. ఈనెల 12వ తేదీనే ప్రవేశ పరీక్ష దరఖాస్తుకు చివరి తేదీ. సంక్షేమ ప్రదాత చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ఇచ్చిన అవకాశాన్ని వినియోగించుకోవాలని రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ కోరారు. మైనార్టీల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందనే దానికి ఇదొక ఉదాహరణ అని పేర్కొన్నారు.

చైతన్యరథం

## నాడు పీకలు కోసి...

# నేడు నీతులు మాట్లాడతారా!

- అప్పుల కోసం ప్రభుత్వ ఆస్తులనే తాకట్టుపెట్టిన నీచ చరిత్ర జగన్‌ది
- వైసీపీ నేతలపై మంత్రి కొల్లు రవీంద్ర ఫైర్

మంగళగిరి (చైతన్యరథం): 'వైసీపీ నేతలు నాడు పీకలు కోసి.. నేడు నీతులు మాట్లాడుతున్నారని మంత్రి కొల్లు రవీంద్ర ధ్వజమెత్తారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వైసీపీ నేతల ఉత్తర కుమార ప్రగల్భాలు చూసి ప్రజలు నవ్వుకుంటున్నారన్నారు. నిన్న ఒక స్వయం ప్రకటిత మేథావి.. ఏదో ఒక మీటింగుకి వెళ్లి మైకు అందుకున్నదే తడవుగా రాష్ట్రంలో 17 మెడికల్ కాలేజీలు కట్టేశామని ప్రగల్భాలు పోయాడన్నారు.

'ఆ మేథావి మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వ మెడికల్ కాలేజీలు కట్టింది మేమే. మేము లేకపోతే రాష్ట్రంలో మెడికల్ కాలేజీలే ఉండేవి కావేమో అంటూ మాట్లాడడం చూస్తే ఆశ్చర్యం వేసింది. రాష్ట్రంలో ప్రభుత్వ మెడికల్ కాలేజీల నిర్మాణానికి శ్రీకారం చుట్టింది అన్న ఎన్టీఆర్. తొలి ప్రభుత్వ మెడికల్ కాలేజీని కట్టించి అందులో పేద విద్యార్థులకు మెడికల్ విద్య అందించింది ఎన్టీఆర్.తర్వాత ఉమ్మడి రాష్ట్రంలో సుమారు 22 మెడికల్ కాలేజీలను కట్టించిన ఘనత చంద్రబాబుది. తిరుపతిలో బర్డ్, టాటా కేన్సర్ ఇనిస్టిట్యూట్ లాంటి ఎన్నో సంస్థలకు శ్రీకారం చుట్టింది చంద్రబాబు గారే. ప్రతిష్టాత్మక ఎయిమ్స్ సంస్థను ఏపీలో ఏర్పాటుచేసి రోజూ వేలాది మంది పేదలకు నాణ్యమైన వైద్యం అందేలా చేసిన ఘనత కూడా చంద్రబాబుదే. అలాంటి ప్రఖ్యాత సంస్థకు కనీసం తాగునీరు కూడా ఇవ్వకుండా ఐదేళ్లు హింసించిన నీచ చరిత్ర జగన్ రెడ్డిది. ఈ వైసీపీ నాయకులది కాదా? 2024లో కూటమి ప్రభుత్వంఏర్పాటైన వెంటనే ఎయిమ్స్‌కు పైపులైన్ ఏర్పాటుచేసి కృష్ణానది నుంచి నీటి సరఫరా చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిది. చంద్రబాబునాయుడుది. అప్పుడెప్పుడో అన్నగారు కట్టించిన హెల్త్ యూనివర్శిటీకి పేరు మార్చుకోవడం తప్ప జగన్ ఉద్ధరించిందేంటి? కూటమి అధికారంలోకి రాగానే రాష్ట్రంలోని ప్రతి మెడికల్ కాలేజీని పూర్తి చేయాలి, పేదలకు మెరుగైన వైద్యం, పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించే లక్ష్యంతో పీపీపీ పద్ధతిలో మెడికల్ కాలేజీలు నిర్మిస్తున్నాం. అయినా పీపీపీ అంటే ఏంటో వైసీపీ మట్టి బుర్రలకు అర్థం కాదు. 17 మెడికల్ కాలేజీల నిర్మాణానికి రూ.8,480 కోట్లు అవసరమైతే.. కేంద్రం ఇచ్చిన నిధులు తప్ప రాష్ట్రం నుంచి రూపాయి కూడా జగన్ రెడ్డి ఖర్చు చేయలేద'న్నారు.

### జగన్‌రెడ్డి దుర్మార్గుడు

'ప్రైవేటుపరం చేసేస్తున్నారని వాగుతున్న వైసీపీ నేతలు.. మేనేజ్‌మెంట్ కోటా, సెల్ఫ్ ఫైనాన్స్, ఎన్‌ఆర్‌ఐ కోటా ప్రకటించిన దుర్మార్గుడు జగన్‌రెడ్డి కాదా? 107, 108, 133 జీవోలు తీసుకొచ్చిందెవరు? ఆ జీవోల ద్వారా 35శాతం సీట్లు సెల్ఫ్ ఫైనాన్స్,15శాతం సీట్లు ఎన్‌ఆర్‌ఐ ప్రకటించి... సెల్ఫ్ ఫైనాన్స్ సీటుకు రూ.12 లక్షలు, ఎన్‌ఆర్‌ఐ సీటుకు రూ.20 లక్షలు ఫీజు పెట్టారు. ప్రభుత్వ భాగస్వామ్యంలో నిర్మాణాలు చేపడితే పనులు జాప్యమవుతాయని గుర్తించి ప్రపంచం మొత్తం మెచ్చే పీపీపీ విధానాన్ని ఎంచుకోవడం జరిగింది. పీపీపీ విధానంలో రెండు సంవత్సరాల్లోనే కాలేజీ నిర్మాణాలు పూర్తి చేసి సుమారు 2500 కొత్త ఎంబీబీఎస్ సీట్లు అందుబాటులోకి తీసుకురావడమే కూటమి లక్ష్యంగా పెట్టుకున్నాం. పీపీపీ ఆసుపత్రుల్లో 70% పడకలు ఎన్టీఆర్ వైద్య సేవ, ఆయుష్మాన్ భారత్ లబ్దిదారులకు కేటాయిస్తారు. దీని ద్వారా పేదలకు మెరుగైన ఉచిత వైద్యం అందుతుంద'న్నారు.

### విద్యా రంగాన్నీ దిగజార్చారు

'అందరూ చదువుకోవాలి... అందరూ ఎదగాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం పని చేసింది. 2014-19 మధ్య విద్య రంగంలో తీసుకొచ్చిన సంస్కరణల ఫలితంగా విద్యా ప్రమాణాల్లో ఏపీ మూడో స్థానానికి చేరింది. జగన్‌రెడ్డి నిర్వాకంతో 2019-24 మధ్య ఏకంగా 19వ స్థానానికి పడిపోయింది. విద్యా రంగాన్ని ఉద్ధరించేశాం.. ఎన్నో సంస్కరణలు తెచ్చేశామంటూ మాట్లాడుతున్న వైసీపీ స్వయం ప్రకటిత మేథావులను ప్రశ్నిస్తున్నా... గత ఐదేళ్లలో ఎన్ని డీఎస్సీలు ఇచ్చారు? ఎంత మంది ఉపాధ్యాయుల్ని కొత్తగా నియమించారు? విద్యా ప్రమాణాల్లో 2014-19 మధ్య 3వ స్థానంలో ఉన్న ఏపీ 2024 నాటికి 19వ స్థానానికి ఎందుకు పడిపోయింది. లక్షలాది మంది విద్యార్థులు స్కూల్ విద్యకు ఎందుకు దూరమయ్యారు? ఎయిడెడ్ స్కూళ్ల ఆస్తుల్ని కబ్జా చేయడం కోసం ఎయిడెడ్ వ్యవస్థను నాశనం చేయడం వాస్తవం కాదా? జగన్‌రెడ్డి హయాంలో పదో తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణత శాతం ఏకంగా 62శాతానికి పడిపోతే.. కూటమి ప్రభుత్వం రెండేళ్లలోనే 85శాతానికి పెంచిన ఘనత నారా లోకేష్‌ది. ప్రతి తల్లిదండ్రికీ పిల్లల చదువు, వారి ఆలోచనలు, విద్య ప్రమాణాలు తెలియజేసే లక్ష్యంతో మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ నిర్వహణతో గిన్నిస్ రికార్డు సాధించాం. అధికారంలోకి రాగానే ఇచ్చిన హామీ మేరకు 16వేల ఉపాధ్యాయ పోస్టుల్ని భర్తీ చేశాం. ప్రభుత్వ స్కూళ్ల రూపురేఖలు మార్చేస్తామని ప్రగల్భాలు పలికిన జగన్‌రెడ్డి.. లక్షల మంది విద్యార్థులను చదువుకు దూరం చేశారని ఏకంగా నీతి ఆయోగ్ పేర్కొంది. జగన్ రెడ్డి పాలనలో విద్యార్థులు అంకెలు, అక్షరాలను కూడా గుర్తించలేని స్థితికి దిగజారిపోయారని అసర్ సంస్థ బట్టబయలు చేసింది.



ఐదేళ్లలో ఒక్క డీఎస్సీ నిర్వహించలేదు. ఒక్క టీచర్‌కు శిక్షణ ఇవ్వలేదు. కానీ సీబీఎస్‌ఈ, ఐబీ అంటూ అడ్డగోలు ప్రచారాలు చేసి విద్యార్థుల జీవితాలతో ఆడుకున్నారు. జీవో నెం.117 తీసుకొచ్చి హేతుబద్ధీకరణ పేరుతో వేలాది స్కూళ్లను మూసివేయడం, విలీనంచేయడం వంటి నిర్ణయాలతో గ్రామీణ ప్రాంతాల్లోని పిల్లలకు చదువుని దూరం చేశారు. చివరికి నాడు- నేడు పేరుతో స్కూల్ బిల్డింగులకు కూడా వైసీపీ రంగులు వేసుకుని వేల కోట్లు దిగమింగారు. ఉపాధ్యాయుల్ని మద్యం షాపుల ముందు కాపలా పెట్టారు. ఇలా విద్య రంగాన్ని అన్ని రకాలుగా నాశనం చేసి.. ప్రజలు నవ్వుకుంటారనే కనీస ఇంగితం కూడా లేకుండా నీతులు మాట్లాడుతున్నారు.'

### ప్రభుత్వ ఆస్తులను తాకట్టుపెట్టిన చరిత్ర జగన్‌ది

'పీపీపీ పేరుతో ప్రభుత్వ ఆస్తుల్ని ప్రైవేటుకు దోచిపెట్టేస్తున్నారంటూ వైసీపీ నేతలు మాట్లాడ్డం విడ్డూరం. ప్రభుత్వ ఆస్తుల్ని, ప్రభుత్వ సంస్థల్ని తాకట్టు పెట్టిన దుర్మార్గమైన చరిత్ర జగన్‌రెడ్డిది. తాగుబోతు. ఇంట్లోని వస్తువుల్ని తాకట్టు పెట్టి.. ఆ పూట మద్యం కొనుక్కుని తాగితే.. తాగుబోతుల్ని కూడా తాకట్టు పెట్టి అప్పులు తెచ్చుకున్న ఘనత జగన్ రెడ్డిది. గంగవరం పోర్టును అదానీకి కట్టబెట్టారు, కాకినాడ పోర్టును విజయసాయిరెడ్డి అల్లుడికి చెందిన అరబిందోకు కట్టబెట్టారు. కృష్ణపట్నం పోర్టు ప్రైవేటుపరం చేశారు. అమరావతిలో రాజధాని అభివృద్ధి కోసం రైతులు ఇచ్చిన భూముల్లో 480 ఎకరాలను తాకట్టు పెట్టి రూ.3 వేల కోట్లు అప్పు చేశారు. విశాఖ కలెక్టరేట్ భవనం సహా.. 100కి పైగా ప్రభుత్వ కార్యాలయాలను, ఆస్తుల్ని తాకట్టు పెట్టారు. విశాఖలో సర్క్యూట్ గెస్ట్‌హౌస్, తహసీల్దారు కార్యాలయం, ఆర్ అండ్‌బీ క్వార్టర్స్, ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీ, ప్రభుత్వ ఐటీఐ కాలేజీ, రైతు బజార్, పోలీస్ క్వార్టర్స్... చివరికి కలెక్టరేట్ సహా 13 కీలకమైన ఆస్తుల్ని తాకట్టు పెట్టి రూ.1,600 కోట్లు అప్పుగా తెచ్చుకున్నాడు. జగన్ రెడ్డి చేసిన ఈ నిర్వాకాలను ప్రజాధనం నాశనం చేయడం అంటారు. ప్రభుత్వ ఆస్తుల్ని ధారాదత్తం చేయడం అంటారని వైసీపీలోని స్వయం ప్రకటిత మేథావులు తెలుసుకుంటే మంచిది. వ్యవస్థల విధ్వంసం తప్ప ఉద్ధరించిందేంటి? ఐదేళ్ల వైసీపీ పాలనలో రాష్ట్రానికి చేసిన మంచి ఒక్కటంటే ఒక్కటి చెప్పగలరా? అధికారంలోకి వచ్చీ రాగానే ప్రజా వేదికను కూల్చి ప్రజల సొమ్మును నేలమట్టం చేశారు. ప్రజల రాజధాని అమరావతిపై విషం చిమ్మి మూడు ముక్కలాటతో రాష్ట్ర ప్రతిష్టను మసకబార్చారు. రాష్ట్రానికి వరం లాంటి పోలవరం ప్రాజెక్టును పొరుగు రాష్ట్రంలోని కళ్లల్లో ఆనందం కోసం నాశనం చేశారు.'

### అన్ని వర్గాలపై కక్ష సాధింపు

బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాలపై కక్ష సాధింపులకు తెగబడ్డారు. ప్రశ్నిస్తే కేసులు, ఎదురుతిరిగితే దాడులు, నిలదీస్తే నరికి వేతలతో రాష్ట్రాన్ని అల్లకల్లోలం చేశారు. మాస్కులడిగితే చంపారు. మద్యం నాణ్యత ప్రశ్నిస్తే చంపారు. ఇసుక అక్రమాలను నిలదీస్తే చంపారు. రాజధానికి భూములిచ్చిన రైతులు న్యాయం చేయమని దైవ దర్శనానికి వెళ్తే బూటు కాళ్లతో తన్నించారు. జీవో నెం.2430 తీసుకొచ్చి ప్రభుత్వాన్ని ఎవరూ ప్రశ్నించకూడదంటూ శాసించాలనుకున్నారు. జీవో నెం.217తో మత్స్యకారుల జీవనోపాధి దెబ్బతీసి.. అనుయాయుల జేబులు నింపారు. బడుగు, బలహీన వర్గాల ప్రజలకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించే కార్పొరేషన్లను నిర్వీర్యం చేశారు. నాడు-నేడు పేరుతో రంగులేసుకుని వేల కోట్ల ప్రజాధనాన్ని జేబుల్లో వేసుకున్నారు. మద్య నిషేధం పేరుతో అధికారంలోకి వచ్చి.. కల్తీ మద్యాన్ని ప్రజల నెత్తిన రుద్ది వేల కోట్లు దిగమింగారు. మద్యం ఆదాయాన్ని కూడా తాకట్టు పెట్టి అప్పులు చేసి రాష్ట్రాన్ని దివాళా స్థితికి చేర్చారు. క్విడ్ ప్రోకో-2ను తెరపైకి తీసుకొచ్చి ప్రజల ఆస్తుల్ని, ప్రభుత్వ సంస్థల్ని అనుయాయులకు ధారాదత్తం చేశారు. చివరికి ఆంధ్రుల హక్కు పేరుతో ఉద్యమించి ప్రాణాలు అర్పించి సాధించిన విశాఖ ఉక్కును కూడా అమ్మేయాలని ప్రయత్నించిన నీచుడు జగన్ రెడ్డి. ఆయన నీచమైన ఆలోచనలతో ఏరి కోరి తెచ్చుకుని నియమించుకున్న నాటి సీఎస్ ఎల్వీ సుబ్రహ్మణ్యమే మీ దుర్మార్గాలను బట్టబయలు చేశారు. చిన్నప్పుడు చదువుకున్న శాకాహారిగా మారిపోయిన మొసలి మాదిరిగా వైసీపీ కబుర్లున్నాయి. అడుగడుగునా అరాచకాలు, అకృత్యాలకు పాల్పడి ఇప్పుడు నీతులు చెప్పడం హాస్యాస్పదంగా ఉంది' అని మంత్రి రవీంద్ర అన్నారు.

# ఏపీ వాసులకు హెచ్చరిక

- రానున్న 48 గంటల్లో అల్పపీడనం
- భారీ వర్షాలు, పిడుగులు పడే అవకాశం

అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలో రానున్న నాలుగు రోజుల పాటు వాతావరణం గణనీయంగా మారనుంది. బంగాళాఖాతంలో ఏర్పడనున్న వాతావరణ పరిస్థితుల దృష్ట్యా కోస్తాంధ్ర, రాయలసీమ ప్రాంతాల్లో విస్తారంగా వర్షాలు కురిసే అవకాశం ఉందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ హెచ్చరించింది. బిహార్ నుంచి జార్ఖండ్, ఒడిశా మీదుగా కోస్తాంధ్ర తీరం వరకు ఒక ద్రోణి కొనసాగుతోంది.



దీనికితోడు శ్రీలంక పరిసర ప్రాంతాల్లో ఉపరితల ఆవర్తనం విస్తరించి ఉంది.వీటి ప్రభావంతో రానున్న 48 గంటల్లో నైరుతి బంగాళాఖాతంలో ఒకఅల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ తెలిపారు.

కోస్తాంధ్రలో గురువారం వరకు పిడుగులతో కూడిన విస్తారమైన వర్షాలుకురిసే అవకాశం ఉంది. రాయలసీమలో మంగళవారం వరకు వర్షాలు కురిసే అవకాశం ఉంది.వర్షం కురిసే సమయంలో గంటకు 30 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురు గాలులు వీస్తాయని అధికారులు పేర్కొన్నారు.

వాతావరణం అనుకూలించని పక్షంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. ఉరుములు, మెరుపులు వచ్చే సమయంలో బహిరంగ ప్రదేశాల్లో ఉండకూడదు. పాత భవనాలు, భారీ హోర్డింగ్‌ల కింద నిలబడటం ప్రమాదకరం. ఉరుములతో కూడిన వర్షం పడేటప్పుడు రైతులు, కూలీలు, పశువుల కాపరులు పొలాల్లోని చెట్ల కిందకు వెళ్లకూడదు. ఇది పిడుగులు పడే ప్రమాదాన్ని పెంచుతుంది. సాగు పనుల్లో ఉన్న రైతులు వాతావరణ హెచ్చరికలను గమనించి తగిన జాగ్రత్తలు తీసుకోవాలి.

## మర్రిపాడు జాతీయ రహదారిపై ఘోర ప్రమాదం

**8 మంది క్షతగాత్రులను కాపాడిన 108 సిబ్బంది**

మర్రిపాడు (చైతన్యరథం): నెల్లూరు జిల్లా మర్రిపాడు మండలం చుంచులూరు సమీపంలో జాతీయ రహదారి 565పై జరిగిన ప్రమాదంలో ఎనిమిది మంది తీవ్రంగా గాయపడ్డారు.



సమాచారం అందిన వెంటనే మర్రిపాడు 108 అంబులెన్స్ ఈఎంటీ ఫణికుమార్, పైలెట్ మస్తాన్ హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్నారు. క్షతగాత్రులకు అంబులెన్స్‌లోనే అత్యవసర ప్రథమ చికిత్స అందించి ప్రాణాలను కాపాడారు. అనంతరం వారిని మెరుగైన వైద్యం కోసం ఆసుపత్రికి తరలించారు. సకాలంలో స్పందించి ఎనిమిది మంది ప్రాణాలను కాపాడిన 108 సిబ్బందిపై మర్రిపాడు మండల ప్రజలు ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు.

CALL 108 EMERGENCY • MEDICAL • POLICE • FIRE



# ముఖ్యమంత్రి చంద్రబాబు హయాంలోనే పురాతన ఆలయాలకు భద్రత



నెల్లూరు (చైతన్యరథం): శ్రీ తల్పగిరి రంగనాథస్వామి దేవస్థానం పురాతనమైన, పవిత్రమైన ఆలయమని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి వ్యాఖ్యానించారు. జగన్ మోహన్ రెడ్డి హయాంలో దేవాలయాలకు భద్రత కొరవడిందని.. విధ్వంసాలు సృష్టించారని ధ్వజమెత్తారు. ఈరోజు (ఆదివారం) నెల్లూరులోని శ్రీ తల్పగిరి రంగనాథస్వామి ఆలయ నూతన కమిటీ ప్రమాణస్వీకారం జరిగింది. ఈ కార్యక్రమానికి మంత్రులు ఆనం రామనారాయణ రెడ్డి, నారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి ఆనం మాట్లాడారు. వైసీపీ హయాంలో సనాతన ఆచార వ్యవహారాలను, ధర్మాలను అపహాస్యం చేశారని మంత్రి ఆనం ఆగ్రహించారు. భక్తులు ఆలయాలకు వెళ్లటమే మానేసేలా చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో తిరిగి ఆధ్యాత్మిక శోభ తీసుకురావాలని సీఎం చంద్రబాబు సంకల్పించారని అన్నారు. 700 ఆలయాలను రూ.823 కోట్లతో పునరుద్ధరిస్తున్నామని చెప్పుకొచ్చారు. రూ.750 కోట్లతో రాష్ట్రంలో ఐదువేల భజన మందిరాల నిర్మాణానికి సీఎం చంద్రబాబు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారని తెలిపారు. రూ.113 కోట్లతో 617 భజన మందిరాల నిర్మాణ పనులు జరుగుతున్నాయని ఆనం రామనారాయణ రెడ్డి వెల్లడించారు. మంత్రి డాక్టర్ నారాయణ మాట్లాడుతూ నెల్లూరు సిటీలోని ఐదు ఆలయాల అభివృద్ధికి రూ.25 కోట్ల నిధులను ప్రభుత్వం కేటాయించిందని మంత్రి నారాయణ తెలిపారు. వైసీపీ హయాంలో దేవాలయాల వ్యవస్థను సర్వనాశనం చేశారని ధ్వజమెత్తారు. రూ.10 వేలు ఆలయాలకు ధూప, దీప నైవేద్యాలకు నిధులు కేటాయించిన ఘనత సీఎం చంద్రబాబుది అని వ్యాఖ్యానించారు. గోదావరి పుష్కరాలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తామని మంత్రి నారాయణ పేర్కొన్నారు.



# కోర్కెలు తీర్చే ఆంజనేయుడు

## ఘనంగా ప్రారంభమైన మద్ది ఆంజనేయస్వామి ఆలయంలో హనుమజ్జయంతి వేడుకలు

జంగారెడ్డిగూడెం (చైతన్యరథం): గుర్వాయిగూడెం మద్ది ఆంజనేయస్వామి ఆలయంలో 16వ తేదీ వరకు హనుమజ్జయంతి వేడుకలను నిర్వహిస్తారు. ప్రత్యేక పూజలు, హోమాలు, దీక్షలతో ఆలయం కళకళలాడుతుంది. ప్రతీ ఏటా జరిగే వేడుకల్లో రాష్ట్ర నలుమూలల నుంచి వేలాది మంది భక్తులు తరలివచ్చి స్వామిని దర్శించుకుంటారు. విద్యుత్ అలంకరణలతో ఆలయం సుందరీకరణంగా ఉంది. ఆదివారం ఉదయం స్వామికి ప్రభాత సేవ, తోమాల సేవ, గోపూజ, పుణ్యాహవచనం, దీక్షాధారణ, పంచామృతాభిషే కాల అనంతరం స్వామివారి నిజరూప దర్శనం ఉంటుంది. సాయంత్రం అగ్నిప్రతిష్టాపన, హో మాలు, ధ్వజారోహణ పూజలు. 11న స్వామికి విశేష లక్ష తమలపాకుల పూజ, 12న హను మద్ జయంతి, సామూహిక హనుమద్ హో మాలు. 13న సువర్చలా హనుమద్ కల్యాణం. సాయంత్రం స్వామివారి గ్రామోత్సవం. 14న వేంకటేశ్వరస్వామి కల్యాణమహోత్సవం. 15న సామూహిక హనుమద్ వ్రతాలు, సాయంత్రం మహాశాంతి హోమం. 16వ తేదీ సాయంత్రం ఆలయ పుష్కరిణిలో తెప్పోత్సవం నిర్వహ స్తామని ఆలయ ఈవో చందన తెలిపారు. మద్ది ఆంజనేయస్వామి క్షేత్రం గుర్వాయిగూడెంలో ఎర్రకాలువ ఒడ్డున తెల్లమద్ది చెట్టు తొరలో స్వయంభూఃగా వెలసి భక్తకోటి చేత పూజలందుకుంటున్నారు. దేశంలోనే ప్రముఖ హనుమత్ క్షేత్రాల్లో ఒకటిగా పేరొంది నిత్యం వేలాది మంది భక్తుల రాకతో కళకళలాడుతుంది. ఈ పవిత్ర స్థలానికి కొన్ని వందల ఏళ్లనాటి చరిత్ర యుగాల నాటి పూర్వగా?థలు ఉన్నాయని పురాణాలు బట్టి తెలుస్తుంది. మద్ది ఆంజనేయస్వామిని దర్శించుకుని మనస్ఫూర్తిగా కోరుకుంటే అవి వెంటనే తీరుతాయని భక్తుల నమ్మకం. ప్రధానంగా వివాహంకాని వారు స్వామివారి సన్నిధిలో ఏడు మంగళవారాలు 108 ప్రదక్షిణలు ఆలయం చుట్టూ చేసినచో వివాహం జరుగుతుందని నమ్మకం. కుటుంబ సమస్యలు, ఆర్థిక ఇబ్బందులున్న వారు ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేస్తే తొలగిపోతాయని నమ్మకం.

# మంత్రి అచ్చెన్నాయుడు పర్యటన

## రూ.54 లక్షలతో తహసీల్దార్ కార్యాలయ పునరుద్ధరణ పనులకు శంకుస్థాపన

కోటబొమ్మాళి (చైతన్యరథం): టెక్కలి నియోజకవర్గం కోటబొమ్మాళి మండలంలో గౌరవ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పర్యటించారు. ఈ సందర్భంగా కోటబొమ్మాళి తహసీల్దార్ కార్యాలయం పునరుద్ధరణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. రూ.54 లక్షల వ్యయంతో చేపట్టనున్న ఈ అభివృద్ధి పనుల ద్వారా కార్యాలయ భవనాన్ని ఆధునిక సౌకర్యాలతో అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు.

ప్రజలకు మెరుగైన పరిపాలనా సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. తహసీల్దార్ కార్యాలయానికి వచ్చే ప్రజలు ఇబ్బందులు లేకుండా సేవలు పొందేలా భవనాన్ని సకల సౌకర్యాలతో తీర్చిదిద్దనున్నట్లు చెప్పారు. ప్రభుత్వ కార్యాలయాల ఆధునీకరణకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని వెల్లడించారు. అభివృద్ధి పనులు నాణ్యతతో, నిర్దేశిత గడువులో పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు మంత్రి ఆదేశాలు జారీ చేశారు. ప్రజలకు వేగవంతమైన సేవలు అందించడంలో అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. టెక్కలి ఆర్డీవో కృష్ణమూర్తి, పీఏసీఎస్ మాజీ అధ్యక్షులు కింజరాపు హరివర ప్రసాద్ గారు, అధికారులు, తెలుగు దేశం పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





బెంగుళూర్ క్షత్రియపరిషత్ బెంగుళూర్‌లో ఏర్పాటుచేసిన ఆత్మీయ కలయిక కార్యక్రమంలో ఎమ్మెల్యే అతిథి గజపతిరాజు పాల్గొన్నారు.

# మాడు చురు మంటోంది....!

భానుడి భగభగలతో ఏలూరు జిల్లా అల్లాడింది. ఎండ తీవ్రత రోజురోజుకీ పెరుగు తుండటంతో ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు. జిల్లాలో శనివారం 39 నుంచి 40 డిగ్రీల సెంటీగ్రేడ్ వరకు ఉష్ణోగ్రతలు నమోద య్యాయి. ప్రజలు ఉక్కబోతను తట్టుకోలేక తీవ్ర అసౌకర్యానికి లోనవుతున్నారు. ఉదయం 8 గంటల నుంచే భానుడి తీవ్రత మొదలవు తోంది. ఉదయం 10 గంటల సమయానికే రహదారుల పైన ప్రయాణించడం కష్టతరంగా తయారవుతోంది. రాబోయే రోజుల్లో ఎండల తీవ్రత మరింత ఎక్కువగా ఉంటుందని వాతా వరణ శాఖ చెబుతోంది. జిల్లాలోని పలు ప్రాం తాల్లో విభిన్న వాతావరణం నెలకొని ఉంది. ఉదయం ఎండ తీవ్రత తారస్థాయిలో ఉన్న ప్రాంతాల్లో ఎల్‌నినో ప్రభావంతో ఈదురు గాలులతో కూడిన వర్షాలు కురుస్తున్నాయి. శనివారం ఏలూరులో ఎండ తీవ్రత కారణంగా రహదారులు నిర్మానుష్యంగా మారాయి. ఫైర్ స్టేషన్ సెంటర్‌తో పాటు ప్రధాన కూడళ్లు ఖాళీగా కనిపించాయి. గత నాలుగు రోజులుగా ఎండల తీవ్రత కారణంగా విద్యుత్ వినియోగం కూడా గణనీయంగా పెరుగుతోందని విద్యుత్ శాఖ వర్గాలు తెలిపాయి.



# ప్రజా సమస్యల పరిష్కారం కోసం చిత్తశుద్ధితో పని చేయాలి

## అధికారులకు చిలకలూరిపేట ఎమ్మెల్యే శాసనసభ్యుడు ప్రత్తిపాటి పుల్లారావు ఆదేశం



చిలకలూరిపేట (చైతన్యరథం): ప్రజలు, నాయకులు అడుగుతున్నారు.. అభివృద్ధి పనులు చేసేస్తున్నాం.. మన పని అయిపోయిందంటే కుదరదని, చేసే పనులు ప్రజలకు ఎంతమేర ఉపయోగపడుతున్నాయి.. వాటి వల్ల వారి సమస్యలు తీరాయా లేదా.. వారి సంతృప్తి స్థాయి పెరిగిందా లేదా అనే అంశాలపై కూడా యంత్రాంగం ప్రత్యేక దృష్టి పెట్టాలని శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ఆదేశించారు. ఆదివారం ఉదయం ఆయన పట్టణంలో జరుగుతున్న పలు అభివృద్ధి పనుల్ని స్వయంగా పరిశీలించారు. నూతనంగా నిర్మిస్తున్న చేపల మార్కెట్ ను పరిశీలించి, ఎప్పటిలోగా పూర్తిచేస్తారని గుత్తేదారుని ప్రశ్నించారు. నాణ్యతలో తేడా వస్తే చర్యలుంటాయని స్పష్టం చేశారు. మార్కెల్ నిర్మించి దుకాణాలు కేటాయించాక, మాంసం విక్రయదారులెవరూ రోడ్లపై అమ్మకాలు జరపడానికి వీల్లేదని ప్రత్తిపాటి సూచించారు. అధికారులు, నాయకులతో కలిసి క్షేత్రస్థాయికి వెళ్లిన ప్రత్తిపాటి. ఎక్కడికక్కడ ప్రజలతో మాట్లాడి, ప్రభుత్వం చేస్తున్న పనులు. అధికారులు, సిబ్బంది వ్యవహారశైలిపై ఆరాతీశారు. తాము కోరిన విధంగా రోడ్లు, డ్రైనేజ్ లనిర్మాణం చేపట్టడం లేదని, తాగునీటి సరఫరాలో ఇబ్బందులున్నాయన్న ప్రజా ఫిర్యాదులపై ప్రత్తిపాటి, యంత్రాంగంపై అసహనం వ్యక్తంచేశారు. ప్రజలు అడిగారు..చేసేశాం.. పని అయిపోయిందనే నిర్లిప్త ధోరణిని ప్రతి ఒక్కరూ వీడాలన్నారు. నిత్యం ఎక్కడ ఏం పనులు జరుగుతున్నాయి.. నిర్దేశించిన ప్రమాణాలు, లక్ష్యాలకు అనుగుణంగా, ప్రజలకు ఇబ్బంది లేకుండా జరుగుతున్నాయా లేదా అని పరిశీలించాలన్నారు. క్షేత్రస్థాయి పర్యటన అనంతరం ప్రత్తిపాటి క్యాంపు కార్యాలయంలో పట్టణాభివృద్ధిపై అన్నివిభాగాల అధికారులతో సమీక్ష నిర్వహించారు. కళా మందిర్ కూడలిలోని ఆక్రమణలపై వచ్చిన ఫిర్యాదులపై స్పందించిన ప్రత్తిపాటి.. తక్షణమే అక్కడి ఆక్రమణలు తొలగించి, మున్సిపాలిటీ పరిధిలో దుకాణ సముదాయం నిర్మించాలన్నారు. ఆ దుకాణాల్ని స్థానికులకే కేటాయించి, సజావుగా వ్యాపారాలు చేసుకునేలా చూడాలన్నారు. ఏలూరు డొంకలోని వాటర్ ట్యాంకును పరిశీలించిన ప్రత్తిపాటి.. వెంటనే దాని చుట్టూఉన్న కంపచెట్లు, చెత్తచెదారం తొలగించి బాగుచేయాలన్నారు. పరిసరాల్లో ఒక మంచి పార్కు నిర్మించాలని, అవసరమైతే పట్టణవాసులకోసం ప్రత్యేక వాకింగ్ ట్రాక్ కూడా ఏర్పాటు చేయాలన్నారు. పిల్లలు ఆడుకోవడానికి అవసరమైన క్రీడాపరికరాలు, సామగ్రిని కూడా అక్కడ అందుబాటులో ఉంచాలని ప్రత్తిపాటి సూచించారు. రాత్రి వేళల్లో వాటర్ ట్యాంకు పరిసరాల్లో పోలీస్ నిఘా పెంచాలని, ఆకతాయిలు.. మందుబాబులు ఆ పరిసరాల్లో కనిపించకుండా చూడాలన్నారు. పట్ణణంలోని మూడు ప్రధాన మతాల శ్మశానవాటికల అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ప్రత్తిపాటి అధికారుల్ని ఆదేశించారు. గతంలో టీడీపీ ప్రభుత్వంలో చేప్టటిన స్వర్గపురి తరహాలోనే అన్ని శ్మశానవాటికల్ని పూర్తిస్థాయిలో అధునికీరించాలని, సకల హంగులతో మినీ ఉద్యానవనాల్లా ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అందుకోసం కేస్ స్టడీగా తెనాలి, గుంటూరు, విజయవాడల్లో అత్యాధునికంగా నిర్మించిన శ్మశానవాటికల్ని పరిశీలించి, తదనుగుణంగా పట్టణంలోని బరియల్ గ్రౌండ్స్‌ను అభివృద్ధి చేయాలన్నారు. పట్టణ సమీపంలోని 52 ఎకరాల టిడ్కో సముదాయం నుంచి వాటర్ ట్యాంకు మార్గంలో కల 12 ఎకరాల ప్రభుత్వ భూమిలో 5 ఎకరాలను మినీ స్టేడియం నిర్మాణానికి కేటాయించాలని ప్రత్తిపాటి అధికారుల్ని ఆదేశించారు. అందుకు అవసరమైన నిధుల్ని ప్రభుత్వం నుంచి తీసుకొచ్చేలా మున్సిపల్ కమిషనర్ ప్రత్యేక చొరవ చూపాలని ప్రత్తిపాటి సూచించారు. స్టేడియం నిర్మాణానికి సమాంతరంగా గతంలో ఆలోచన చేసిన ఆడిటోరియం నిర్మాణంపై కూడా యంత్రాంగం దృష్టి పెట్టాలన్నారు. అదే విధంగా పట్టణ ప్రధాన కూడళ్లు, ప్రధాన మార్గాల్లో ఎన్టీఆర్, చంద్రబాబు, లోకేశ్ ల పేర్లతో తెలుగు సంస్కృతీ సంప్రదయాల్ని ప్రతిబింబించేలా స్వాగత ద్వారాల నిర్మాణం చేపట్టాలని, ఇందుకు అవసరమైన నిధుల్ని కూడా ప్రభుత్వం నుంచి రాబట్టాలని ప్రత్తిపాటి సూచించారు. కెల్లంపల్లి వారి చెరువు, ఏలూరు డొంక నుంచి మానుకొండవారి పాలెం మార్గంలో డంప్ యార్డ్ పక్కనున్న మరో పెద్దచెరువును బాగుచేయాలని, పిచ్చిమొక్కలు తొలగించి, చెరువు కట్టల్ని పటిష్టపరిచి, వాటిపై వాకింగ్ ట్రాక్ లు నిర్మించాలని, సుందరీకరణకు అవసరమైన మంచి మొక్కలు నాటాలని ప్రత్తిపాటి ఆదేశించారు. అవకాశం ఉన్న చోట పట్టణంలోని ప్రధాన రోడ్ల మధ్యలో, రోడ్లకు ఇరువైపులా పచ్చదనం పెంచాలని, మొక్కల సంరక్షణ బాధ్యతను, ప్రజలు, ముఖ్యంగా వ్యాపారులకు అప్పగించాలని ప్రత్తిపాటి సూచించారు. పచ్చదనం.. పర్యావరణంలో భాగస్వాములయ్యే వారికి ప్రభుత్వరాయితీలు, ప్రోత్సాహకాలు అందించే ఆలోచన చేయాలన్నారు. పట్టణంలో ఎక్కడా ఓపెన్ డ్రైన్లు లేకుండా చూడాలని, మురుగునీరు, వర్షపు నీరు, బురద, చెత్త, ఇతర వ్యర్థాలు రోడ్లపై కనిపించడానికి వీల్లేదని, అపరిశుభ్రత, దుర్వాసనకు తావులేకుండా యంత్రాంగం ప్రతి వీధి, రోడ్డుపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. స్వచ్ఛాంధ్ర–స్వర్ణాంధ్ర లక్ష్యసాధనలో చిలకలూరిపేట పట్టణం రాష్ట్రంలోనే ఉన్నతస్థానంలో ఉండాలని ప్రత్తిపాటి సూచించారు. మురికివాడల్లో అవసరమైన చోట, ప్రజలు కోరినచోట మాత్రమే సీసీ రోడ్లు, డ్రైన్ల నిర్మాణం చేపట్టాలన్నారు. ప్రజల సంతృప్తిస్థాయి పెరిగేలా అభివృద్ధి ఉండాలి కానీ, ఏదో మొక్కుబడిగా ... వారు అడిగారు చేస్తున్నాం అన్నట్లు వ్యవహరిస్తే కుదరదని ప్రత్తిపాటి తేల్చిచెప్పారు. మెయిన్ రోడ్ నుంచి క్యాంపు కార్యాలయం వెళ్లే మార్గంలో ఇప్పుడున్న సీసీ రోడ్డు, డ్రైన్ల ఎత్తు పెంచి, పునర్నిర్మించాలని, అవసరమైతే ఆ రోడ్డును బీ.వో.టీ పద్ధతిలో గుత్తేదారులకు అప్పగించాలని ప్రత్తిపాటి మున్సిపల్ కమిషనర్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో టిడిపి సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరిముల్లా, మున్సిపల్ మాజీ చైర్మన్ షేక్ రఫాని, పట్టణ ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, మున్సిపల్ కమిషనర్ పతి శ్రీహరి, డిఇ అబ్దుల్ రహీమ్, టీడీపీ నాయకులు, మురకొండ మల్లిబాబు, బేరింగ్ మౌలాలి, అమరా రమాదేవి, అబ్దుల్లా, టీడీపీ నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# దర్శి సబ్ డివిజన్ లో మరో సర్కిల్ ఏర్పాటు చేయండి

## హోంమంత్రిని కోరిన దర్శి టీడీపీ ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి



దర్శి (చైతన్యరథం): విజయవాడలోని హోంమత్రి వంగలపూడి అనితను ఆమె క్యాంప్ కార్యాలయంలో ఆదివారం దర్శి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా దర్శి నియోజకవర్గంలో శాంతిభద్రతలు 23 నెలల కూటమిపాలనలో ప్రశాంతమైన దర్శిని చూడగలుగుతున్నామని ఆనందం వ్యక్తం చేశారు. పోలీస్ శాఖ పరంగా పటిష్టమైన శాంతి భద్రతల పరిరక్షణలో ప్రజలకు రక్షణగా నిలుస్తున్నారని ఆమె అభిప్రాయపడ్డారు. దర్శి నియోజకవర్గంలో ఐదు మండలాలు, టౌను రెండు లక్షల మంది జనాభా ఉన్నారని ఇందుకు సరిపడా మరో సర్కిల్ కార్యాలయం అవసరమని ఆమె వివరించారు. గతంలో ఎర్రగొండపాలెం సర్కిల్లో దొనకొండ ఉండేదని జిల్లాల విభజనలో దొనకొండ కూడా దర్శి సర్కిల్లో కలిసిందని అందువల్ల ఒక సర్కిల్ ఇన్స్పెక్టర్ పరిధిలో ఆరు పోలీస్టేషన్లో ఉన్నాయని పని ఒత్తిడి అధికంగా ఉందని ఆమె వివరించారు. పాలన సౌలభ్యం కోసం మరో సర్కిల్ అవసరమని ఆమె కోరారు. దీనిపై హోం మంత్రి అనిత సానుకూలంగా స్పందించి శాఖాపరంగా నివేదిక తీసుకొని తక్షణమే మరో సర్కిల్ ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అదేవిధంగా దర్శిలో సబ్ డివిజనల్ పోలీస్ అధికారి డిఎస్పీ కార్యాలయం అద్దె భవనంలో ఉందని అందుకు అవసరమైన స్థలాన్ని ప్రభుత్వం కేటాయించడం జరిగిందని పక్కా భవనం నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని ఆమె కోరారు. దీనిపై కూడా అంచనాలు రూపొందించాలని సంబంధిత పోలీస్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశిస్తానన్నారు. నియోజకవర్గంలోని శాంతిభద్రతలు 22 నెలల కూటమిపాలనలో ప్రజలు ఎలా ఆనందంగా స్వేచ్ఛగా జీవిస్తున్నారు మహిళల హక్కుల పరిరక్షణ, డ్రగ్స్, గంజాయి వంటి చెడు అలవాట్లకు దర్శి దూరంగా ఉంచడంలో పోలీస్ శాఖ పనితీరు బాగుందని ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మి హోంమంత్రికి వివరించడం జరిగింది. అదేవిధంగా దర్శి నియోజకవర్గం పర్యటనకు రావాలని హోం మంత్రి అనితను కోరగా త్వరలో వస్తానని ఆమె మాట ఇచ్చారు. ఈ సందర్భంగా డాక్టర్ గొట్టిపాటి లక్ష్మికి హోం మంత్రి అనిత జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# విద్యుత్ సబ్ స్టేషన్‌పై అపోహలొద్దు

## వినియోగదారులకు ఎనమలూరు ఎమ్మెల్యే బోడే ప్రసాద్ పిలుపు



పెనమలూరు (చైతన్యరథం): ఉయ్యూరు పట్టణ పరిధిలోని ఎగినపాడు టిడ్కో గృహ సముదాయంలో 3.48 కోట్ల రూపాయల హడ్కో నిధులతో నిర్మించనున్న 33/11 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే బోడే ప్రసాద్ శంకుస్థాపన చేసి, శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. మంత్రి గొట్టిపాటి రవి సహకారంతో టిడ్కో గృహ సముదాయాలకు అవసరమైన విద్యుత్ సదుపాయాల కల్పన కోసం ప్రత్యేకంగా నిధులు మంజూరు చేయించడం ఆనందంగా ఉందని ఎమ్మెల్యే తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశీస్సులతో ఉయ్యూరు టిడ్కో గృహ సముదాయాల్లో మిగిలిన అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేసి, త్వరలోనే లబ్ధిదారులకు గృహప్రవేశాలు కల్పించేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు...ప్రజల జీవనంలో విద్యుత్ కీలక అవసరంగా మారిందని, విద్యుత్ ఉత్పత్తి, సరఫరా, స్తంభాల ఏర్పాటులో అధికారులు, సిబ్బందికి ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. విద్యుత్ సబ్ స్టేషన్ వల్ల ఎటువంటి వికిరణ ప్రభావాలు ఉండవని, ప్రజలు అపోహలు నమ్మవద్దని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు,అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# టీడీపీలో 15 మంది యువకుల చేరిక

గుంటూరు (చైతన్యరథం): గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే కార్యాలయంలో గుంటూరు నగరంలోని 30,31,147,165,182 బూత్‌ల పరిధిలోని 15 మంది యువకులు టీడీపీలో చేరారు. నవీన్, కుమార్, సతీష్, రమేష్, శ్రీనివాస్, వెంకట్ తదితరులకు గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గల్లా మాధవి పసుపు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

# గుంటూరు 'తూర్పు'లో వైసీపీకి షాక్

## 75 కుటుంబాలు టీడీపీలో చేరిక

గుంటూరు (చైతన్యరథం): గుంటూరు తూర్పు నియోజకవర్గంలోని వార్డు నెం.1, 10, 5, 53, 2, 13, 57, 11, 50ల్లో వైసీపీకి ఎదురుదెబ్బ తగిలింది. ఇక్కడి బూత్ నెం.172, 110, 23, 30, 45, 86, 99, 198, 76, 207లకు చెందిన 75 కుటుంబాలు వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరాయి. గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అహ్మద్, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గంజాం రాఘవేంద్ర ఆధ్వర్యంలో వారంతా టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే కండువాలు కప్పి సాదర స్వాగతం పలికారు. ఫోకస్ బూత్‌ల అబ్జర్వర్లు నూకవరపు బాలాజీ, కొమ్మినేని కోటేశ్వరరావు, వార్డు ప్రెసిడెంట్లు షేక్ రియాజ్, గుడిమెట్ల దయరత్నం, మొవ్వా శైలజ, షేక్ బాజీ, తాడిబోయిన చిరంజీవి, షేక్ ఉస్మాన్, చిలకా వెంకటేశ్వర్లు, పఠాన్ జబి, పల్లెపోగు రమేష్, మాజీ కార్పొరేటరు షేక్ మీరావలి, మాజీ డిప్యూటీ మేయర్ షేక్ గౌస్ బాషా, క్లస్టర్ ఇన్చార్జిలు మహంకాళి నరసింహారావు, చల్లా ఆంజనేయప్రసాద్ గారు, పఠాన్ జమీర్, బత్తిని శంకర్, పోతురాజు చంద్ర శేఖర్, బూత్ ఇన్చార్జిలు షేక్ ఇమ్రాన్, కొమ్ము ప్రేమ్ కుమార్, షేక్ ఇలియాస్, దారా కోటేశ్వరరావు, షేక్ మీరా, పఠాన్ ఖాజాఖాన్, తాటిమల్ల తిరుపతిరావు, కరసాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# పారిశుద్ధ్య కార్మికుల సంక్షేమానికి ఎమ్మెల్యే మాధవి సేవలు అమోఘం

## ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ చైర్మన్ మన్నవ మోహనకృష్ణ



గుంటూరు (చైతన్యరథం): సమాజానికి సేవ చేస్తున్న పారిశుధ్య కార్మికుల సంక్షేమం కోసం ఎమ్మెల్యే గల్లా మాధవి చేపడుతున్న సేవా కార్యక్రమాలు ఆదర్శంగా నిలుస్తున్నాయని ఆంధ్రప్రదేశ్ టెక్నాలజీ సర్వీసెస్ చైర్మన్ మన్నవ మోహనకృష్ణ అన్నారు. మాతృ దినోత్సవం సందర్భంగా గుంటూరు పోలీస్ కళ్యాణ మండపంలో గుంటూరు పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యురాలు గల్లా మాధవి ఆధ్వర్యంలో, శ్రీ భ్రమర టౌన్‌షిప్, వికాస్ హాస్పిటల్స్ సహకారంతో పారిశుధ్య కార్మికులకు ఉచిత మెడికల్ క్యాంపు, చీరాల పంపిణి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మన్నవ మోహనకృష్ణ, గుంటూరు నగర మున్సిపల్ కమీషనర్ మయూర్ అశోక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మన్నవ మోహనకృష్ణ మాట్లాడుతూ... ప్రతి కుటుంబానికి తల్లి ఎంత ముఖ్యమో, సమాజ నిర్మాణంలో మహిళల పాత్ర కూడా అంతే గొప్పదని పేర్కొన్నారు. మాతృ దినోత్సవం సందర్భంగా రాష్ట్రంలోని ప్రతి తల్లికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ, తల్లి ఆశీస్సులే మన విజయాలకు నిజమైన బలమని మన్నవ మోహన కృష్ణ అన్నారు.

# మాతృమూర్తుల సేవకు వందనం

## గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గల్లా మాధవి



గుంటూరు (చైతన్యరథం): అంతర్జాతీయ మాతృ దినోత్సవాన్ని పురస్కరించుకొని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గల్లా మాధవి ఆధ్వర్యంలో మున్సిపల్ మహిళా పారిశుధ్య కార్మికుల కోసం వికాస్ హాస్పిటల్, శ్రీ భ్రమర ట్రస్ట్ సౌజన్యంతో గుంటూరులోని పోలీస్ కళ్యాణ మండపంలో ఆదివారం మెగా మెడికల్ క్యాంప్, ఉత్తమ పారిశుధ్య కార్మికుల సన్మానం, చీరల పంపిణీ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గుంటూరు పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని మొత్తం 720 మంది మహిళా పారిశుధ్య కార్మికులకు వైద్య పరీక్షలు నిర్వహించడంతో పాటు ప్రతి ఒక్కరికీ చీరలను బహుమతిగా అందజేశారు. వివిధ డివిజన్లలో ఉత్తమ సేవలు అందిస్తున్న మహిళా పారిశుధ్య కార్మికులను ప్రత్యేకంగా సన్మానించారు. వేదిక పై ముఖ్య అతిథులతో పాటు ఉత్తమ పారిశుధ్య కార్మికురాళ్ళను కూర్చోబెట్టం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గల్లా మాధవి మాట్లాడుతూ... సమాజ పరిశుభ్రత కోసం నిత్యం కష్టపడుతున్న పారిశుధ్య కార్మికుల సేవలు అమూల్యమని, "గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆశయమైన స్వచ్ఛ ఆంధ్ర లక్ష్యాన్ని కార్యరూపంలో తీసుకువెళ్తున్న నిజమైన సైనికులు శానిటరీ వర్కర్లే" అని పేర్కొన్నారు."అమ్మ లేని ఇల్లు ఎలా అస్తవ్యస్తంగా ఉంటుందో, శానిటరీ వర్కర్లు లేని వీధి కూడా అలాగే ఉంటుంది. ఇంట్లో అమ్మ ఎంత ముఖ్యమో సమాజంలో పారిశుధ్య కార్మికులు అంతే ముఖ్యమైన వారు" అని ఎమ్మెల్యే భావోద్వేగంగా పేర్కొన్నారు.మహిళలు ప్రపంచంలోని ప్రతి విషయంపై శ్రద్ధ పెడతారని, కానీ తమ ఆరోగ్యం విషయంలో మాత్రం నిర్లక్ష్యం చేస్తారని పేర్కొంటూ, మహిళా పారిశుధ్య కార్మికుల ఆరోగ్య పరిరక్షణ లక్ష్యంగానే ఈ మెగా మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేశామని తెలిపారు.వికాస్ హాస్పిటల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ క్యాంప్‌లో వ్యాస్కులర్ సర్జరీ, కార్డియాలజీ, ఆర్థోపెడిక్, జనరల్ సర్జరీ, నెఫ్రాలజీ, ఫ్యామిలీ మెడిసిన్ విభాగాలకు చెందిన ఆరుగురు నిపుణులైన వైద్యులు పాల్గొని మహిళలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వైద్య సూచనలు అందించారు. ఈ సందర్భంగా వికాస్ హాస్పిటల్స్ ఎండీ గళ్ళ రామచంద్రరావు, సీఈఓలకు ఎమ్మెల్యే గళ్ళా మాధవి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మహిళా కార్మికులకు చీరలు, అల్పాహారం ఏర్పాటు చేసిన శ్రీ భ్రమర ట్రస్ట్‌కు కూడా ధన్యవాదాలు తెలిపారు.గుంటూరు మున్సిపల్ కమిషనర్ మయూర్ అశోక్ మాట్లాడుతూ, మాతృదినోత్సవం సందర్భంగా మహిళా పారిశుధ్య కార్మికుల కోసం ఇంత పెద్ద స్థాయిలో మెడికల్ క్యాంప్ నిర్వహించడం అభినందనీయమన్నారు. మహిళలు ఆరోగ్య పరీక్షలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.మన్నవ మోహన కృష్ణ మాట్లాడుతూ మహిళా కార్మికులను గౌరవిస్తూ మెడికల్ క్యాంప్, చీరల పంపిణీ నిర్వహించడం గొప్ప కార్యక్రమమని కొనియాడారు. ప్రజా సమస్యల పరిష్కారంతో పాటు సేవా కార్యక్రమాల్లో ఎమ్మెల్యే గళ్ళా మాధవి ముందుంటున్నారని అభినందించారు. కనపర్తి శ్రీనివాసరావు, తాళ్ళ వెంకటేష్ యాదవ్, సింహాద్రి కనకాచారి మాట్లాడుతూ... ఎమ్మెల్యే గళ్ళా మాధవి రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా వినూత్న కార్యక్రమాలు చేపడుతున్నారని ప్రశంసించారు. మహిళా పారిశుధ్య కార్మికుల సేవలను గుర్తించి ఘనంగా సన్మానించడం అభినందనీయమన్నారు.ఈ సందర్భంగా ఉత్తమ మహిళా పారిశుధ్య కార్మికులు మాట్లాడుతూ... "ప్రతిరోజూ ప్రజల కోసం పనిచేస్తున్న మమ్మల్ని గుర్తించి ప్రత్యేకంగా మాతృదినోత్సవ వేడుక నిర్వహించడం చాలా ఆనందంగా ఉంది. మా ఆరోగ్యంపై శ్రద్ధ తీసుకుంటూ మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేయడం, చీరలు అందించడం, సన్మానం చేయడం ఎప్పటికీ మర్చిపోలేం. ఎమ్మెల్యే గళ్ళా మాధవి మమ్మల్ని కుటుంబ సభ్యుల్లా భావించి గౌరవించడం ఎంతో సంతోషంగా ఉంది" అని భావోద్వేగంగా తెలిపారు. తమ కోసం టాయిలెట్ లు నిర్మించాలని కార్మికులు కోరడంతో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి తాళ్ళ వెంకటేష్ యాదవ్, ఎమ్మెల్యే గళ్ళా మాధవి చేస్తున్న సేవా కార్యక్రమాల స్ఫూర్తితో తాను 2లక్షలు ఎమ్మెల్యే గళ్ళా మాధవి చేతుల మీదుగా అందజేస్తానని హామీనిచ్చారు. ఈ సందర్భంగా ఆయనను ఎమ్మెల్యే గళ్ళా మాధవి అభినందించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కలలు కంటున్న పేదరికం లేని సమాజం కోసం దాతలు ముందుకు రావాలని ఎమ్మెల్యే గళ్ళా మాధవి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు, పారిశుధ్య సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



జోన్-4
(ఒంగోలు, నెల్లూరు, రాజంపేట, తిరుపతి, చిత్తూరు)
చైతన్యరథం

# నెల్లూరు నగర సుందరీకరణే లక్ష్యం

## పురపాలక మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ వెల్లడి



నెల్లూరు (చైతన్యరథం): నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖామత్యులు డాక్టర్ పొంగూరు నారాయణ పేర్కొన్నారు. వేంకటేశ్వర పురంలో 40 లక్షలతో ఈ-ఆటో ఛార్జింగ్ స్టేషన్ ప్రహరీ గోడకు శంకుస్థాపన చేసిన మంత్రి నగరానికి వచ్చిన 200 ఈ-ఆటోలను ఈ నెలాఖరుకల్లా ప్రారంభిస్తామని తెలిపారు. 1.40 కోట్లతో రేబాల వారి వీధిలో నిర్మిస్తున్న పార్కును, ఏసీ ఫంక్షన్ హాల్, అత్యాధునిక జిమ్ పనులను పర్యవేక్షించారు. ఎన్నికల సమయంలో ఒక బాలుడికి ఇచ్చిన మాట మేరకు ఈ పార్కును అద్భుతంగా తీర్చిదిద్దుతున్నానని, ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చి ప్రజల రుణం తీర్చుకుంటానని మంత్రి తెలిపారు. మహానాడుపై వైసీపీ నేతలు చేస్తున్న విమర్శలను మంత్రి తప్పు పట్టారు. మహానాడు నిర్వహణ పూర్తిగా తమ పార్టీ అంతర్గత విషయమని, నెల్లూరులో ఇప్పటివరకు నిర్వహించని కారణంగానే తమ అభ్యర్థన మేరకు ఈ ఏడాది ఇక్కడ నిర్వహిస్తున్నారని, దీనిపై ఇతరుల వ్యాఖ్యలు హాస్యాస్పదమన్నారు. డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ మంత్రి నారాయణ నేత్రజ్యోతి ద్వారా పేదల జీవితాల్లో వెలుగులు నింపుతున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ నందన్, రాష్ట్ర వేర్ హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ కపిర శ్రీనివాసులు, మాజీ జెడ్పిటిసి విజేతా రెడ్డి, నగర మహిళా అధ్యక్షురాలు కపిర రేవతి, నగర టీడీపీ అధ్యక్షుడు మామిడాల మధు, కార్పొరేటర్ షఫియ, టిడిపి ముఖ్య నేతలు ముజీర్,జహీర్, షాహీద్, జమీర్, తిరుమల నాయుడు, బీసీ బాబు, తదితరులు పాల్గొన్నారు.



# బలిజ భవన్ సేవలు అభినందనీయం

## మరో రూ. 25 లక్షల విరాళమిచ్చిన మంత్రి నారాయణ

నెల్లూరు (చైతన్యరథం): బాలాజీనగర్‌లోని బలిజ భవన్‌ను రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖా మంత్రి డాక్టర్ పొంగూరు మంత్రి సందర్శించారు. ఈ సందర్భంగా కాపు సామాజికవర్గ నేతలు ఆయనకు ఘన స్వాగతం పలికారు. బలిజ భవన్ నిర్మాణానికి ఇప్పటికే తన సొంత నిధులు 30 లక్షలు వెచ్చించిన మంత్రి, తాజాగా భవన్ నిర్వహణ కోసం ట్రస్ట్ సభ్యులు కోరిన మరో 25 లక్షల రూపాయలను నారాయణ గ్రూప్స్ ద్వారా అందజేస్తానని హామీ ఇచ్చారు. భవన ట్రస్ట్ పేద మహిళలకు కుట్టు మిషన్ల పంపిణీ, ప్రతి నెలా ఐదు కుటుంబాలకు అందిస్తున్న ఆర్థిక సహాయాన్ని మంత్రి అభినందించారు. సేవా దృక్పథంతో ముందుకు సాగేవారికి తమ కుటుంబం ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు. పెంచలకోనలో ఉన్న కాపు సత్రం సమస్యను కూడా పరిష్కరించామని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బలిజభవన్ ట్రస్ట్ సభ్యులు డివీఎస్ గిరి, పసుపులేటి రామ్మూర్తి, కొట్టే రామ్మూర్తి, కంటే సాయి, ఐతా మోహన్ రావు హంసా సురేష్,గుణుకుల మల్లయ్య,కాపు నాయకులు పాల్గొన్నారు. అనతరం ఆయన సంతపేట ఉప్పరపాలెం లో జేమ్స్ ఆఫ్ జీసెస్ చర్చి వారి నూతన మందిరాన్ని ప్రారంభించారు. చర్చి అభివృద్ధికి రెండులక్షల రూపాయల సొంతనిధులను ఇస్తానని ప్రకటించారు.

# మహానాడు ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు ప్రణాళిక

## పోలీసు అధికారులతో ఎమ్మెల్యే కావ్య స్థల పరిశీలన



కావలి (చైతన్యరథం): నెల్లూరు జిల్లా రాచర్లపాడు ఇఫ్కో కిసాన్ సెజ్‌లో ఈ నెల 27, 28, 29 తేదీల్లో జరగనున్న మహానాడు కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు విస్తృత ఏర్పాట్లు చేపడుతున్నారు. ఈ నేపథ్యంలో మహానాడుకు రాష్ట్ర నలుమూలల నుంచి భారీ సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తరలిరానుండటంతో వాహనాల రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. ఈ క్రమంలో కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి ఆదివారం దగదర్తి మండలం అల్లూరు క్రాస్ రోడ్డు ప్రాంతాన్ని పోలీస్ అధికారులతో కలిసి ప్రత్యక్షంగా పరిశీలించారు. మహానాడు సందర్భంగా వాహనాల రద్దీ ఎక్కువగా ఉండే అవకాశం ఉన్నందున ట్రాఫిక్ నియంత్రణ, భద్రతా చర్యలపై అధికారులతో సమగ్రంగా చర్చించారు. ముఖ్యంగా అల్లూరు క్రాస్ రోడ్డు వద్ద వాహనాల రాకపోకలు సజావుగా కొనసాగేలా ట్రాఫిక్ మళ్లింపు చర్యలు, సూచిక బోర్డులు, బ్యారికేడ్లు వంటి ఏర్పాట్లు ముందుగానే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా రాత్రి వేళల్లో ప్రయాణికులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన లైటింగ్ ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే సూచించారు. చీకటి ప్రాంతాల్లో తాత్కాలిక హైమాస్ట్ లైట్లు, స్ట్రీట్ లైటింగ్ ఏర్పాటు చేసి భద్రతా పరమైన సమస్యలు తలెత్తకుండా చూడాలని అధికారులకు తెలిపారు. మహానాడు రోజుల్లో అల్లూరు క్రాస్ రోడ్డు వద్ద పోలీసులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండి ట్రాఫిక్‌ను పర్యవేక్షించాలని, అత్యవసర పరిస్థితుల్లో వెంటనే స్పందించేలా ప్రత్యేక బృందాలను సిద్ధంగా ఉంచాలని సూచించారు. మహానాడుకు విచ్చేసే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందని ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమానికి వచ్చే ప్రతి ఒక్కరూ సురక్షితంగా, సౌకర్యవంతంగా గమ్యస్థానానికి చేరుకునేలా పోలీస్ లు సమన్వయంతో పని చేయాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ పరిశీలన కార్యక్రమంలో పోలీస్ అధికారులు, స్థానిక నాయకులు, పార్టీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

## కేంద్ర రక్షణమంత్రి రాజ్‌నాథ్, సీఎం చంద్రబాబు

# పుట్టపర్తి పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు

పుట్టపర్తి (చైతన్యరథం):ముఖ్యమంత్రి చంద్రబాబు, రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ పర్యటన సందర్భంగా పుట్టపర్తిలో జరుగుతున్న ఏర్పాట్లను మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పరిశీలించారు. పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలోని బ్రాహ్మణపల్లిలో ఏరోనాటికల్ డిఫెన్స్ అకాడమీ పరిశ్రమ ఏర్పాటుకు శంకుస్థాపన కార్యక్రమానికి విచ్చేస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్, యువనేత రాష్ట్ర ఐటీ విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ బాబు పర్యటన సందర్భంగా స్థానికంగా చేస్తున్న ఏర్పాట్లను మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తోపాటు స్థానిక కూటమి పార్టీల ప్రజాప్రతినిధులు అధికారులతో కలిసి పరిశీలించారు. ఏర్పాట్లపై అధికారులు మాజీ మంత్రికి వెల్లడించారు. పర్యటన సందర్భంగా సభా వేదిక తో పాటు వాహనాల పార్కింగ్ స్థలం, ప్రజల సభ ప్రాంగణం మహిళలకు ప్రత్యేక ఏర్పాట్లు మీడియాకు గ్యాలరీ తదితరు ఏర్పాట్లపై మాజీమంత్రి డాక్టర్ రఘునాథరెడ్డి అధికారులకు తగు సూచనలు ఇచ్చారు.





# పేదలపాలిట పెన్నిధి.. ముఖ్యమంత్రి సహాయనిధి




వింజమూరు (చైతన్యరథం): కూటమి ప్రభుత్వంలో రాష్ట్రంలో ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా అనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేదల పాలిట వరమై ఆదుకుంటోందని ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పేర్కొన్నారు. వింజమూరులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 69 మంది లబ్ధిదారులకు రూ. 49,14,194/- ఆర్థిక సహాయం చెక్కు రూపంలో ఎమ్మెల్యే కాకర్ల సురేష్, శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ చేతులు మీదుగా పంపిణీ జరిగింది. అనంతరం వారి చేతుల మీద గానే వెలుగు డిపార్ట్మెంట్‌కు చెందిన వివోఏలకు 15 వేల రూపాయల స్మార్ట్ ఫోన్ లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం పేద ప్రజల ఆరోగ్యానికి అండగా నిలుస్తూ కొండంత భరోసానిస్తోందన్నారు. నిరుపేదల ఆరోగ్య సమస్యలను పరిష్కరించడానికి రాష్ట్ర ప్రభుత్వం ఎల్లప్పుడూ ప్రజల వెన్నంటి ఉంటుందన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా రాష్ట్రంలో ఎన్నో ప్రాణాలు నిలబెట్టిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుకే దక్కుతుందన్నారు. కుటుంబ పెద్ద అనారోగ్యానికి గురైతే ఆ కుటుంబం అప్పుల వలలో చిక్కుకోకుండా ముఖ్యమంత్రి సహాయనిధి ఆదుకుంటుందన్నారు. చెక్కుల పంపిణీ సందర్భంగా వైద్య సహాయం అందుకున్న రోగుల ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని.. వారి యోగ క్షేమాలను ఎమ్మెల్యే స్వయంగా అడిగి తెలుసుకున్నారు.. అనంతరం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందుకున్న బాధితులు తమ సంతోషాన్ని వ్యక్తపరుస్తూ, ఎమ్మెల్యేకు, కూటమి ప్రభుత్వానికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు..



# రైతు సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

## ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు

రాయదుర్గం (చైతన్యరథం): గుమ్మఘట్ట మండలం కలుగోడు గ్రామంలో బీటీపీ ఆయకట్టు కింద సాగు చేసిన వరి పంట పొలాలను ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు పార్టీ నాయకులు, రైతులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా పంటల పరిస్థితిని దగ్గరగా పరిశీలించిన ఆయన రైతులతో ముచ్చటించారు. వరి దిగుబడి, సాగు పద్ధతులు, ఎరువుల వినియోగం, నీటి నిర్వహణ వంటి అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుని, వ్యవసాయానికి ప్రభుత్వం రైతులకు అందిస్తున్న సహాయ సహకారాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రైతుల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని, సాగునీటి అందుబాటు, వ్యవసాయ అభివృద్ధికి అవసరమైన చర్యలు నిరంతరం చేపడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ కాలువ సన్నన్న మార్కెట్ యార్డ్ చైర్మన్ హనుమంత రెడ్డి, వైస్ చైర్మన్ దానవేంద్ర, కెపి దొడ్డి నాగరాజు మాజీ కన్వీనర్ గిరిమల్లప్ప, బెలోడు సంజీవ మాజీ సర్పంచ్ నాగరాజు, చిన్నకృష్ణ యన్ తిమ్మప్ప కుమార్ రెడ్డి శ్రీరాములు కాలువ చైర్మన్ కాలువ రాజు, పైదొడ్డి రాజు, మూర్తి అంజి శివరాజు, సదాశివ, మల్లారెడ్డి తదితరులు నాయకులు పాల్గొన్నారు

# బుడగ జంగాల సంక్షేమం సీఎం చంద్రబాబుతోనే సాధ్యం

## మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు వెల్లడి



మడకశిర (చైతన్యరథం): రాష్ట్రవ్యాప్తంగా బేడ, బుడగజంగాల సామాజికవర్గం ఏళ్లతరబడి ఎదుర్కొంటున్న సమస్యను పరిష్కరించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబుకు ఆ సామాజికవర్గం తరపున కృతజ్ఞతలు, అభినందనలు తెలియజేస్తున్నానని మడకశిర శాసనసభ్యులు, టీటీడీ పాలకమండలి సభ్యుడు, శ్రీసత్యసాయిజిల్లా తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు ఎమ్మెస్ రాజు అన్నారు. అనంతపురం పట్టణంలో బేడ, బుడగజంగం హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కృతజ్ఞత సభకు రాజు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. బేడ, బుడగజంగాల సమస్యల పరిష్కారం కోసం చేసిన కృషికి రాజును ఆ సామాజికవర్గ పెద్దలు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మీడియాను ఉద్దేశించి రాజు మాట్లాడుతూ బేడ, బుడగజంగాల దీర్ఘకాల సమస్యల్ని పరిష్కరించిన ఏకైక నాయకుడు నారా చంద్రబాబు అని గుర్తు చేశారు. వైఎస్ రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పటి నుండి ఉన్న ఈ సమస్య ఎవరూ పట్టించుకోలేదన్నారు. 2014-19 మధ్య కాలంలో ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబునాయుడు దృష్టికి బేడ, బుడగజంగాల సమస్యలను తీసుకెళ్లిన వెంటనే జేసీ శర్మ ఏకసభ్య కమిషన్‌ను చంద్రబాబు నియమించారు. ఆ జేసీ శర్మ కమిషన్ రాష్ట్రంలోని 13జిల్లాల్లో పర్యటించి, వారి జీవన స్థితిగతులను పరిశీలించి, వారి సమస్యలను అధ్యయనం చేసి ఆ రిపోర్టును కేంద్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్‌కు అందజేసింది. అప్పటి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబుగారు సైతం జేసీ శర్మ కమిషన్ ఇచ్చిన నివేదికను ఆధారంగా చేసుకుని కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వం నుండి తీర్మానం పంపించింది. బేడ, బుడగ జంగాలను ఎస్సీ జాబితాలో చేర్చాలని కేంద్రాన్ని ఆ తీర్మానం ద్వారా కోరింది. తదనంతరం ముఖ్యమంత్రి స్థానంలో కూర్చున్న జగన్మోహన్ రెడ్డి ఐదేళ్ల తన పాలనలో బుడగ జంగాల సమస్యలను ఏమాత్రం పట్టించుకోలేదు.



పులివెందుల నుండి ఇచ్ఛాపురం వరకు బుడగ జంగాల సమస్యలపై సైకిల్ యాత్ర చేసినా ఆ వైపు కన్నెత్తి చూడలేదన్నారు. బేడ, బుడగజంగాల హక్కులకు జీఓ-144 గొడ్డలిపెట్టుగా మారింది. 2024లో ముఖ్యమంత్రిగా చంద్రబాబు వచ్చినప్పటి నుండి బుడగ జంగాల సమస్యలను ఎప్పటికప్పుడు సీఎం దృష్టికి తీసుకెళ్తూనే ఉన్నాం. ఇటీవల నిర్వహించిన జిల్లా కలెక్టర్ల 7వ సమావేశంలో సీఎం చంద్రబాబు బుడగ జంగాల సమస్యల్ని పరిష్కరించడానికి చేసిన ప్రకటన ఒక అద్భుత ఘట్టం. ఉద్యోగాల విషయంలో తప్ప, ఎస్సీలకు వర్తింపజేసే పథకాలన్నీ బుడగ జంగాలకు వర్తింపజేయాలని అధికారులకు సీఎం ఆదేశాలు జారీ చేశారు. ఎస్సీ వర్గీకరణ చట్టం చేసే సమయంలో రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి, రాష్ట్ర హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత, దళిత ఎమ్మెల్యేగా తాను బుడగజంగాలను ఎస్సీ జాబితాలో ఉపకులంగా చేర్చాలని సీఎం చంద్రబాబును కోరామన్నారు. చంద్రబాబు ఆ మేరకు ఒప్పుకున్నారు. కేంద్ర ప్రభుత్వం నుండి బుడగ జంగాలకు ఎస్సీ హోదా వచ్చిన వెంటనే రాష్ట్రంలో దళితులకు అమలయ్యే రిజర్వేషన్ వారికి కూడా వర్తింపజేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవడానికి సిద్ధంగా ఉంది. బుడగ జంగాల సమస్యను కేంద్రంతో మాట్లాడి పరిష్కరించేందుకు కూడా చంద్రబాబు సిద్ధంగా ఉన్నారు.

త్వరలోనే శుభవార్త వింటాం అనే నమ్మకం ఉంది. బుడగ జంగాలకు ఎస్సీ పథకాలు వర్తింపజేయాలనే ప్రకటన చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలియజేసేందుకు బుడగ జంగాల పోరాట సమితి పెద్దలు వారం రోజుల్లో వెళ్లేందుకు సిద్ధమవుతున్నారని సీఎంకు బుడగ జంగాల సమస్యలను వివరిస్తారని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న బుడగ జంగాల సామాజికవర్గం తరపున ముఖ్యమంత్రి చంద్రబాబుకు హృదయపూర్వక అభినందనలు, కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో బేడ బుడగజంగాల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు యలమర్తి మధు, తదితరులు ఉన్నారు.



# రాయచోటిలో టీడీపీలో భారీగా చేరికలు

రాయచోటి (చైతన్యరథం): రాజంపేట పార్లమెంటు రాయచోటి నియోజకవర్గంలో రవాణా, యువజన క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సోదరుడు డాక్టర్ లక్ష్మీప్రసాద్‌రెడ్డి సమక్షంలో టీడీపీ పట్టణ నాయకుడు బొజ్జ గంగిరెడ్డి ఆధ్వర్యంలో మున్సిపాలిటీ పరిధిలోని కొత్తపేట, జగదాంబ సెంటర్లకు చెందిన వైసీపీ నాయకులు, కార్యకర్తలు, యువకులు పెద్ద ఎత్తున టీడీపీలో చేరారు. నూతనంగా చేరిన ఆదిరెడ్డి, శంకర్రెడ్డి, వాసుదేవరెడ్డి, హరినాథ్‌రెడ్డి, సతీష్, మసూదు, శివ, గణేష్, అజిత్, రామకృష్ణారెడ్డి, సతీష్‌రెడ్డి మాట్లాడుతూ టీడీపీ చేపడు తున్న అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరామని తెలిపారు. రాయచోటి నియోజకవర్గ టీడీపీ నాయకులు డాక్టర్ మండిపల్లి లక్ష్మీ ప్రసాద్‌రెడ్డి వారిని ఆత్మీయంగా ఆహ్వానించి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు.

# వైసీపీ సీనియర్లతో పాటు 150 కుటుంబాలు చేరిక

రాజంపేట (చైతన్యరథం): రాజంపేట నియోజకవర్గం వీరబల్లి మండలంలో వైసీపీకి భారీ షాక్ తగిలింది. టీడీపీ రాజంపేట ఇన్‌చార్జి చమర్తి జగన్మోహన్‌రాజు ఆధ్వర్యంలో దిగువ రాచపల్లి, వంగిమల్ల గ్రామాలకు చెందిన వైసీపీ మాజీ జడ్పీటీసీ కె.పద్మాకర్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ ఎం.జయచంద్రారెడ్డి, మాజీ సర్పంచ్ వై.మధుసూదన్‌రెడ్డి, ఎంపీటీసీ నాగమల్లయ్య, సీనియర్ నాయకులు వి.బాబురెడ్డి, ఎల్లమ్మ దేవస్థానం వైస్ చైర్మన్ టి.రెడ్డయ్య రెడ్డి, మాజీ జడ్పీటీసీ అన్నయ్య, మాజీ జడ్పీటీసీ టి.రమేష్, నీటి సంఘం మాజీ అధ్యక్షుడు ఉత్తమ్‌రెడ్డి, దిగువ రాచపల్లి మాజీ సర్పంచ్ పి.హాఫీజుల్లాఖాన్, పి.కత్తున్‌ఖాన్, సీనియర్ నాయకుడు వెంకటకృష్ణారెడ్డి, వారి అనుచరులు... మొత్తం 150 కుటుంబాలు టీడీపీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం చంద్రబాబునాయుడు విజనరీ పరిపాలనను, కూటమి ప్రభుత్వ సంక్షేమ పథకాలను, అభివృద్ధిని కాంక్షించి చమర్తి జగన్మోహన్ రాజు సమక్షంలో టీడీపీలో చేరామన్నారు. వారికి చమర్తి పసుపు కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.





కడప జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయం పనులను కడప జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చదిపిరాళ్ళ భూపేష్ సుబ్బరామిరెడ్డి పరిశీలించారు. వివరాలను సైట్ ఇంజనీర్‌తో చర్చి ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి జబివుల్ల కడప జిల్లా పార్లమెంట్ కమిటీ సభ్యులు మన్నూరు అక్బర్, నజీముద్దీన్, జిల్లా కమిటీ సభ్యులు తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.





# సౌదీ అరేబియాలో పసుపు పండగ

## ఘనంగా తెలుగుదేశం పార్టీ 'మినీ మహానాడు'




**సౌదీ అరేబియా:** సౌదీ అరేబియాలోని తూర్పు ప్రాంతంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన 'మినీ మహానాడు' విజయవంతమైంది. ప్రవాసాంధ్రులు, టీడీపీ కార్యకర్తల సమన్వయంతో పండుగ వాతావరణాన్ని తలపించింది. సభా ప్రాంగణం అంతా పసుపు రంగుతో అలంకరించబడి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. 'మా తెలుగు తల్లి' గీతంతో కార్యక్రమం ఘనంగా ప్రారంభమైంది. తూర్పు విభాగ కార్యవర్గ సభ్యులు జ్యోతి ప్రజ్వలన చేసి మహానాడును ప్రారంభించారు. 'జై తెలుగుదేశం' నినాదాలతో చిన్నారుల ర్యాలీ, నృత్యాలు ప్రసంగాలు ఆకట్టుకున్నాయి.

ఆంధ్రప్రదేశ్‌కు నుంచి పలువురు ముఖ్య నాయకులు జూమ్ కాల్ ద్వారా కార్యకర్తలను ఉత్సాహపరిచారు. తెలుగుదేశం పార్టీ మీడియా అధికార ప్రతినిధి బండారు వంశీకృష్ణ పార్టీ చరిత్ర, అధికారంలో ఉన్నప్పుడు జరిగిన అభివృద్ధిని వివరించారు. కృష్ణా జిల్లా టీడీపీ అధ్యక్షుడు, గౌడ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి గురుమూర్తి నవ్యాంధ్ర అభివృద్ధికి పార్టీ మరిన్ని సంవత్సరాలు అధికారంలో కొనసాగాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు. సీనియర్ నాయకుడు టీడీ జనార్దన్, ఎన్టీఆర్ తనయుడు నందమూరి రామకృష్ణ మహానాడు ప్రాముఖ్యతను వివరించి, కార్యకర్తల సంక్షేమ కార్యక్రమాలను గుర్తు చేశారు. సౌదీలోని టీడీపీ కార్యకర్తలతో అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు.

సీనియర్ నాయకుడు వరప్రసాద్ మాట్లాడుతూ... సీఎం చంద్రబాబు మానసపుత్రిక పీ4లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

తిరుపతి స్వర్ణ (స్వామి) ఆధ్వర్యంలో గ్రామస్తుల సహకారంతో రూ.30లక్షల వ్యయంతో నిర్మిస్తున్న హైందవ స్వర్గధామం ప్రాజెక్టు గురించి వివరించారు. ప్రకాశం జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ నుంచి సత్కారం అందుకోవడం గర్వకారణంగా ఉందన్నారు. జుబైల్ ఇండస్ట్రియల్ సిటీ నుంచి వంద మందికి పైగా కార్యకర్తలు, అభిమానులు ఉత్సాహంగా తరలివచ్చారు. ప్రవాసాంధ్ర బీమా నమోదు విజయవంతంగా సాగుతోందని వారంతా చెప్పారు. నారా లోకేష్ చొరవతో వాట్సాప్ గవర్నెన్స్ సేవలు అందుతున్నాయన్నారు.

కోనేరు ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ ప్రాంతమేదైనా తెలుగు ప్రజల హృదయాల్లో టీడీపీ చిరస్థాయిగా ఉంటుందన్నారు. ఎన్ఆర్ఐ టీడీపీ రియాద్ నుంచి తిరుపతి స్వామి స్వర్ణ (స్వామి), ఖాదర్ షేక్, రవి మేడూరి, హరీష్ తదితరులు పాల్గొన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలకు నాగశేఖర్, సత్య మల్లిన వ్యాఖ్యాతలుగా వ్యవహరించారు.

కోనేరు ఉమామహేశ్వరరావు, వరప్రసాద్ కందిబెడల, సంపత్ కోయ, నాగశేఖర్ చందగాని, నాగేశ్వరరావు బులుసు, ప్రభాకర రెడ్డి, దిలీప్, కేవీఎన్ రాజు, శ్రీనివాస్ గుబ్బల, మనోహర్ ప్రసాద్, నిస్సార్ అహ్మద్, శివ సిరిగిన, రాజేంద్రరెడ్డి, సురేష్‌రెడ్డి, రోహిత్ నందా, కిషోర్ ఎన్‌వీబీ, ప్రవీణ్ కోలేటి, రాజ్యలక్ష్మి నందమూరి, శారద కోనేరు, వర్ధిని బులుసు, అనిత నాగశేఖర్, సత్య మల్లిన సమన్వయంతో మినీ మహానాడు విజయవంతమైంది.



## ఎన్టీఆర్ భావజాలం నేటికీ

# సజీవం, ఆచరణీయం

## ఎన్టీఆర్ లిటరేచర్ కమిటీ చైర్మన్ టీడీ జనార్దన్

### ఘనంగా 'మలేసియా తెలుగు ఫౌండేషన్' 12వ వార్షికోత్సవం

**మలేసియా:** మలేసియా రాజధాని కౌలాలంపూర్‌లో 'మలేసియా తెలుగు ఫౌండేషన్' సంస్థ 12వ వార్షిక వేడుకలు ఘనంగా జరిగాయి. అక్కడ స్థిరపడిన తెలుగు వారు తమ సంస్కృతి, సంప్రదాయాలను సంరక్షించుకుంటూ ఒకరికొకరు సహకరించుకోవడంలో విశేష కృషి చేస్తోంది 'మలేసియా తెలుగు ఫౌండేషన్'. కౌలాలంపూర్‌లోని రాయల్ కామన్ వెల్త్ సొసైటీ ఆఫ్ మలేసియాలో వందలాది తెలుగు కుటుంబాల సమక్షంలో ఫౌండేషన్ రెండు కార్యక్రమాలు నిర్వహించింది. మొదటిది తెలుగు వారి ఆత్మగౌరవ ప్రతీక, విశ్వవిఖ్యాత నట సార్వభౌముడు, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావుపై వెలువరించిన 'సజీవ చరిత్ర' పుస్తక ఆవిష్కరణ. రెండవది వ్యవసాయంలో కృత్రిమ మేధ వినియోగంపై సదస్సు.

తొలి కార్యక్రమానికి భారత్ నుంచి ఎన్టీఆర్ లిటరేచర్ కమిటీ చైర్మన్, మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ జాతీయ ఉపాధ్యక్షుడు టీడీ జనార్దన్, ఎన్టీఆర్ తనయుడు నందమూరి రామకృష్ణ విశిష్ఠ అతిథులుగా హాజరయ్యారు. ప్రత్యేక అతిథిగా డాటుక్ సహదేవన్, డాటుక్ డాక్టర్ కృష్ణమూర్తి విచ్చేశారు. ఎన్టీఆర్ చిత్రపటానికి నివాళులర్పించిన అనంతరం 'సజీవచరిత్ర' 1984 ప్రజాస్వామ్య పరిరక్షణోద్యమం పుస్తకాన్ని జనార్దన్, రామకృష్ణ ఆవిష్కరించారు.

కీలకోపన్యాసం చేసిన టీడీ జనార్దన్ ఎన్టీఆర్ సినీ, రాజకీయ జీవితాల్లోని విశిష్ట సంఘటనలను, ఆయన వ్యక్తిత్వ విశేషాల్ని, ప్రత్యేకించి తెలుగుదేశం పార్టీ ఏర్పాటుకు దారితీసిన పరిస్థితులు, 9 నెలల స్వల్పకాలంలో అధికారంలోకి వచ్చాక ముఖ్యమంత్రిగా ఎన్టీఆర్ చేపట్టిన చారిత్రక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. పేదల అభ్యున్నతికి ఎన్టీఆర్ ప్రవేశపెట్టిన మహత్తర పథకాలు, మహిళా సాధికారతకు తెచ్చిన ఆస్తిలో సమాన హక్కు, విద్య, ఉపాధి, ఉద్యోగాలు, రాజకీయాల్లో రిజర్వేషన్లు మొదలైన వాటిని తెలియజేశారు.

2023లో ఎన్టీఆర్ శత జయంతి సందర్భంగా తాము ఏర్పాటుచేసిన ఎన్టీఆర్ లిటరేచర్ కమిటీ ద్వారా ఎన్టీఆర్ భావజాలాన్ని తర్వాతితరాలకు తెలియజేయడానికి పలు పుస్తకాలు తెస్తున్నామని జనార్దన్ తెలిపారు. తాను ప్రపంచంలోని అనేక దేశాల్లో స్వయంగా పర్యటిస్తూ తెలుగువారిని కలుసుకుంటూ ఎన్టీఆర్‌పై వారు నిర్వహించే కార్యక్రమాల్లో పాల్గొంటున్నానని చెప్పారు. ఎన్టీఆర్ భావజాలం సజీవం... నేటికీ ఆచరణీయం అన్నారు. ఎన్టీఆర్ రాజకీయ వారసులుగా నారా చంద్రబాబునాయుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో చేసిన అభివృద్ధి, నవ్యాంధ్రలో నేడు చేస్తున్న అభివృద్ధిని, సంక్షేమాన్ని వివరించారు.

ఎన్టీఆర్, చంద్రబాబు అడుగు జాడల్లో నారా లోకేష్ ప్రయాణిస్తూ తెలుగుదేశం పార్టీకి కొత్త రూపు ఇస్తున్నారని పేర్కొన్నారు. ఇటువంటి మంచి కార్యక్రమాన్ని నిర్వహించిన 'మలేసియా తెలుగు ఫౌండేషన్' నిర్వాహకులు డాటుక్ ఆర్.రావు, ఆయన సహచరులను అభినందించారు. ఎన్టీఆర్‌పై తాము రూపొందించిన 'అన్న ఎన్టీఆర్' యూట్యూబ్ చానల్‌ను ఇక్కడి తెలుగు వారు వీక్షించాలని కోరారు. ఎన్టీఆర్ మరణం లేని మహా మనిషని కొనియాడారు.

మరో విశిష్ఠ అతిథి నందమూరి రామకృష్ణ మాట్లాడుతూ తన తండ్రి ఎన్టీ రామారావు రాజకీయ ప్రవేశం చేసిన తర్వాత కుటుంబ సభ్యులకంటే ప్రజలకే ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చారని తెలిపారు. తన సోదరుడు నందమూరి బాలకృష్ణ, తన వివాహాలు 1982లో తిరుపతిలో జరిగినపుడు ఎన్నికల ప్రచారంలో వున్న ఆయన ఫోనులో ఆశీర్వదించారే తప్ప వివాహాలకు హాజరు కాలేదన్నారు. ప్రజాసేవ పట్ల ఆయనకున్న చిత్తశుద్ధికి ఇదే నిదర్శనం అని తెలిపారు.

కార్యక్రమంలో నేషనల్ ల్యాండ్ ఫైనాన్స్ కో–ఆపరేటివ్ మేనేజింగ్ డైరెక్టర్ డాటుక్ సహదేవన్, మలేసియా తెలుగు ఫౌండేషన్ ప్రెసిడెంట్ డాటుక్ ఆర్.కాంతారావు, ఆకు నాయుడు, డాటుక్ డాక్టర్ కృష్ణమూర్తి, మలేసియా తెలుగు వెల్ఫేర్ అండ్ కల్చరల్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ వెంకట రమణ, ఇంకా ఎన్‌బీ లచ్చు, మోహనరెడ్డి, ప్రొఫెసర్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు. ప్రవాసాంధ్రుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.





# తెలంగాణలోనూ అధికారంలోకి వస్తాం: మోదీ

హైదరాబాద్: పశ్చిమ బెంగాల్‌లో బీజేపీ పార్టీ తొలిసారి అద్భుత విజయం సాధించిందని, తెలంగాణలోనూ బెంగాల్ పరిస్థితులు కనిపిస్తున్నాయని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. తెలంగాణలోనూ అధికారంలోకి వస్తామని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రజలు బీజేపీ పాలన కోరుకుంటున్నారని అన్నారు. ఆదివారం మోదీ హైదరాబాద్ పర్యటన సందర్భంగా సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్‌లో బీజేపీ భారీ బహిరంగ సభ నిర్వహించింది. ఈ బహిరంగ సభలో ప్రధాని నరేంద్ర మోదీ పాల్గొన్నారు. 'సుపరి పాలనతోనే దేశ ప్రజలు బీజేపీని ఆదరిస్తున్నారు. అబ్ కీ బార్ తెలంగాణ మే బీజేపీ సర్కార్. అసోంలో మూడోసారి అధికారంలోకి వచ్చాం. కాంగ్రెస్ ఎక్కడ అధికారంలో ఉంటే అక్కడ అవినీతే. బెంగాల్ ప్రజలు టీఎంసీ, లెఫ్ట్ పార్టీలను తిరస్కరించారు. మమత నియంతృత్వాన్ని బెంగాల్ ప్రజలు ఎదిరించారు. దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో బీజేపీ విస్తరిస్తోంది. కుటుంబ పాలన, వారసత్వ

- కాంగ్రెస్ మావోయిస్టు పార్టీగా మారింది
- ప్రధాని నరేంద్రమోదీ ధ్వజం
- హైదరాబాద్‌లో అభివృద్ధి పనులకు శ్రీకారం

రాజకీయాలు కాదు.. విశ్వాస రాజకీయాలను ప్రజలు నమ్ముతున్నారని పేర్కొన్నారు. 'కాంగ్రెస్ మూడు రాష్ట్రాల్లోనే అధికారంలో ఉంది. కాంగ్రెస్ ఎక్కడ అధికారంలో ఉన్నా.. అబద్ధాలతోనే పాలన సాగిస్తోంది. హామీలతో ఆకాశానికి ఎత్తి తర్వాత మోసం చేస్తారు. కాంగ్రెస్ మావోయిస్టు పార్టీగా మారింది. ముస్లిం లీగ్ మావోయిస్టు కాంగ్రెస్‌గా మారింది. మావోయిస్టుల హింసతో తెలంగాణ తీవ్రంగా



నష్టపోయింది. దేశమంతా మావోయిస్టులు అంతమైనా తెలంగాణలో ఇంకా ఉన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పోలీసులకు స్వేచ్ఛ ఇవ్వడం లేదు. తెలంగాణలో మావోయిస్టులను అంతం చేయాలంటే బీజేపీ పాలన రావాలని అని పేర్కొన్నారు. క్లిష్ట సమయంలో దేశ ప్రజలకు నా వినతి. పెట్రోల్, డీజిల్ పరిమితంగా వినియోగించండి. విదేశీ మాదకద్రవ్యాన్ని మనం కాపాడుకోవాలి. ప్రజలు ఎలక్ట్రిక్ వాహనాలను వినియోగించాలి. వర్క్‌ఫ్రమ్ హోమ్, ఆన్‌లైన్ మీటింగ్‌లు పెట్టుకోవాలి. ప్రజా రవాణాను వినియోగించాలి. మధ్యతరగతి ప్రజలు ఖర్చులు తగ్గించుకోవాలి. మధ్యతరగతి ప్రజలు విదేశీ ప్రయాణాలు మానుకోవాలి' అని సూచించారు.

### అభివృద్ధి కార్యక్రమాలు, ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు

తెలంగాణలో పలు అభివృద్ధి పనులకు ప్రధాని మోదీ శ్రీకారం చుట్టారు. భాగ్యనగరంలోని హైటెక్ సిటీలో హైదరాబాద్ ఇంటర్నేషనల్ కన్వెన్షన్ సెంటర్‌కు ప్రధాని నరేంద్ర మోదీ ఆదివారం చేరుకున్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీని సీఎం రేవంత్‌రెడ్డి సత్కరించారు. తెలంగాణలో మౌలిక సదుపాయాల విస్తరణ, పారిశ్రామికాభివృద్ధి, రవాణా, ఆరోగ్య రంగాల పురోగతికి సంబంధించి సుమారు రూ.9,500 కోట్ల విలువైన పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయడం సహా మరికొన్ని ప్రాజెక్టులను ప్రధాని మోదీ ప్రారంభించారు.

## డీఎంకేకు కాంగ్రెస్ వెన్నుపోటు

### - బెంగళూరు ర్యాలీలో ప్రధాని మోదీ

బెంగళూరు: ప్రధాని మోదీ ఆదివారం బెంగళూరు పర్యటన సందర్భంగా తమిళనాట రాజకీయ పరిణామాలను ప్రస్తావిస్తూ కాంగ్రెస్‌పై మండిపడ్డారు. అధికార దాహంతో డీఎంకేను వెన్నుపోటు పొడిచిందని తీవ్ర విమర్శలు గుప్పించారు. 'కాంగ్రెస్, డీఎంకేల మధ్య 25-30 ఏళ్లుగా పొత్తు ఉంది. 2014కు ముందు పదేళ్ల పాటు కాంగ్రెస్ పాలన డీఎంకే వల్లే సాధ్యపడింది. డీఎంకే ఎలప్పుడూ కాంగ్రెస్ మంచి కోసమే పని చేసింది. పలు సందర్భాల్లో చిక్కుల్లో పడ్డ కాంగ్రెస్‌ను డీఎంకే గట్టెక్కించింది. కాంగ్రెస్ తీరు ప్రస్తుతం పరాన్నజీవిలా మారింది. అవకాశం దొరకగానే మిత్రులను వంచిస్తోంది. కాంగ్రెస్ మనుగడకు మరో పార్టీ అవసరం అవుతోంది. తమిళనాడు ఎన్నికల ఫలితాలతో అవకాశం రాగానే డీఎంకేకు వెన్నుపోటు పొడిచింది' అని బెంగళూరులో ర్యాలీ సందర్భంగా ప్రధాని మోదీ మండిపడ్డారు.



### మోదీ కాన్వాయ్ మార్గంలో జిలెటిన్ స్టిక్స్

బెంగళూరు: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆదివారం ఉదయం బెంగళూరు పర్యటన సందర్భంగా ఆయన కాన్వాయ్ వెళ్లే మార్గంలో జిలెటిన్ స్టిక్స్‌తో కూడిన ఒక బ్యాగ్‌ను పోలీసులు గుర్తించారు. దీంతో హైఅలర్ట్ ప్రకటించారు. బాంబు డిస్పోజల్, ఫోరెన్సిక్ బృందాలో రంగంలోకి దిగి ఆ ప్రాంతాన్ని చుట్టుముట్టాయి. ఆర్ట్ ఆఫ్ లివింగ్ వెన్యూకు దారితీసే మార్గంలోని కగ్గలిపుర ప్రాంతంలోని తాతగుణి వద్ద ఈ పేలుడు పదార్థాలను కనుగొన్నారు. ఇందుకు సంబంధించి ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకుని ప్రశ్నిస్తున్నారు. వీటిని ఉద్దేశపూర్వకంగానే అక్కడ ఉంచినట్టు ప్రాథమికంగా పోలీసులు అంచనా వేస్తున్నారు. అయితే ఆ లొకేషన్‌కు ఎవరు, ఎలా తీసుకువచ్చారు, దీని వెనుక కారణాలపై పోలీసులు ఆరా తీస్తున్నారు. ఒక వ్యక్తి ఆదివారం ఉదయం స్థానిక పోలీసు స్టేషన్‌కు ఫోన్ చేసి హెచ్‌ఏఎల్ ఎయిర్‌పోర్ట్, ఆర్ట్ ఆఫ్ లివింగ్ సెంటర్ సమీపంలో పేలుళ్లకు అవకాశం ఉందని హెచ్చరించినట్టు అధికారులు చెబుతున్నారు. హెచ్‌ఏఎల్ విమానాశ్రయం వద్ద ఎలాంటి పేలుడు పదార్థాలు దొరకనప్పటికీ, ఆ తరువాత ఆర్ట్ ఆఫ్ లివింగ్ సెంటర్‌కు వెళ్లే మార్గం సమీపంలో జిలెటిన్ స్టిక్స్ కనిపించాయి. కాగా, పోలీసులు నిర్బంధంలోకి తీసుకున్న వ్యక్తి గతంలోనూ విఐపీ పర్యటనల్లో ఇదే తరహా హెచ్చరికలు చేసినట్టు గుర్తించారు. అయితే అతను మానసిక సమస్యలతో బాధపడుతున్నాడంటూ గతంలో విడిచిపెట్టినప్పటికీ ఈసారి పేలుడు పదార్థాలు దొరకడంతో ఈ కేసును పోలీసులు సీరియస్‌గా తీసుకున్నారు.

## అస్సాం సీఎంగా మళ్లీ ఆయనే..

### రేపే ప్రమాణ స్వీకారం

హిమంత బిశ్వ శర్మ ఎన్డీఏ శాసనసభ పక్ష నాయకుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు అస్సాం సీఎంగా రెండోసారి ఆయన ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఈ కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. కాగా.. ఈ నెల 12న జరగనున్న సీఎం ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ప్రధాని మోదీ సహా పలువురు కేంద్ర మంత్రులు, బీజేపీ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ఉప ముఖ్యమంత్రులు తదితరులు హాజరుకానున్నారు. ఈ మేరకు సంబంధిత ఏర్పాట్లను పరిశీలిస్తున్నట్టు సీఎస్ రవి కోట తెలిపారు. భద్రత, ట్రాఫిక్ నిర్వహణ, వేదిక సంబంధిత ఏర్పాట్లపై అధికారులతో వివరంగా చర్చించినట్టు ఆయన వెల్లడించారు. కార్యక్రమ నిర్వహణలో ఎలాంటి ఆటంకాలు లేకుండా అమలు జరగడం, నిర్దేశించిన నియమాలను కచ్చితంగా పాటించడం అత్యంత ప్రధానమని ఈ సందర్భంగా ఆయన అన్నారు. సంబంధిత శాఖలన్నీ అత్యున్నత స్థాయిలో సన్నద్ధంగా ఉండాలని ఆదేశించినట్టు సీఎస్ తెలిపారు.



## తమిళనాడు సీఎంగా విజయ్ ప్రమాణ స్వీకారం

- రూ.10 లక్షల కోట్ల అప్పు మిగిల్చి ఖజానా ఖాళీ చేశారు
- తొలి ప్రసంగంలోనే స్టాలిన్‌పై ఘాటుగా విమర్శలు
- ప్రధాని మోదీ, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ అభినందనలు

చెన్నై: తమిళనాడు ముఖ్యమంత్రిగా తమిళగ వెట్రి కళగం అధినేత విజయ్ ప్రమాణ స్వీకారం ఆదివారం అట్టహాసంగా జరిగింది. గవర్నర్ ఆర్లేకర్ ప్రమాణ స్వీకారం చేయించారు. విజయ్‌తో పాటు తొమ్మిది మంది మంత్రులు ప్రమాణ స్వీకారం చేశారు. దాంతో రాష్ట్రవ్యాప్తంగా టీవీకే పార్టీ శ్రేణులు, విజయ్ అభిమానులు టపాసులు కాలుస్తూ, స్వీట్లు తినిపించుకుంటూ వేడుక చేసుకుంటున్నారు. చెన్నై, మదురై, తిరుచిరాపల్లి, తూత్తుకుడి సహా పలు ప్రాంతాల్లో నాయకులు, కార్యకర్తలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. అందరూ కలిసి రోడ్లపైకి వచ్చి వేడుక చేసుకుంటున్నారు. వీధులన్నీ తిరుగుతూ ప్రజలకు స్వీట్లు పంపిణీ చేస్తున్నారు. 70 ఏళ్ల తర్వాత డీఎంకే, అన్నాడీఎంకేయేతర పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడంపై హర్షం వ్యక్తం చేస్తున్నారు. కాగా, నేడు విజయ్‌తో పాటు 9 మంది మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. చెన్నైలోని జవహర్ లాల్ నెహ్రూ ఇండోర్ స్టేడియం వేదికగా ఈ కార్యక్రమం జరిగింది. ప్రతి కుటుంబానికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఫైల్‌పై తొలి సంతకం చేశారు.

### రూ.10 లక్షల కోట్లు అప్పు మిగిల్చి వెళ్లారు

తొలి ప్రసంగంలోనే డీఎంకే ప్రభుత్వంపై విసుర్లు విసిరారు. గత ప్రభుత్వం రూ.10 లక్షల కోట్లు రుణం మిగిల్చిందని, 2021-2026కు సంబంధించి తమిళనాడు ఆర్థిక పరిస్థితిపై త్వరలోనే శ్వేతపత్రం విడుదల చేస్తామని ప్రకటించారు. ప్రజలు తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ముచేయనని, వారి రుణం తీర్చుకుంటానని జహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో చేసిన ప్రసంగంలో విజయ్ అన్నారు. తాను రాయల్ ఫ్యామిలీ నుంచి రాలేదని, ఆకలి గురించి బాగా తెలుసునని అన్నారు. కొందరు తనను అవమానకరంగా మాట్లాడారని, అయితే వారు తన మిత్రులైనా, శత్రువులైనా ఎనిమిది కోట్ల మంది తన ప్రజలేనని చెప్పారు. విద్య, రోడ్లు, తాగునీటి సౌకర్యం, ఇతర నిత్యావసర సేవలపై తాను పూర్తి దృష్టి సారిస్తానని చెప్పారు. తాను ప్రజా ధనాన్ని ఒక్క పైసా కూడా ముట్టనని, వృథా చేయనని స్పష్టం చేశారు.



### ప్రధాని మోదీ అభినందనలు

తమిళనాడు సీఎంగా ప్రమాణ స్వీకారం చేసిన జోసెఫ్ విజయ్‌కు ప్రధాని నరేంద్ర మోదీ అభినందనలు తెలిపారు. ప్రజా జీవితాలను అభివృద్ధి చేయడంలో రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్రం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఎక్స్ మీడియా వేదికగా ఆయన హామీ ఇచ్చారు. ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ కూడా సీఎం విజయ్‌కు ఎక్స్ వేదికగా అభినందనలు తెలిపారు.

### తిరుచురాపల్లి ఈస్ట్‌కు రాజీనామా

తిరుచురాపల్లి ఈస్ట్ అసెంబ్లీ నియోజకవర్గం సీటుకు తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ రాజీనామా చేశారు.

## తమిళనాట తెలుగు మహిళకు మంత్రి పదవి

### -ఆమె ఎవరంటే

చెన్నై: కీర్తన.. ప్రస్తుతం తమిళ రాజకీయాల్లో విస్తృతంగా వినిపిస్తున్న పేరిది. రాజకీయ అరంగేట్రంలోనే 108 స్థానాల్లో జయకేతనం ఎగురవేసిన తమిళగ వెట్రిగ కళగం (టీవీకే) పార్టీలో 22 మంది మహిళా ప్రజాప్రతినిధులు ఉన్నారు. 9 మంది మంత్రుల్లో కేవలం తెలుగమ్మాయి కీర్తనకే మంత్రి మండలిలో చోటు దక్కడం విశేషం. అసలెవరీ కీర్తన? ఆమె రాజకీయ నేపథ్యాన్ని పరిశీలిస్తే... తమిళనాడులో టీవీకే ప్రభుత్వం కొలువుదీరింది. విజయ్ క్యాబినెట్‌లో ఇప్పుడు అందరూ కీర్తన గురించే మాట్లాడుకుంటున్న విషయం తెలిసిందే. కేవలం 29 ఏళ్ల వయసులోనే చట్టసభలో గర్జించబోతున్న యువ కెరటం సెల్వి ఎస్.కీర్తన. తమిళ రాజకీయ చరిత్రలో ఓ కొత్త అధ్యాయం మొదలైంది. అతిపిన్న వయసులోనే మంత్రిగా బాధ్యతలు స్వీకరిస్తూ కొత్త రికార్డు లిఖించబోతున్నారామె. ఎలాంటి రాజకీయ వారసత్వం లేకుండా ఓ సామాన్య నేపథ్యం నుంచి వచ్చి.. తన విద్యాబలంతో రాష్ట్ర కేబినెట్‌లో అత్యంత పిన్న వయస్కురాలైన మంత్రిగా ఆమె ఎంపిక కావడం ఓ చారిత్రక ఘట్టం. సీఎం విజయ్ టీమ్‌లో ఆమె నవతరం ప్రతిభకు నిదర్శనంగా నిలుస్తున్నారు. కీర్తన తిరువళ్లూరు నియోజకవర్గం నుంచి బరిలోకి దిగి మంచి మెజారిటీతో విజయం సాధించారు. ఇక ఇప్పుడు విజయ్ క్యాబినెట్‌లో ఆమెకు సాంఘిక సంక్షేమ శాఖను కేటాయించినట్టు సమాచారం. 2024లో ఏపీ అసెంబ్లీ ఎన్నికలో నూ టీడీపీ గెలుపు కోసం కీర్తన పనిచేశారు. ఆమె తండ్రి కూడా రాజకీయ నాయకుడే అయినా.. నేరుగా జనాల్లోకి వెళుతూ తండ్రిని మించిన తనయ అనిపించుకున్నారామె. కీర్తన రాజకీయ నాయకురాలు మాత్రమే కాదు.. ఓ విద్యావంతురాలైన మేధావి కూడా. ఎమ్మెస్సీ పట్టభద్రురాలైన ఆమెకు చదువుకునే రోజుల నుంచే సమాజం, ప్రజా సమస్యల పట్ల చక్కటి అవగాహన ఉంది. రాజకీయాలను అధికారంలా కాకుండా.. ప్రజలకు సేవ చేసే బాధ్యతగా భావించారు. డిగ్రీలు పూర్తిచేసిన తర్వాత చాలామంది కార్పొరేట్ ఉద్యోగాల వైపు వెళ్తుండగా.. ఆమె మాత్రం క్షేత్ర స్థాయిలో ప్రజల కష్టాలను అర్థం చేసుకునే దిశగా ముందడుగేశారు. మార్పు కోసం తపించే యువతకు ఆమె ఒక ప్రతినిధిగా మారి.. రాష్ట్ర రాజకీయాల్లో నేడు తనకంటూ ప్రత్యేక గుర్తింపు దక్కించుకున్నారు.



# పాక్‌లో ఆత్మాహుతి దాడి



❑ 15 మంది పోలీసుల మృతి

ఇస్లామాబాద్: పాకిస్థాన్‌లోని బన్నులో ఆత్మాహుతి దాడి చోటుచేసుకుంది. శనివారం అర్ధరాత్రి ఓ సూసైడ్ బాంబర్ పేలుడు పదార్థాలు ఉన్న వాహనంతో ఫతే ఖేల్ పోలీస్ చెక్‌పాయింట్‌ను ఢీకొట్టాడు. దీంతో భారీ పేలుడు సంభవించింది. పేలుడు కారణంగా 15 మంది పోలీసులు ప్రాణాలు కోల్పోగా.. ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న రెస్క్యూ టీమ్ హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరకుంది. శిథిలాల కింద చిక్కుకున్న ముగ్గురిని బయటకు తీసి, ఆస్పత్రికి తరలించింది. రాత్రి మొత్తం రెస్క్యూ ఆపరేషన్ కొనసాగింది. ఈ ఆత్మాహుతి దాడిలో ప్రాణాలు కోల్పోయిన పోలీసులను రెహ్మత్ అయాజ్, సనాఉల్లా, నియాజ్ అలీ, హబీబ్, సాదుల్లా జన్, కమ్రాన్, సికిందర్, కమ్రాన్, నూరుల్లా, అబీబ్ జానీ, ఇమ్రాన్, కలీముల్లా, సాధిక్ ఉల్లా, మునిర్ ఆలమ్ ఖాన్, రెహ్మతుల్లా ఖాన్, ఫారుఖ్‌గా గుర్తించారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. పోలీసులు ఈ సంఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. స్థానిక మీడియా కథనాల ప్రకారం.. పేలుడు ధాటికి చెక్ పాయింట్‌కు దగ్గరలోని ఇళ్లు, ఇతర కట్టడాలు దెబ్బతిన్నాయి. సాక్షులు తెలిపిన ప్రకారం పేలుడు కారణంగా ఇళ్ల పైకప్పులు ఎగిరిపోయాయి.



# బల్క్ క్యారియర్‌పై దాడి

## ఖతార్ సమీపంలో ఘటన

పశ్చిమాసియా ప్రాంతంలో ఉద్రిక్తతలు కొనసాగుతూనే ఉన్నాయి. తాజాగా ఖతార్‌కు సమీపంలోని ఓ బల్క్ క్యారియర్‌పై దాడి జరిగింది. ఖతార్ రాజధాని దోహాకు సమీపంలో ఈ ఘటన జరిగింది. పెద్ద మొత్తంలో కంటైనర్లను తీసుకొస్తున్న ఓ నౌకపై డ్రోన్ లేదా క్షిపణితో దాడి చేసినట్లు తెలుస్తోంది. అయితే ఆ దాడికి పాల్పడింది ఎవరనే విషయంలో స్పష్టత లేదు. దోహాకు 21 నాటికల్ మైళ్ల దూరంలో సరకును తరలిస్తున్న నౌకను డ్రోన్ లేదా క్షిపణి ఢీకొట్టడంతో మంటలు వ్యాపించాయని యూకే మారిటైమ్ ట్రేడ్ ఆపరేషన్స్ వెల్లడించింది. సిబ్బంది వెంటనే స్పందించి మంటలను ఆర్పేశారు. దీంతో ప్రాణనష్టం తప్పింది. అయితే ఈ నౌక ఏ దేశానికి చెందినది, ఎక్కడి నుంచి ఎక్కడకు వెళ్తోంది అని విషయంపై సమాచారం లేదు. అమెరికా-ఇరాన్ మధ్య ప్రస్తుతం కాల్పుల విరమణ ఒప్పందం అమల్లో ఉంది. ఇరాన్ పోర్టులు, నౌకలపై దిగ్బంధనానికి అమెరికా తాత్కాలిక విరామం ప్రకటించింది. ఈ తరుణంలో పర్షియన్ గల్ఫ్‌లో జరిగిన ఈ దాడి పలు ఉద్రిక్తతలకు కారణంగా మారింది. ఈ ఘటనపై పూర్తి సమాచారం బయటకు రావాల్సి ఉంది. ఈ దాడిపై ఆయా దేశాలు ఎలా స్పందిస్తాయో చూడాలి.

# ఇరాక్‌లో ఇజ్రాయెల్ రహస్య స్థావరం

## గొర్రెల కాపరి ఎలా గుర్తించాడంటే...



ఇరాక్: ఇరాక్ పశ్చిమ ఎడారి ప్రాంతంలో జనసంచారం చాలా తక్కువగా ఉంటుంది. అలాంటి చోట స్థానిక గొర్రెల కాపరి ఏదో అసాధారణమైన దాన్ని గమనించాడు. హెలికాప్టర్లు తక్కువ ఎత్తులో ఎగురుతున్నాయి. మారుమూల ప్రాంతంలో వింత కార్యకలాపాలు జరుగుతున్నాయి. తన దేశంలో ఇజ్రాయెల్ నిర్మించిన ఒక రహస్య స్థావరాన్ని తాను అనుకోకుండా కనుగొన్నానని అతడికి అప్పటికి తెలియదు. ఆ ప్రాంతం గురించి ఇరాక్ దళాలకు అతడు సమాచారం ఇవ్వడంతో అసలు కథ బయటపడింది. ఇరాన్‌పై వైమానిక దాడుల కోసం ఇరాక్‌లో ఇజ్రాయెల్ ఓ రహస్య సైనిక స్థావరం ఏర్పాటు చేసినట్లు 'వాల్‌స్ట్రీట్ జర్నల్' తాజాగా ఓ కథనం వెలువరించింది. ఆ విషయం ఇరాక్ ప్రభుత్వానికి తెలియదట. అయితే అమెరికాకు మాత్రం తెలుసట. ఇరాన్‌పై దాడులు చేసేందుకు వీలుగా ఫిబ్రవరి నెలలోనే ఈ తాత్కాలిక స్థావరాన్ని ఇరాక్‌లో ఇజ్రాయెల్ ఏర్పాటు చేసిందట. ఈ స్థావరం ఇజ్రాయెల్ వైమానిక దళాలకు లాజిస్టిక్ హబ్‌గా పనిచేసింది. అక్కడ ప్రత్యేక కమాండో బలగాలు, రెస్క్యూ టీమ్‌లు కూడా ఉన్నాయని సమాచారం. శత్రు భూభాగంలో విమానాలు కూలిన సందర్భాల్లో పైలట్లను రక్షించేందుకు అక్కడ ప్రత్యేక ఏర్పాట్లు కూడా చేసినట్లు తెలుస్తోంది. ఆ స్థావరాన్ని గొర్రెల కాపరి గుర్తించి సమాచారం అందించిన తర్వాత ఇరాకీ దళాలు అక్కడకు చేరుకున్నాయట. ఆ దళాలపై ఇజ్రాయెల్ కాల్పులు జరిపిందట. ఆ కాల్పుల్లో ఒక ఇరాకీ సైనికుడు ప్రాణాలు కోల్పోయాడట. ఈ ఘటనపై దర్యాప్తు ముందుకు సాగకుండా ఇరాక్ ప్రభుత్వాన్ని ఇజ్రాయెల్ సైన్యం నిరోధించ గలిగిందని 'వాల్‌స్ట్రీట్ జర్నల్' పేర్కొంది. అయితే ఆ దాడిలో అమెరికా ప్రమేయం లేదని స్పష్టం చేసింది.

## లెబనాన్‌పై ఇజ్రాయెల్ వైమానిక దాడులు: ఐదుగురి మృతి

పశ్చిమాసియాలోని ఇజ్రాయెల్, హెజ్‌బొల్లా మధ్య ఉద్రిక్త పరిస్థితులు మరోసారి తీవ్రరూపం దాల్చాయి. దక్షిణ లెబనాన్‌లో ఇజ్రాయెల్ నిర్వహించిన వైమానిక దాడుల్లో కనీసం ఐదుగురు మరణించినట్లు సమాచారం. దీనికి ప్రతిస్పందనగా హెజ్‌బొల్లా.. ఉత్తర ఇజ్రాయెల్ వైపు రాకెట్లు ప్రయోగించింది. దీంతో మరోసారి పరిస్థితులు ఉద్రిక్తతంగా మారాయి ఉత్తర ఇజ్రాయెల్‌లోని సైనిక స్థావరాలపై రాకెట్లు, డ్రోన్లతో దాడులు చేపట్టింది. ఆ రాకెట్లలో ఎక్కువ శాతం బహిరంగా ప్రదేశాల్లో పడడంతో పెద్దగా నష్టం జర గలేదని ఇజ్రాయెల్ తెలిపింది. అయితే ఇద్దరు సైనికులు గాయపడినట్లు సమాచారం.

# ఒక్కసారిగా పేలిన బోటు

## మియామిలో ఎగిరిపడిన ప్రయాణికులు

ఫ్లోరిడా: అమెరికాలోని ఫ్లోరిడా రాష్ట్రంలో బోటు అనుమానాస్పద పేలుడు ఘటన కలకలం రేపింది. మియామి నగరంలోని ప్రసిద్ధ హాలోవర్ సాండ్‌బార్ సమీపం బిస్కేన్ బే ప్రాంతంలో ఈ ఘటన చోటు చేసుకుంది. సుమారు 14 మంది పర్యాటకులు బోటులో ప్రయాణిస్తుండగా ఒక్కసారిగా పేలుడు సంభవించింది. ఈ ప్రమాదంలో 11 మంది గాయపడ్డారు. బాధితుల్లో కొంతమందికి తీవ్రగాయాలైనట్లు స్థానిక అధికారులు తెలిపారు. బోటులో గ్యాస్ లీకేజీ కారణంగానే పేలుడు జరిగి ఉండొచ్చని అనుమానిస్తున్నారు. హాలోవర్ సాండ్‌బార్ ప్రాంతం పర్యాటకులతో ఎప్పుడూ రద్దీగా ఉంటుంది. ముఖ్యంగా వారాంతాల్లో ఇక్కడికి సందర్శకులు భారీ వస్తుంటారు. అయితే, శనివారం నాడు పర్యాటకులతో వెళ్తున్న ఓ చార్టర్ బోటులో అకస్మాత్తుగా పేలుడు సంభవించింది. ఈ పేలుడు ధాటికి బోటు నుంచి ప్రయాణికులు ఎగిరి నీటిలో పడ్డారు. ఒక్క సారిగా భారీ పేలుడు జరగడంతో చుట్టుపక్కల ఉన్న పర్యాటకులంతా తీవ్ర ఆందోళనకు గురయ్యారు. సమాచారం అందుకున్న మియామి డేడ్ ఫైర్ రెస్క్యూ బృందాలు వెంటనే ఘటనాస్థలికి చేరుకున్నాయి. అనంతరం 11 మంది బాధితులను సమీప ఆస్పత్రులకు తరలించారు. ఈ ఘటనపై ఫ్లోరిడా ఫిష్ అండ్ వైల్డ్‌లైఫ్ కన్జర్వేషన్ కమిషన్ అధికారులు కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నారు. పేలుడుకు గల కారణాలపై ఆరా తీస్తున్నారు. బోటులో గ్యాస్ లీకేజీ కారణంగానే పేలుడు జరిగి ఉండొచ్చని ప్రాథమికంగా అంచనా వేస్తున్నారు.



# హంగేరి ప్రధాని ప్రమాణస్వీకారం

హంగేరీ కొత్త ప్రధానిగా పీటర్ మాగ్యార్ ప్రమాణ స్వీకారం చేసిన వేడుకలో ఓ మంత్రి చేసిన డాన్స్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ వీడియో ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా నెటిజన్ల దృష్టిని ఆకర్షిస్తోంది. బుడాపెస్ట్‌లోని హంగేరీ పార్లమెంట్ భవనం వెలుపల జరిగిన ఈ వేడుకలో రాజకీయ నేత జోల్ట్ హెగడస్ అద్భుతంగా డ్యాన్స్ చేశారు. 45 ఏళ్ల మాగ్యార్ శనివా రం నాడు హంగేరీ ప్రధానమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. 16 ఏళ్ల విక్టర్ ఓర్బన్ పాలనకు ముగింపు పలికారు. ఏప్రిల్ 12న జరిగిన పార్లమెంటరీ ఎన్నిక లలో మాగ్యార్‌కు చెందిన టిస్జా పార్టీ 199 స్థానాలకు గాను 141 స్థానాలను కైవసం చేసుకుని భారీ విజయాన్ని సాధించింది. శనివారం కొత్త ప్రధానిగా మాగ్యార్ ప్రమాణ స్వీకారం చేశారు.



### - వేదికపై మంత్రి హెగడస్ సూపర్ డ్యాన్స్

మాగ్యార్ ప్రసంగం అనంతరం మంత్రి జోల్ట్ ఉత్సాహభరితంగా డ్యాన్స్ చేశారు. మాగ్యార్ కొత్త ప్రభుత్వంలో ఆరోగ్య మంత్రిత్వ శాఖకు జోల్ట్ హెగడస్ నాయకత్వం వహించనున్నట్లు సమాచా రం. డాన్యూబ్ నది ఒడ్డున గుమిగూడిన పదివేల మంది మద్దతుదారుల ముందు హెగడస్ తనదైన శైలిలో నృత్యం చేస్తూ కనిపించారు. వేడుకల్లో పాలుపంచుకున్న ఇతర చట్టసభ సభ్యులతో పాటు మాగ్యార్ కూడా చప్పట్లు కొట్టి అభినందించారు. ఇంతకు ముందు కూడా పలు సందర్భా లలో కూడా హెగడస్ తన నాట్యంతో అందర్నీ ఆకట్టుకున్నారు.

## రన్‌వేపై పాదాచారిని ఢీకొట్టిన విమానం

అమెరికాలోని డెన్వర్ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఒక ప్రమాదం చోటుచేసుకుంది. ఫ్రాంటియర్ ఎయిర్‌లైన్స్‌కు చెందిన ఎయిర్‌బస్ A321 విమానం డెన్వర్ నుంచి లాస్ ఏంజిల్స్‌కు బయలుదేరడానికి రన్‌వేపై వేగంగా వెళ్తోంది. అదే సమయంలో ఓ వ్యక్తి.. భద్రతా కంచెను దాటి రన్‌వేలోకి ప్రవేశించాడు. దీంతో చివరకు విమానం ఢీకొని మరణించినట్లు విమానాశ్రయ అధికారులు తెలిపారు. విమాన సిబ్బంది సమయస్ఫూర్తితో వ్యవహరించి అత్యవసర ద్వారాల ద్వారా ప్రయాణికులందరినీ సురక్షితంగా కిందకు దించారు.



చైతన్యరథం



## ఆసియా క్రీడా బృందంలో
# లాహిరి, ఈశ్వా

హైదరాబాద్: తెలంగాణ సెయిలర్లు కొమరవెల్లి లాహిరి, సురగాని ఈశ్వా ఆసియా క్రీడల అర్హత ప్రమాణాన్ని అందుకున్నారు. వైఏఐ ఆసియా క్రీడల సెలక్షన్ ట్రయల్స్‌లో 20 ఈఆర్ఎస్ యూత్ కేటగిరిలో ఈ తెలుగమ్మాయిలు అగ్రస్థానంలో నిలిచారు. లాహిరి, ఈశ్వా అంతర్జాతీయ ట్రైనింగ్ సర్క్యూట్‌కు ఎంపికయ్యారని.. జులైలో ప్రకటించే భారత తుది జట్టులో చోటు దక్కించుకోవడం లాంఛనమే అని హైదరాబాద్ సెయిలింగ్ క్లబ్ అధ్యక్షుడు సుహీమ్ షేక్ చెప్పారు. లాహిరి స్వస్థలం సిద్ధిపేట. ఈశ్వా సొంత ఊరు చిలుకూరు. లాహిరిది పేద కుటుంబం. తండ్రి క్షురకుడు. కొవిడ్ సమయంలో భర్తకు అండగా ఉండడం కోసం లాహిరి తల్లి కవిత సెయిలింగ్ క్లబ్లో వంట చేసేది. ఆ సమయంలోనే లాహిరికి సెయిలింగ్‌పై ఇష్టం ఏర్పడింది. మరోవైపు ఈశ్వాకు తండ్రి లేడు. ఆమె తల్లి మాధవి ఒక కర్మాగారంలో రోజు కూలీగా పనిచేస్తోంది. సెయిలింగు ఇష్టపడడంతో ఆమె కుమార్తెను హైదరాబాద్ క్లబ్‌కు తీసుకొచ్చింది. ఎంతోమంది పేద క్రీడాకారులను సెయిలర్లుగా మలిచిన హైదరాబాద్ సెయిలింగ్ క్లబ్.. ఈశ్వాకు కూడా అవకాశం ఇచ్చింది. లాహిరి, ఈశ్వా స్థిరంగా కొన్నాళ్లుగా జాతీయ స్థాయిలో రాణిస్తున్నారు.

## బీసీసీఐ ఆదేశాల వెనుక...!



బెంగళూరు: ఐపీఎల్ మ్యాచ్‌ల సందర్భంగా ఆటగాళ్లు, సహాయ సిబ్బంది, జట్టు అధికారుల హోటల్ గదుల్లోకి అనధికార వ్యక్తుల ప్రవేశాన్ని నిషేధిస్తూ బీసీసీఐ ఆదేశాలు జారీ చేయడం వెనుక బలమైన కారణాలే ఉన్నట్టు తెలుస్తోంది. హోటళ్లకు వస్తున్న కొందరు వ్యక్తులు అనుమతి లేని ప్రదేశాల్లో రీల్స్ చేయడం, ఆటగాళ్లతో కలిసి రాత్రి పార్టీలకు వెళ్తుండడం బీసీసీఐ దృష్టికి వచ్చినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా హార్దిక్ పాండ్య సహా కొందరు క్రికెటర్ల గర్ల్‌ఫ్రెండ్స్ మైదానాల్లోకి కూడా వచ్చి హడావుడి చేయడాన్ని బీసీసీఐ తీవ్రంగా పరిగణించినట్టు సమాచారం. మరోవైపు ఐపీఎల్ జట్లు, ఆటగాళ్ల ప్రచార వీడియోల కోసం వస్తున్న సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్లు అనుమతి లేని ప్రదేశాలకు వెళ్లి రీల్స్ చేసినట్టు బీసీసీఐ గుర్తించింది. ఆటగాళ్లు, సహాయ సిబ్బంది, అధికారులు.. అమ్మాయిల ఉచ్చులో పడి మ్యాచ్‌లకు సంబంధించిన సమాచారాన్ని బయటికి పొక్కేలా చేసే ప్రమాదం ఉందని బీసీసీఐ అవినీతి నిరోధక బృందం హెచ్చరించడంతో బోర్డు షరతులు విధించినట్టు ఐపీఎల్ వర్గాలు తెలిపాయి.

## కృనాల్ పాండ్యా వీరోచిత పోరాటం
# ముంబైపై బెంగళూరు ఉత్కంఠ విజయం




పంతొమ్మిదో సీజన్‌లో మరో ఉత్కంఠ పోరు అభిమానులను అలరించింది. లో స్కోరింగ్ మ్యాచ్‌లో ముంబై ఇండియన్స్‌పై ఆర్సీబీని అదిరే విక్టరీ కొట్టింది. బ్యాటింగ్‌కు అనుకూలించని పిచ్ మీద టాపార్డర్ విఫలమైనా కృనాల్ పాండ్యా (73) ఒంటరి పోరాటంతో బెంగళూరును గట్టెక్కించాడు. కానీ పట్టువదలని ముంబై బౌలర్లు డెత్ ఓవర్లలో పకడ్బందీగా బౌలింగ్ చేయడంతో చివరి ఓవర్ కీలకమైంది. భువనేశ్వర్ (7 నాటౌట్) సిక్సర్ కొట్టగా.. చివరి బంతికి రసిక్ దార్ సలాం (3 నాటౌట్) రెండు పరుగులు తీయడంతో ముంబైకి ఓటమి తప్పలేదు.

ప్లే ఆఫ్స్ రేసులో వెనకబడిన ఆర్సీబీ కీలక మ్యాచ్‌లో పంజా విసిరింది. రాయ్‌పూర్‌లో ముంబై ఇండియన్స్‌ను ఆఖరి ఓవర్ థ్రిల్లర్‌లో చిత్తు చేసిన బెంగళూరు 14 పాయింట్లతో ముందంజ వేసింది. అయితే ఈ విజయం అంత తేలికగా ఏమీ రాలేదు. టాపార్డర్ విఫలమైనా.. కృనాల్ పాండ్యా (73) అద్భుత అర్ధశతకంతో గెలుపులో కీలక పాత్ర పోషించాడు. ముంబైని 166కే కట్టడి చేసిన ఆర్సీబీ ఇన్నింగ్స్ కూడా తడబడుతూనే సాగింది. విరాట్ కోహ్లీ (0) గోల్డెన్ డకవ్వగా.. ఇంప్యాక్ట్ సబ్ దేవ్‌దత్ పడిక్కల్(12)ను ఔట్ చేసి ఒత్తిడిలో పడేశాడు. బ్యాటింగ్‌కు ఏమాత్రం అనుకూలించని పిచ్ మీద అపసోపాలు పడిన జాకబ్ బెథెల్ (27), కెప్టెన్ రజత్ పాటిదార్ (8) ఆర్సీబీని ఆదుకోవాలనుకున్నారు.

కానీ పాటిదార్‌ను బాస్చ్ బోల్తా కొట్టించాడు. అనంతరం కృనాల్ పాండ్యా(73) జతగా సమయోచితంగా ఆడిన బెథెల్ స్కోర్ దాటించాడు. క్రీజునంటుకొని నాలుగో వికెట్‌కు 52 రన్స్ జోడించిన ఈ ద్వయాన్ని బాస్చ్ విడదీశాడు. జితేష్ శర్మ (18) ధాటిగా ఆడే క్రమంలో ఔటవ్వగా డేంజరస్ టిమ్ డేవిడ్ (0) గోల్డెన్ డక్‌గా వెనుదిరి గాడు. అంతే... అప్పటిదాకా ఆర్సీబీ చేతుల్లో ఉన్న మ్యాచ్ కాస్త ముంబై వైపు మళ్లింది. ఓవైపు కండ రాల నొప్పితో బాధ పడుతూనే గజన్‌ఫర్ వేసిన 18వ ఓవర్లో రెండు సిక్సర్లతో మళ్లీ బెంగళూరును పోటీలోకి తెచ్చాడు. కానీ బుమ్రా మూడు రన్నే ఇవ్వగా చివరి ఓవర్లో 15 పరుగులు అవసరమయ్యాయి. రొమారియో షెపర్డ్ ఔటైనా...భువనేశ్వర్ (7 నాటౌట్) సిక్సర్‌తో ముంబై డీలా పడింది. చివరి బంతికి రసిక్‌దార్ సలాం(3 నాటౌట్) రెండు పరు గులు తీయడంతో ఆర్సీబీ జయకేతనం ఎగురవేసింది.

# క్రికెట్‌లోనే కాదు...
# పన్ను చెల్లింపులోనూ ధోనీయే టాప్!



మైదానంలో సిక్సర్లతో విరుచుకుపడే 'థాలా' ఎంఎస్ ధోనీ ఇప్పుడు పన్ను చెల్లింపులోనూ సత్తా చాటారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి బిహార్, జార్ఖండ్ రాష్ట్రాల్లో అత్యధికంగా పన్ను చెల్లించిన వ్యక్తిగా ఆయన నిలిచారు. వరుసగా పలు ఏళ్లుగా ఈ స్థానాన్ని నిలబెట్టుకుంటూ బాధ్యతాయుతమైన పౌరుడిగా ఆయన అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు. క్రికెట్ నుంచి రిటైర్ అయినా ధోనీ బ్రాండ్ వాల్యూ ఏమాత్రం తగ్గలేదని ఈ గణాంకాలు నిరూపిస్తున్నాయి. మహేంద్ర సింగ్ ధోనీ కేవలం క్రికెట్ పిచ్‌కే పరిమితం కాకుండా ఆర్థిక క్రమశిక్షణలోనూ తానేంటో నిరూపించుకుంటున్నారు. తాజాగా ఆదాయపు పన్ను శాఖ అధికారులు వెల్లడించిన వివరాల ప్రకారం... బిహార్, జార్ఖండ్ రీజియన్‌లో 2025-26 ఆర్థిక సంవత్సరానికి ధోనీ అత్యున్నత వ్యక్తిగత పన్ను చెల్లింపుదారుడిగా నిలిచారు. గత కొన్ని సంవత్సరాలుగా ధోనీ ఈ నెం.1 స్థానాన్ని ఎవరికీ వదలడం లేదు. రాంచీలో జరిగిన ఒక మీడియా సమావేశంలో ఆదాయపు పన్ను శాఖ ప్రిన్సిపల్ చీఫ్ కమిషనర్ డాక్టర్ డి.సుధాకరరావు ఈ విషయాన్ని అధికారికంగా ప్రకటించారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో బీహార్, జార్ఖండ్ రాష్ట్రాల నుంచి మొత్తం రూ.20వేల కోట్ల పన్ను వసూలు కాగా అందులో జార్ఖండ్ నుంచే రూ. 12వేల కోట్లు వచ్చాయి. ఈ మొత్తంలో వ్యక్తిగత పన్ను చెల్లింపుదారుల జాబితాలో ధోనీ అగ్రస్థానంలో ఉన్నారని ఆయన వివరించారు.

# చెన్నై చిన్నోడు... చెలరేగాడు
## 13 బంతుల్లో హాఫ్ సెంచరీతో ఉర్విల్ పటేల్ రికార్డు



ఐపీఎల్‌లో అన్‌క్యాప్డ్ ప్లేయర్ ఉర్విల్ పటేల్ చరిత్ర సృష్టించాడు. పంతొమ్మిదో సీజన్లో తొలిసారి బ్యాట్ ఝుళిపించిన ఈ చెన్నై చిన్నోడు రికార్డు అర్ధ శతకంతో రికార్డు నెలకొల్పాడు. చెపాక్ స్టేడియంలో పూనకం వచ్చినట్టే ఆడిన ఉర్విల్.. 13 బంతుల్లోనే యాభై రన్స్‌తో చెలరేగాడు. తద్వారా ఈ మెగా టోర్నీ చరిత్రలో అత్యంత వేగవంతమైన హాఫ్ సెంచరీతో యశస్వీ జైస్వాల్ రికార్డును సమం చేశాడీ హిట్టర్.

చెపాక్ స్టేడియంలో సిక్సర్ల వర్షం కురిపించాడు ఉర్విల్ పటేల్. లక్నో సూపర్ జెయింట్స్ బౌలర్లను ఊచకోత కోసిన ఉర్విల్.. ఎదుర్కొన్న ఎనిమిది బంతులను.. 1, 6, 6, 6, 6, 4, 6గా మలిచి అర్ధ శతకానికి చేరువయ్యాడు. అవేశ్ ఖాన్, దిగ్వేష్ రథీ బౌలింగ్‌ను తుత్తునియలు చేసిన ఉర్విల్.. షమీ, షాదాబ్‌ను ఉతికేస్తూ 13 బంతుల్లోనే హాఫ్ సెంచరీతో చరిత్ర లిఖించాడు. కోల్‌కతా నైట్ రైడర్స్‌పై 2023లో యశస్వీ జైస్వాల్ నెలకొల్పిన వేగవంతమైన ఫిఫ్టీ రికార్డును ఉర్విల్ సమం చేశాడు. కమిన్స్, కేఎల్ రాహుల్, రొమారియో షెపర్డ్ 14 బంతుల్లో అర్ధ శతకంతో ఆ తర్వాతి స్థానాల్లో కొనసాగుతున్నారు.

## 'ఫిఫా' ప్రారంభ వేడుకల్లో నోరా



న్యూఢిల్లీ: ప్రపంచ ఫుట్‌బాల్ ప్రేమికులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న '2026 ఫిఫా వరల్డ్ కప్' మెగా టోర్నీకి రంగం సిద్ధమైంది. ఈ ప్రతిష్టాత్మక టోర్నీ ప్రారంభ వేడుకల్లో బాలీవుడ్ డ్యాన్సింగ్ క్వీన్ నోరా ఫతేహి తన ప్రదర్శనతో అలరించబోతోంది. ఈ విషయాన్ని ఫిఫా తన అధికారిక ఇన్‌స్టాగ్రామ్ ఖాతా ద్వారా ధ్రువీకరించింది. అమెరికా, కెనడా, మెక్సికో దేశాలు సంయుక్తంగా ఆతిథ్యమిస్తున్న ఈ టోర్నీ జూన్ 12న ప్రారంభం కానుంది. అదే రోజు కెనడాలో జరిగే ప్రారంభ వేడుకల్లో నోరా ఫతేహి డాన్స్, పాటలతో అలరించనుంది. నోరా 2022లో ఖతార్‌లో జరిగిన వరల్డ్ కప్ ముగింపు వేడుకల్లోనూ తన పెర్ఫార్మెన్స్‌తో ప్రపంచాన్ని ఆకట్టుకుంది. ఇప్పుడు వరుసగా రెండోసారి ఈ మెగా స్టేజ్‌పై కనిపించబోతుండటం విశేషం.

చైతన్య రథం
సినిమా
సోమవారం 11 మే 2026 X

# కామెడీ డైరెక్టర్‌తో నితిన్ సినిమా



టాలీవుడ్ యంగ్ హీరో నితిన్ కెరీర్ ప్రస్తుతం కీలక దశలోకి అడుగుపెడుతోంది. వరుస పరాజయాల తర్వాత కాస్త గ్యాప్ తీసుకున్న నితిన్ ఇప్పుడు బ్యాక్ టు బ్యాక్ ప్రాజెక్ట్స్‌తో మళ్లీ ఫామ్‌లోకి రావడానికి ప్రయత్నిస్తున్నారు. ఇటీవల సితార ఎంటర్టైన్మెంట్స్ నిర్మాణంలో ఓకొత్త సినిమా షూటింగ్‌ను ప్రారంభించిన ఆయన ఈ ఏడాదిలోనే ఆ సినిమాను రిలీజ్ చేయాలని ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం. ఇదే సమయంలో కథల ఎంపికలో కూడా నితిన్ పూర్తిగా కొత్త స్ట్రాటజీతో ముందుకెళ్తున్నాడని ఇండస్ట్రీ వర్గాలు చెప్తున్నాయి.

ఇక తాజాగా నితిన్ మరో ఆసక్తికరమైన ప్రాజెక్ట్‌కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్టు సమాచారం. అనుదీప్ కేవీ దర్శకత్వంలో ఓ ఫుల్ లెంగ్త్ హిలేరియస్ ఎంటర్‌టైనర్ తెరకెక్కనుందని టాక్ వినిపిస్తోంది. జాతిరత్నాలు తరహాలో వినోదానికి పెద్దపీట వేస్తూ ఈ కథను అనుదీప్ సిద్ధం చేస్తున్నాడని తెలుస్తోంది. ప్రస్తుతం స్క్రిప్ట్ వర్క్ జరుగుతుండగా ఇప్పటికే స్టోరీ ఐడియా విన్న నితిన్ పూర్తి కథను సిద్ధం చేయాలని దర్శకుడికి సూచించినట్టు సమాచారం. ఈ ప్రతిష్ఠాత్మక సినిమాను పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజీ విశ్వప్రసాద్ నిర్మించనున్నారు.

మరోవైపు ఆయ్ డైరెక్టర్ అంజితో కూడా నితిన్ ఓ సినిమా చేయడానికి ఓకే చెప్పినట్టు సమాచారం. ఈ ప్రాజెక్ట్ షూటింగ్ వచ్చేఏడాది ప్రారంభం కానుంది. డైరెక్టర్ వీఐ ఆనంద్‌తో భారీ బడ్జెట్ సినిమా అనౌన్స్ అయినప్పటికీ ప్రస్తుతం నాన్ థియేట్రికల్ మార్కెట్ మందగమనంతో ఆ ప్రాజెక్ట్ హోల్డ్‌లో పడినట్టు తెలుస్తోంది.దీంతో నితిన్ తన ఫోకస్‌ను ఇతర ప్రాజెక్టులపై మళ్లించినట్టు సమాచారం.

# జన నాయగన్ ఎప్పుడంటే!
## విడుదలపై నిర్మాత క్లారిటీ



ప్రముఖ నటుడు, తమిళగ వెట్రి కళగం (టీవీకే) అధినేత విజయ్ ఆదివారం తమిళనాడు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. గత కొన్ని దశాబ్దాలుగా ఉన్న ద్రవిడ పార్టీల ఆధిపత్యానికి తెరదించుతూ ప్రభంజనం సృష్టించారు. ఈ సందర్భంగా ఆయన నటించిన చివరి చిత్రం 'జన నాయగన్' విడుదలపై అభిమానుల్లో నెలకొన్న ఉత్కంఠకు సంబంధించి చిత్ర నిర్మాత కీలక అప్‌డేట్ ఇచ్చారు. ప్రమాణ స్వీకారోత్సవానికి హాజరైన 'జన నాయగన్' నిర్మాత కేవీఎన్ మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. విజయ్ ఇప్పుడు కేవలంసినిమా నాయకుడు మాత్రమే కాదని, తమిళనాడు ప్రజలందరికీ 'జన నాయగన్' అయ్యారని సంతోషం వ్యక్తం చేశారు. సెన్సార్ నిబంధనల కారణంగా ఈ వ్యవహారం న్యాయస్థానం వరకు వెళ్లిందని, దీని కోసం ప్రత్యేకంగా ఒక రివైజింగ్ కమిటీ ఏర్పాటయిందని సమాచారం. ఈ కమిటీ ఇచ్చే రిపోర్టు ఆధారంగానే మూవీ రిలీజ్ డేట్ ఖరారు అవుతుందని చెప్పారు.

హెచ్.వినోద్ దర్శకత్వంలో తెరకెక్కిన 'జన నాయగన్' చిత్రం విజయ్ కెరీర్‌లో 69వ, చివరి చిత్రం. రాజకీయాల్లోకి పూర్తిస్థాయిలో ప్రవేశించక ముందే ఈ సినిమా విడుదల కావాల్సి ఉన్నప్పటికీ కొన్ని కారణాల వల్ల జాప్యం జరిగింది. తాజాగా ఆయన సీఎం కావడంతో ఈ చిత్రంపై అంచనాలు భారీగా పెరిగాయి. విజయ్ పుట్టినరోజు సందర్భంగా జూన్ 22న ఈ చిత్రాన్ని విడుదల చేసే అవకాశం ఉన్నట్టు పరిశ్రమ వర్గాల టాక్.

# డిప్రెషన్‌తోనూ లాభాలు
## పూరీ జగన్నాథ్ విశ్లేషణ

సమాజం, మానవ సంబంధాలపై నిరంతరం తనదైన శైలిలో స్పందించే ప్రముఖ దర్శకుడు పూరీ జగన్నాథ్ తాజాగా 'డిప్రెషన్' అనే అంశంపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. డిప్రెషన్ అనేది కేవలం ప్రతికూలమైనది మాత్రమే కాదని, దానివల్ల కొన్ని పరోక్ష లాభాలు కూడా ఉన్నాయని అభిప్రాయపడ్డారు. అవేమిటంటే...



ఉరుకుల పరుగుల జీవితంలో డిప్రెషన్ మనల్ని ఒక్కసారిగా స్లో చేస్తుంది. ఇది ఒక రకమైన బ్రేక్ లాంటిది. డిప్రెషన్‌లో ఉన్నప్పుడు మనుషులకు దూరంగా ఒంటరిగా ఉంటాం. ఆ సమయంలో మన అలవాట్లు, సంబంధాలు, మనం వెళ్తున్న దారి గురించి మనల్ని మనం ప్రశ్నించుకునే అవకాశం దొరుకుతుంది.

మనం గతంలో చేసిన తప్పులు, ఇతరులతో ప్రవర్తించిన తీరుపై ఒక స్పష్టత వస్తుంది. గతంలో మనం సీరియస్‌గా తీసుకున్న విషయాలు ఎంత చిన్నవో అప్పుడు అర్థమవుతాయి.

ఒకసారి డిప్రెషన్‌ను అనుభవించిన వ్యక్తికి ఇతరుల బాధలు, ఫీలింగ్స్ బాగా అర్థమవుతాయి. దీనివల్ల వారిలో ఇతరుల పట్ల దయ, ప్రేమ పెరుగుతాయి. ఒకవేళ మీరు ఆర్టిస్ట్ లేదా రైటర్ అయితే డిప్రెషన్ నుంచి బయటపడిన తర్వాత మీ పనితీరు మరింత మెరుగ్గా, లోతుగా ఉంటుంది. అయితే డిప్రెషన్ పూర్తిగా మంచిదని భావించకూడదని హెచ్చరించారు.

నిద్రలేమి, తీవ్రమైన మానసిక వ్యథ ఉంటే అది ప్రమాదకరం. జీవితంలో బాధలు శాశ్వతం కాదని, ఆ బ్యాలెన్స్ మనం చూసుకోవాలి.

ప్రముఖుల ఉదాహరణలు:

జిమ్ క్యారీ: పేదరికంలో పుట్టి డిప్రెషన్‌కు గురైన ఆయన అందరినీ నవ్వించాలనే పట్టుదలతో గొప్ప నటుడయ్యారు.

లేడీ గాగా: తిరస్కరణకు గురై బాధలో ఉన్నప్పుడు తన ఆవేదనను పాటల రూపంలో మార్చి ప్రపంచ ప్రఖ్యాతి పొందారు.

అబ్రహం లింకన్: తీవ్రమైన డిప్రెషన్‌తో బాధపడినప్పటికీ దానిని జయించి ప్రపంచం గర్వించే గొప్ప నాయకుడయ్యారు.

"మీ ఫీలింగ్స్, మీ బాధలు నిజమే కావచ్చు.. కానీ అవి శాశ్వతం కాదు" అని చెబుతూ పూరీ జగన్నాథ్ తన విశ్లేషణను ముగించారు.



## ఇక్కడ నేర్చుకున్నది అక్కడ ప్రదర్శిస్తా: దిశా పటానీ

తన అంద చందాలతో హిందీలో క్రేజీ కథానాయికగా అలరిస్తోంది దిశా పటానీ. ఆమె హాలీవుడ్లోకి కూడా అడుగుపెట్టిన సంగతి తెలిసిందే. 'స్టాటిగార్డ్స్ వర్సెస్ హోలీగార్డ్స్' (సాగా)లోని మొదటి చిత్రం 'ది పోర్టల్ ఆఫ్ ఫోర్స్'లో దిశా నటిస్తోంది. ఇందులో ఆమె జెస్సికా పాత్రను పోషిస్తున్నట్టు ట్రైలర్‌తో స్పష్టమైంది. ఈ చిత్రం గురించి దిశా మాట్లాడుతూ..."ఇదిచాలా ప్రత్యేకమైన ప్రాజెక్టు. ట్రైలర్ కోసం ఎంతో ఆసక్తిగా ఎదురుచూశాను. తొలి అంతర్జాతీయ చిత్రం. మొదట థ్రిల్లింగ్ అనిపించినా తర్వాత కొంచెం భయం వేసింది. కానీ దీనివల్ల నటిగా నా నైపుణ్యాన్ని అన్వేషించుకునే అవకాశం లభించింది. అనుభవజ్ఞులైన, విభిన్నమైన నటీనటులతో కలిసి పని చేయడం ఒక గొప్ప పాఠం నేర్పింది. కథ చెప్పడం అనేది భాష భౌగోళిక సరిహద్దులకు అతీతమైనది. నటనలోని నిజాయితీనే విశ్వవ్యాప్తంగా ఉన్న ప్రేక్షకులకు మరింత దగ్గర చేస్తుంది. స్వదేశంలో నేను నేర్చుకున్న దానిని ప్రపంచ వేదికపైకి తీసుకొచ్చే అవకాశం ఈ సినిమా కల్పించింది' అని చెప్పింది. స్పేస్, టైరస్ గిబ్సన్, డాల్ఫ్ బండ్ గ్రెన్లతో కలిసి దిశా ఇందులో నటిస్తోంది.సూపర్ నేచురల్ యాక్షన్ థ్రిల్లర్గా తెరకెక్కుతోన్న ఈ చిత్రానికి కెవిన్ స్పేసీ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ ఏడాది విడుదల కానుంది సినిమా. దిశా త్వరలోనే నటుడు ఇమ్రాన్ హష్మీ సరసన 'ఆవరాపన్ 2 చిత్రంతో ప్రేక్షకుల్ని అలరించడానికి ముస్తాబవుతోంది. అగ్రహీరో అక్షయ్‌కుమార్ 'వెల్కమ్ టు ది జంగిల్'లోనూ నటిస్తోంది.

## అమ్మ తర్వాతే దైవం

కనిపించే దైవం కూడా కనిపెంచిన మాతృమూర్తి తర్వాతే అంటూ మాతృ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ప్రముఖ నటుడు చిరంజీవి. "అమ్మ.. మన మొదటి గురువు, ధైర్యం. మన విజయాల వెనుక త్యాగం, మన ప్రతి అడుగులోనూ నిశ్శబ్దంగా నిలిచే ఆశీర్వాదం అమ్మదే. మనకన్నా మనల్ని ఎక్కువ ప్రేమించే మాతృమూర్తులందరికీ శుభాకాంక్షలు" అని



పేర్కొన్నారు. ఈ మేరకు సోషల్ మీడియాలో పోస్టు పెడుతూ.. కుటుంబంతో కలిసి దిగిన నాటి ఫొటోలను పంచుకున్నారు.

## సమంత సంచలన నిర్ణయం!

దశాబ్ద కాలానికి పైగా అగ్ర హీరోల సరసన గ్లామరస్ పాత్రల్లో మెప్పించిన టాలీవుడ్ స్టార్ హీరోయిన్ సమంత సరికొత్త మార్గంలోకి మళ్లించాలని భావిస్తున్నారు.ఇకపై కమర్షియల్ సినిమాలకు, పాటలకే పరిమితమయ్యే పాత్రలకు దూరంగా ఉండాలని నిశ్చయించుకున్నట్లు తెలుస్తోంది.ఈ తీసుకున్న నిర్ణయం వెనుక బలమైన ఉద్దేశ్యం కనిపిస్తోంది.సినిమాలో కథే అసలైన హీరో అని ఆమె బలంగా నమ్ముతున్నారు. స్టార్ హీరోల ప్రాజెక్టులలో భాగం కావడం కంటే నటిగా తనలోని ప్రతిభను నిరూపించుకునే అవకాశం ఉన్నపాత్రలకే ప్రాధాన్యత ఇవ్వాలని భావిస్తున్నారు. ప్రస్తుతం సమంత ప్రధాన పాత్రలో 'మాఇంటి బంగారం' అనే చిత్రం తెరకెక్కుతోన్న సంగతి తెలిసిందే. ఓరకంగా ఈ చిత్రమే కొత్త ప్రయాణానికి పునాదిగా కనిపిస్తోంది. ఇది పూర్తిగా స్త్రీ ప్రధాన కథాంశంతో రూపొందుతున్న సినిమా. ఒక సామాన్య మహిళ ఎదుర్కొనే సవాళ్లు, ఆమె సాధించే విజయాల చుట్టూ కథ తిరుగుతుందని సమాచారం. టైటిల్ వినడానికి సాఫ్ట్‌గా ఉన్నా? సినిమాలో సమంత పాత్ర చాలా పవర్‌ఫుల్‌గా ఆలోచింపజేసే విధంగా ఉంటుందని యూనిట్ పేర్కొంటోంది.

